RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 | సంచిక : 287 | గుంటూరు | సోమవారం, ఏప్రిల్ 14, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12

# ఈ నెల 15న ఏపీ కేబినెట్ సమావేశం..!



ఏప్రిల్ 15వ తేదీన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 15న జరిగే క్యాబినెట్ సమావేశంలో మంత్రుల పేషీలపై నిఘాతో పాటు, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమైన ఎస్ఐపీబీ ఆమోదాలు కూడా ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా రాజధాని అమరావతి పనులు వేగవంతం పలు కీలక నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనుంది. అమరావతి అభివృద్ధి కోసం కీలక కార్యక్రమాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. వీటితో పాటు.. కొందరు మంత్రుల వ్యక్తిగత సిబ్బంది (ఓఎస్డీ, పీఏ, పీఎస్) అవినీతి ఆరోపణలపై క్యాబినెట్‌లో చర్చ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ నివేదిక అందినట్లు సమాచారం. ముఖ్యమంత్రి హెచ్చరించినప్పటికీ కొందరు మంత్రుల సిబ్బంది ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో ఈ అంశంపై సీరియస్ చర్చ జరిగే అవకాశం ఉంది. సిబ్బందిపై నిఘా ఉంచడం.. అవినీతిని అరికట్టే చర్యలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, కొత్త ప్రాజెక్టుల ప్రారంభం, వివిధ శాఖల పనితీరు వంటి అంశాలపై సమీక్ష జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రోగ్రెస్ వాటిని మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిధుల సమీకరణ, వివిధ పథకాలకు నిధుల కేటాయింపు వంటి అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కొత్త విధానాలు లేదా చట్టాల రూపకల్పనపై కూడా చర్చ జరగవచ్చు. ఏప్రిల్ 15న జరగనున్న ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో చర్చకు రాగల మరో ముఖ్యమైన అంశం రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం. ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి చాలా చురుకుగా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో.. వివిధ సంస్థలు , ప్రాజెక్టుల నుండి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలను ఎస్ఐపీబీ సమీక్షిస్తుంది. ఏప్రిల్ 15న జరిగే కేబినెట్ సమావేశంలో.. ఎస్ఐపీబీ కొన్ని ముఖ్యమైన పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఈ ఆమోదం లభిస్తే.. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు, వ్యాపారాలు స్థాపించబడతాయి. తద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీని ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఊతం లభించనుంది. ఏయే రంగాల్లో పెట్టుబడులకు ఆమోదం లభిస్తుంది.. వాటి విలువ ఎంత అనే వివరాలు క్యాబినెట్ సమావేశం తర్వాత అధికారికంగా వెల్లడయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే ఉన్న సమాచారం ప్రకారం.. ఆహార ప్రాసెసింగ్, ఐటీ, ఎనర్జీ, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులకు ఎక్కువ ప్రాధాన్యత ఉండే అవకాశం ఉంది. ప్రభుత్వం ఈ పెట్టుబడులను వేగంగా కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకుంటోంది.




# ఏపీ ప్రజలకు శుభవార్త..

## 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాన..

మంగళగిరి నియోజకవర్గ ప్రజలతో తన అనుబంధం ఎన్నికల ఓటమి తర్వాత మరింత బలపడిందని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ.. మంగళగిరి నియోజకవర్గం చిన్న కాకానిలో అత్యాధునిక వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. 7.35 ఎకరాల విస్తీర్ణంలో.. 52.20 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ఆసుపత్రి రూపుదిద్దుకోనుంది.

దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో ఈ ఆసుపత్రిని నిర్మించనున్నట్లు మంత్రి లోకేష్ తెలిపారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన గడువు విధించారు. తర్వాత టిడ్కో నివాసాల వద్ద దివిస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సురక్షిత తాగునీటి పథకాన్ని లోకేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 1984లో ఇదే ప్రాంతంలో 30 పడకల ఆసుపత్రి కోసం శంకుస్థాపన చేశారని లోకేష్ గుర్తు చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో స్థానిక ప్రజలు ఆ 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరారని ఆయన వెల్లడించారు. ఈ నూతన ఆసుపత్రి ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా అన్ని అత్యాధునిక వైద్య సదుపాయాలతో అందుబాటులో ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా.. రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు కూడా వేగంగా ప్రారంభమయ్యాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఆసుపత్రిలో ప్రత్యేకంగా డీహైడ్రేషన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కూడా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి లోకేష్ ఈ సందర్భంగా ప్రకటించారు. త్వరలోనే ఈ అభివృద్ధి పనులు కూడా ప్రారంభమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పుడు తనను ఎంతో మంది అవమానించేలా మాట్లాడారని ఆయన గుర్తు చేసుకున్నారు. అయితే.. మంగళగిరి ప్రజలు తనను భారీ మెజారిటీతో గెలిపించి వారికి తగిన సమాధానం చెప్పారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అగ్రస్థానంలో నిలపడమే తన అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. స్వచ్ఛమైన మంగళగిరిని సాధించడానికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళగిరిలో చాలా మంది ప్రజలు అధిక రక్తపోటు మరియు మధుమేహంతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి లోకేష్, తన నియోజకవర్గాన్ని ఆరోగ్యకరమైన ప్రాంతంగా మార్చడమే తన ప్రధాన లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా.. మంగళగిరిలో పేద ప్రజలకు శాశ్వత గృహ పట్టాల పంపిణీ కార్యక్రమం 'మన ఇల్లు - మన లోకేష్' మొదటి దశ ఆదివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి నారా లోకేష్ తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన 478 మందికి, డ్రైవర్స్ కాలనీకి చెందిన 119 మందికి, సలాం సెంటర్‌కు చెందిన 92 మందికి, ఉండవల్లి సెంటర్‌కు చెందిన 85 మందికి, సీతానగరానికి చెందిన 48 మందికి, పద్మశాలీ బజార్‌కు చెందిన 9 మందికి ఉండవల్లికి చెందిన ఒక లబ్ధిదారునికి శాశ్వత గృహ పట్టాలను స్వయంగా అందజేశారు. ఈ ఒక్కరోజునే మొత్తం 832 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. మొదటి దశలో మొత్తం మూడు వేల మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందించడం పూర్తయింది. మంత్రి లోకేష్ తన సొంత ఖర్చులతో లబ్ధిదారులకు బట్టలు, పసుపు కుంకుమ వంటివి ఇచ్చి, భోజనాలు ఏర్పాటు చేసి ఉచితంగా ఈ పట్టాలను అందజేయడం విశేషం.




# టీటీడీ కీలక నిర్ణయం

తిరుమల శ్రీవారి దర్శనం నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల్లో సామాన్యులతో పాటుగా వీవీఐపీలు కూడా ఉంటారు. ఇక ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలతో కూడా కొంతమంది శ్రీవారి దర్శనానికి కోసం తిరుమలకు వస్తుంటారు. వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో తిరుమల స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. అయితే వీఐపీ బ్రేక్ దర్శనం కోసం సిఫారసు లేఖలతో తిరుమలకు వచ్చే భక్తులకు ముఖ్య గమనిక. ఇలా సిఫారసు లేఖలో శ్రీవారి బ్రేక్ దర్శనం కోసం వచ్చే భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం గదులు కేటాయిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ గదుల కేటాయింపు విధానాన్ని టీటీడీ సులభతరం చేసింది. సిఫారసు లేఖలతో శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులు వసతి గదులు కావాలంటే.. తమకు సిఫారసు చేసిన వారి ధ్రువపత్రాలు, జిరాక్స్ కాపీని వెంట తీసుకురావాల్సి వచ్చేది. ఈ జిరాక్స్ కాపీ మీద టీటీడీ ఈవో ఆఫీస్ సిబ్బంది స్టాంపింగ్ చేసి గదులు కేటాయించేవారు. ఈ ప్రక్రియకు ఎక్కువ సమయం పట్టేది. అలాగే ఎక్కువ సేపు క్యూలో నిల్చోవాల్సి వచ్చేది. అయితే ఈ విధానంలో టీటీడీ స్వల్ప మార్పులు చేసింది. సిఫారసు లేఖలతో వచ్చే భక్తులకు దర్శన ఎన్‌రోల్‌మెంట్ స్లిప్‌పైనే ఇకపై తిరుమలలో వసతి గదులు కేటాయించనున్నారు. ఈ విధానాన్ని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో ప్రారంభించారు. టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి శనివారం ఈ ప్రక్రియను ప్రారంభించారు. సిఫార్సు లేఖలతో శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులు వసతి గదుల కోసం.. దర్శన ఎన్‌రోల్‌మెంట్ స్లిప్ తీసుకుని గదుల కేటాయించే సెంటర్ల వద్దకు వెళ్లాలి. అక్కడి సిబ్బంది స్కానింగ్ చేసిన అనంతరం నేరుగా గదులు కేటాయిస్తారు. ఈ విధానం వలన క్యూలైన్లలో నిల్చునే ఇబ్బంది తప్పుతుందని టీటీడీ అధికారులు చెప్తున్నారు. మరోవైపు తిరుమల శ్రీవారిని శనివారం 72,923 మంది భక్తులు దర్శించుకున్నారు. 35,571 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తిరుమల శ్రీవారి హుండీకి 3.33 కోట్ల ఆదాయం వచ్చింది. మరోవైపు సర్వదర్శనం కోసం 18 నుంచి 20 గంటల వరకూ సమయం పట్టినట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది.

# అమరావతి కోసం మరో 44 వేల ఎకరాలు..

ఆంధ్రప్రదేశ్ వాసుల కలల రాజధాని.. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్న ఏపీ ప్రభుత్వం ఆ దిశగా కసరత్తు జరుపుతోంది. అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు సరికొత్త ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే అమరావతి కోసం మరింత భూమిని సమీకరించాలని ఆలోచనలు చేస్తోంది. అమరావతి కోసం ఇప్పటికే 33 వేల ఎకరాల భూమిని సమీకరించగా.. ల్యాండ్ పూలింగ్ ద్వారా మరో 44 వేల ఎకరాల అదనపు భూసమీకరణకు కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. అమరావతి చుట్టుపక్కల 11 గ్రామాలలో భూసమీకరణకు ఉన్న సాధ్యాసాధ్యాలను సీఆర్డీఏ పరిశీలిస్తున్నట్లు తెలిసింది. అమరావతిలో పలు మౌలిక వసతుల ప్రాజెక్టులను నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అమరావతి అంతర్జాతీయ విమానాశ్రయం, ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డు, అమరావతి రైల్వే లైన్ నిర్మాణంతో పాటుగా.. అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం కూడా నిర్మించే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రాజధాని చుట్టుపక్కల మరో 44 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాలని సీఆర్డీఏ ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఆ మేరకు తుళ్లూరు, తాడికొండ. అమరావతి, మంగళగిరి మండలాలోని కొన్ని గ్రామాల్లో భూసమీకరణ చేయనున్నట్లు తెలిసింది. తుళ్లూరు మండలంలోని పెద్దపరిణి, వడ్డమాను, హరిచంద్రాపురంలో భూసమీకరణకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఈ గ్రామాల్లోని 9919 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించేందుకు కసరత్తు జరుగుతోంది. అలాగే అమరావతి మండలానికి సంబంధించి వైకుంఠపురం, కార్లపూడి, ఎంద్రాయి, మొత్తాడక, నిడముక్కల గ్రామాలలో 12,838 ఎకరాలను సమీకరించే ఆలోచనలో సీఆర్డీఏ ఉంది. ఇక తాడికొండ మండలంలోని తాడికొండ, కంతేరు గ్రామాలలో మరో 16,463 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించేందుకు సీఆర్డీఏ కసరత్తు చేస్తోంది. మంగళగిరి మండలం కాజా గ్రామంలోని 4492 ఎకరాలను కూడా సమీకరించే ఆలోచనలో ఉన్నారు. మరోవైపు అదనపు భూసమీకరణపై మరికొన్ని రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది.

ప్రధాని మోదీ సభలో అమరావతి త్రీడీ నమూనామరోవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులకు పునఃప్రారంభం చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తున్న సంగతి తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది. ప్రధాని సభ కోసం వెలగపూడిలోని సచివాలయం వెనుక ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అయితే ప్రధాని మోదీ సభలో అమరావతి త్రీడీ



నమూనాను ప్రదర్శించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అసెంబ్లీ, ఐకానిక్ టవర్లు, ఇతరత్రా భవనాల 3డీ నమూనాలను ప్రదర్శించనున్నారు. ఇందుకోసం సీఆర్డీఏ టెండర్లు కూడా పిలిచింది. మరోవైపు అమరావతి నిర్మాణం కోసం రూ. 31,600 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇందులో ప్రపంచ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ రూ. 15వేల కోట్లు చొప్పున ఇవ్వనున్నాయి. హడ్కో రూ. 15వేల కోట్లు, జర్మన్‌కు చెందిన కేఎఫ్ డబ్ల్యూ బ్యాంక్ మరో ఐదు వేల కోట్లు రుణం అందించనున్నాయి.

# మరో వివాదంలో తమిళనాడు గవర్నర్

బిల్లుల పెండింగ్‌పై సుప్రీంకోర్టు చివాట్లకు గురైన తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి ఇప్పుడు జై శ్రీరామ్ వివాదంలో చిక్కుకున్నారు. విద్యార్థుల సమావేశంలో పాల్గొన్న గవర్నర్ వారిని శ్రీరామ్ అని ఎలుగెత్తి చాటాలని అడగడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తం అవుతోంది. మధురై లో ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల ఫంక్షన్‌కు గవర్నర్ ఇటీవల హాజరయ్యారు. విద్యార్థులు అంతా సామూహికంగా జై శ్రీరామ్ అని నినదించాలని సూచించారు. బహిరంగ కార్యక్రమంలో గవర్నర్ ఈ విధంగా చేయడం అనుచితం అని తమిళనాడులోని అధికారిక డిఎంకె ప్రభుత్వ వర్గాలు, విద్యా సంస్థలు నిరసనకు దిగాయి. గవర్నర్‌ను వెంటనే పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కీలక పదవిలో ఉన్న వ్యక్తి ఏకంగా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలకు దిగడం ఆయన పదవికి తగదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గవర్నర్ రవికి, ముఖ్యమంత్రి స్టాలిన్‌కు పలు విషయాలలో పచ్చగడ్డి భగ్గుమంటున్నది. ఆయన విద్యాసంస్థల పట్ల రాజ్యాంగయుత సంవిధానం పాటించలేదు. రాష్ట్రానికి రాజ్యాంగ ప్రతినిధి అయి ఉండి ఈ విధంగా లౌకిక వాదానికి వ్యతిరేకంగా వ్యవహరించడం దారుణం అని విమర్శలు తలెత్తాయి. రాజ్యాంగంలోని 159వ ఆర్టికల్‌ను ఆయన ఉల్లంఘించారని వెంటనే బర్తరఫ్ చేయాల్సి ఉందని డిమాండ్ తీవ్రస్థాయికి చేరుకుంది. ఇప్పటికే గవర్నర్‌కు సుప్రీంకోర్టు నుంచి మందలింపులు వచ్చాయి. విధి నిర్వహణలో ఏకపక్ష ధోరణిని పాటిస్తున్నాడు. ఇప్పుడు మరో స్టంట్‌కు పాల్పడిందని కాంగ్రెస్ నేత శ్రీకాంత్ సెంథిల్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి బహిష్కరణకు గురయిన గవర్నర్ పద్ధతి ఇప్పటికీ మారకపోవడం శోచనీయం అని వ్యాఖ్యానించారు. ఇప్పటి వ్యవహారంపై గవర్నర్ వివరణ తీసుకోవడానికి వార్తా సంస్థలు యత్నించాయి. అయితే రాజ్‌భవన్ వర్గాల నుంచి స్పందనరాలేదు. కాంగ్రెస్, డిఎంకె నేతలు ఇప్పుడు రవి తక్షణ తొలిగింపునకు పట్టుపడుతున్నారు. శ్రీరామ నవమి నాడే కాలేజీలో కార్యక్రమం జరిగింది. కంబ రామాయణం రాసిన గొప్ప కవిని గౌరవించుకుందామని, జై శ్రీరామ్ అందామని గవర్నర్ విద్యార్థులతో జై కొట్టించడం , సంబంధిత వీడియో వైరల్ కావడం కలకలం అయింది. విద్యార్థులకు మతపరమైన భక్తిని నూరిపోయడానికి యత్నించడం గొడవకు దారితీసింది. దేశంలోని సమాఖ్య విధానాన్ని బేఖాతరు చేస్తూ గవర్నర్ వ్యవహరించడం ఆయన వైఖరిని మరో మారు చాటిందని డిఎంకె అధికారిక ప్రతినిధి ధరణిధరన్ స్పందించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మౌలానా అస్సాన్ స్పందిస్తూ గవర్నర్ వైఖరి పూర్తిగా మత పెద్దగా మారిందని మండిపడ్డారు. ఓ మత సిద్ధాంతాన్ని ప్రచారం చేసేదిగా ఉందని వ్యాఖ్యానించారు.



# సంపాదకీయం

## పచ్చని లోకంకోసం పరితపించిన వనజీవి

పచ్చదనం కోసం పచ్చని లోకం కోసం పరితపించి.. మొక్కలే ప్రాణవాయువుగా జీవించిన వనజీవి, పద్మశ్రీ డాక్టర్ దరపల్లి రామయ్య అనంత అయువులో కలిసిపోయారు. మొక్కలులేకుంటే మానవుడి మనుగడే ఉండదని గత ఏడు దశబ్దాలుగా పోరాడి తెలుగు నేలపై మూడు కోట్లకు పైగా మొక్కలను నాటిన ప్రకృతి ప్రేమికుడు పుడమి తల్లి వడిలోకి చేరుకున్నారు. మొక్కలు నాటడమే తన జీవితాశయంగా మార్చుకున్న 'నిలువెత్తు లాంటి పచ్చని చెట్టు' ప్రాణం విడవడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయన నాటిన ముక్కోటి వృక్షాలు విలపిస్తున్నాయి. మొక్కలన్నీ కన్నీటి బొట్లను కార్చుతున్నాయి. నాటినవిత్తనాలను విచారం వ్యక్తం చేస్తున్నాయి. 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదాన్ని తన శరీరంలో అంతర్ భాగంగా చేసుకున్న హరిత ప్రేమికుడు పద్మశ్రీ దరిపల్లి రామయ్య (86) శనివారం తెల్లవారుజామున ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిగూడెంలోని తన నివాస గృహంలో గుండెపోటుతో కన్నుమూసిన విషయం తెలిసి ప్రకృతి విలవిల్లాడింది.నాటిన ప్రతి మొక్క, పెంచిన ప్రతిచెట్టు, కదిలే కొమ్మ, వీచే గాలి, పూచే పూలు, ఆకలి తీర్చే ఫలాలు ఆయన లేరని తెలిసి దుఃఖిస్తున్నాయి.మొక్కలే ప్రాణంగా, పర్యావరణమే ఊపిరిగా చివరి వరకు జీవించిన వనజీవి రామయ్య బాల్యదశలో తల్లిచూపిన మార్గంలో, గురువులు నేర్పిన చదువుతో ఆయన పర్యావరణంపై ప్రేమను పెంచుకున్నారు. పొద్దున లేస్తే మొక్కలతోనే సహజీవనం చేసే ఆయనకు మొక్కలే హితులు, సన్నిహితులు. ప్రకృతితో మమేకంకావడం ఆయన స్వభావం. పచ్చని పుడమి ఆయన నిరంతర స్వప్నం. ఆకుపచ్చని లోకం ఆయన ఇష్టపడే ప్రపంచం. లక్షలాది వృక్షాలకు మిత్రుడు, కోటి మొక్కలకు కల్పతరువు. అతని చేతులే చెట్లై, ఆయన అడుగులే ఆకులై, రెండు చేతులనిండా విత్తనాలను వెదజల్లారు. అతను చిఫ్కో ఉద్యమకారుడు సుందర్ లాల్ బహుగుణ సహచరుడు కాకపోయినా 'అభినవ అశోకుడి'గా మిగిలిపోయారు.అతను పెద్దగా చదువుకోకపోయినా చెట్లు లేకపోతే కలిగే నష్టాలను బాల్యంలోనే తెలుసుకోని నాటి నుంచి పట్టువదలని విక్రమార్కుడిలా విత్తనాలను నాటడం, మొక్కలను పెంచడం తన జీవితాశయంగా మార్చుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలే శ్రీరామరక్షగా బలంగా నమ్మిన ఆయన వృక్ష యజ్ఞాన్ని ప్రారంభించారు. ముందు ఒంటరిగా ఈ యజ్ఞంలో పాల్గొన్నప్పటికీ ఆ తరువాత ఆయన జీవిత సహచరి, కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములయ్యారు. ఖమ్మం పట్టణానికి పది కిలోమీటర్ల దూరంలో ఖమ్మం రూరల్ మండలం, ముత్తగూడెం గ్రామంలో దరిపల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు 1946, జులై 1వ తేదీన జన్మించిన దరపల్లి రామయ్యకు తన చిన్నతనంలో తల్లి బిరకాయ విత్తనాలను నాటుతుంటే చూసిన రామయ్య ఒక విత్తనం నాటితే దానికి అనేక బీరకాయలు కాసే అద్భుతాన్ని గమనించి బాల్యంలోనే మొక్కల పెంపకంపై మక్కువ పెంచుకున్నారు.ముత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో 1960లో 5వ తరగతి వరకు చదువుతున్న సమయంలోనే జి మల్లేశం అనే టీచర్ మొక్కల పెంపకం వాటివల్ల కలిగే లాభాలపై చెప్పిన సైన్స్ పాఠమే అతణ్ణి వనజీవి రామయ్యగా ఎదిగేంతగా తీర్చిదిద్దింది. ఆనాడు ఉపాధ్యాయుడు చెప్పిన పాఠం తన మనసులో బలంగా నాటుకోవడంతో తన చేత దాదాపు మూడు కోట్లకుపైగా మొక్కలను నాటేటట్లు చేసింది. దీనికి తోడు కెన్యా దేశంలో వంగారిమాతై అనే మహిళ పదేళ్ల కాలంలో మూడు మిలియన్ల మొక్కలను నాటినట్లు అప్పట్లో పత్రికల్లో వచ్చిన వార్తలను చదవిని రామయ్య దానిని స్ఫూర్తిగా తీసుకొని తాను మరణించే నాటికి మూడు కోట్ల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెటుకుని ఆనాటి నుంచి మొక్కల యజ్ఞాన్ని ప్రారంభించారు. ఇందిరా గాంధీ హయాంలో విశాఖపట్టణంలో హెలికాప్టర్ల ద్వారా విత్తనాలను చల్లిన విషయాన్ని గుర్తు చేసుకొని ఆ రోజునుంచే విత్తనాలను చల్లడం ప్రారంభించారు. రోడ్ల వెంట నీడను ఇచ్చేందుకు నిద్ర గన్నేరు విత్తనాలను చల్లడం ప్రారంభించారు.స్వగ్రామంలో తన ఇంటినుంచి దాదాపు 8కి.మీ. వరకు రోడ్డకు ఇరువైపులా నాటిన మొక్కలు భారీ వృక్షాలుగా బాటసారులకు నీడను ఇస్తున్నాయి. తనకు వారసత్వంగా తండ్రి ద్వారావచ్చిన ఏడెకరాల స్థలాన్ని అటవీ ప్రయోగశాలగా, నర్సరీగా తీర్చిదిద్దారు. 150 రకాల మొక్కలను నాటగా అవి ఏపుగా పెరిగి చిట్టడవిలాగా తయారయ్యాయి. ఇటీవల రోడ్డు విస్తరణ పేరుతో రోడ్డు వెంట ఉన్న చెట్లను నరికిన సమయంలోనే రామయ్య ప్రాణం సగం చచ్చిపోయిందని చెప్పుకోవచ్చు. రెడ్డిపల్లి గ్రామంలో 30వేల మొక్కలతో నర్సరీని పెంచి వివిధ గ్రామాలకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు ఉచితంగా మొక్కలను అందించారు. తెల్లవారుజామునే రోడ్లవెంట తిరుగుతూ విత్తనాలను చల్లుతూ ఖాళీ జాగా కన్పిస్తే చాలు మొక్కలను నాటుతుంటే ఆనాడు అందరూ అతనిని చూసి మొక్కల పిచ్చోడని అవమానించారు.ఎన్ని అవమానాలు ఎదురైనా ఎంతమంది హేళనచేసినా పట్టించుకోకుండా నమ్మిన సిద్ధాంతం కోసం, కలలు కన్న ఆకుపచ్చని లోకం కోసం గడిచిన 70 ఏళ్ళనుంచి పరితపిస్తున్నారు. 80 ఏళ్ళ వృద్ధాప్యంలో కూడా హరిత స్వప్నంకోసం తపించిపోయారు. వయస్సు సహకరించుకున్నా చిన్నమోపెడ్ ద్వారా గ్రామాల్లో తిరుగుతూ మొక్కలను నాటారు. గడిచిన ఏడు దశబ్దాల కాలంలో ఆయన 200 గ్రామాల్లో రెండు వేల ప్రాంతాల్లో మొక్కలను నాటారు. వెయ్యి పాఠశాలల్లో, 600 ప్రభుత్వ కార్యాలయాల్లో, 500 దేవాలయాల్లో మొక్కలను నాటారు. అడవుల్లో కోట్లాది విత్తనాలను సేకరించి రాష్ట్రవ్యాప్తంగా వెదజల్లారు. ఆయన నాటిన చెట్లనుంచి కాయలను ఏరి వాటి నుంచి వచ్చే గింజలను సేకరించి వాటిని బీడుభూములే, ఖాళీ స్థలాల్లో, అడవుల్లో, కొండ కోనల్లో, గుట్టల్లో విత్తనాలుగా చల్లేవారు. చూపు ఆనకపోయినా, చెవులు వినిపించకపోయినా వెనుకడుగువేయకుండా మొన్నటివరకు కూడా ఆయన 'మొక్క'వోని దీక్షతో మొక్కలనునాటారు.నాటిన మొక్కలు భారీ వృక్షాలుగా మారిన కొన్ని లక్షల చెట్లకు ఆయనే కల్పతరువుగా మారారు. గడిచిన 70 ఏళ్ళుగా మొక్కలను నాటుతూ ఇంటి పేరునే వనజీవిగా మార్చుకుని హరిత విప్లవం సృష్టించారు. ఆయన ఇంటినే మొక్కల ప్రయోగశాలగా మార్చారు. ఎన్నో ఔషధ గుణాలున్న మొక్కలను పెంచారు.పర్యావరణ పరిరక్షణపై ఆయన కొత్తగూడెం రేడియో కేంద్రంలో అనేకమార్లు తన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆయన కొన్ని వందల మొక్కలకు సంబంధించిన విశిష్టతలను, జాతీయ నామాలను ఒంటబట్టించుకున్నారు.జిల్లా కేంద్రంలో ప్రతి ఏటా జరిగే స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి శకటాల వెనుక తానే పర్యావరణ శకటంగా మారి నడిచేవారు. పర్యావరణ కమిటీ సభ్యుడిగా తన స్వంత ఖర్చులతో తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి మొక్కల పెంపకపై ప్రజలను చైతన్యపరిచేవారు.నలుగురు గుమికూడిన చోటకు వెళ్ళి వారిని చెట్ల పెంపకంపై ప్రచారం చేసేవారు. దానికి ఆయన భారీ వ్యయం అయ్యే వస్తువులను వాడుకోలేదు. కేవలం పనికిరాని వస్తువులనే తన ప్రచార అస్త్రాలుగా మార్చుకున్నారు. వాటి ద్వారానే మొక్కల పెంపకం, వాటి సంరక్షణపై ఆయన విస్తృత ప్రచారం చేశారు. వ్రతం ఆకారంలో రేకుతో తయారు చేసిన దానిపై వృక్షో రక్షతి.. రక్షితః, వృక్షం శరణం గచ్ఛామి, రామకోటి.. వృక్ష కోటి లాంటి నినాదాలు స్వయంగా రాయడమే కాకుండా చెట్ల రక్షణపై 800కు పైగా సూక్తులను తయారు చేసి వాటి ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారు. గ్రానైట్ రాళ్ళపై మొక్కల బొమ్మలను, సూక్తులను చెక్కి జనసమర్ధన ప్రదేశాల్లో ఏర్పాటు చేసేవారు. రోడ్లపై లభించే పనికిరాని అట్టముక్కలపై, ఇనుపరేకులపై తానే స్వయంగా రంగులతో మొక్కల పెంపకం సంబంధించిన సూక్తులను లిఖింపజేసి ప్రజలను ఆలోచింపజేసేవారు. అంతేగాక మొక్కల ఆవశ్యకతపై స్వయంగా పద్యాలు, పాటలు రచించి వాటికి చక్కని బాణీలు కూర్చి తానే పాడేవారు. సుమారు 70 ఏళ్ళుగా మొక్కలే ప్రాణంగా జీవించిన రామయ్య మొక్కలే ప్రగతికి మెట్లుగా భావించేవారు. తల్లికి బిడ్డకు ఉన్న అవినాభావ సంబంధమే మానవుడికి ప్రకృతికి ఉన్న సంబంధంగా అభివర్ణించారు. దేవుడిపై ఉన్న భక్తి, భయం మొక్కలపై కూడా ఉండాలని అభిలషించేవారు. "చెట్టు నాటడం ఒక ప్రాణాన్ని రక్షించడమే" అనే భావనను జీవిత మార్గదర్శకంగా చేసుకొని చివరి వరకు పరితపించారు.మొక్కలను విరివిరిగా పెంచేందుకు భారత ప్రభుత్వం ముద్రించే కరెన్సీ నోట్లపై, నాణాలపై మొక్కల బొమ్మను ముద్రించాలని పదేపదే కోరేవారు. ఆయన చివరి అంకం నాటికి ఆయన జీవిత ఆశయమైన మూడు కోట్ల మొక్కలను నాటిన తృప్తి ఉన్నప్పటికీ తాను అనుకున్న తన ఇంటిని మొక్కల మ్యూజియంగా మార్చలేకపోయారు. ఆయన పదే పదే చెప్పే కరెన్సీనోట్లపై మొక్కల బొమ్మను ముద్రించి ఆయన ఆత్మశాంతి కలిగించాలని ప్రకృతి ప్రేమికులు కోరుకుంటున్నారు.

# పడతి చేసే పొదుపు... భవిష్యత్ బాటకు వెలుగు

పొదుపు చాలా మంచి అలవాటు.. ఆదా చేసిన డబ్బు ఏదైనా అత్యవసర వైద్య పరిస్థితి వంటి కఠినమైన సమయాల్లో ఉపయోగించ బడుతుంది. పెట్టుబడి ద్వారా ఎక్కువ డబ్బును సృష్టించడానికి కూడా దీనిని ఉపయోగించవచ్చు. నేటి మహిళ కుటుంబ ఆదాయంలో భాగస్వామిని అవుతున్నది. అటు తాను ఎంచుకున్న జీవనాధారం లోనూ, ఇటు ఇంట్లోనూ తన బాధ్యతలను ఎంతో సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నది. అయితే చాలా మంది మహిళలు పొదుపు, మదుపుల విషయంలో అంత ఆసక్తి కనబరచడం లేదనేది నగ్న సత్యం. పొదుపు అంటే వచ్చే ఆదాయంలో ఖర్చులు పోను మిగిలిన దానిలో కొంత భవిష్యత్ అవసరాలకు వెనుకేసుకునే డబ్బు అనుకునేవి గత రోజులు . పొదుపు చేసాక మిగిలిందే ఖర్చు చేయాల్సిన పరిస్థితులు నేడు. పొదుపే భవిష్యత్తులో ప్రణాళిక వేసుకున్న అవసరాలకు, అంచనాలో లేని, ఆకస్మికంగా వచ్చిపడే అవసరాలకు, అలాగే రిటైర్మెంట్ జీవితానికి... ఇలా చాలా సందర్భాల్లో ఆదుకుంటుంది.పొదుపు, మదుపు... ఒకటేనని అపోహకు తావివ్వకుండా ఈ రెంటి మధ్య చాలా వ్యత్యాసం ఉందని గుర్తెరుగాలి. సాధారణంగా బ్యాంకు, పోస్టాఫీసుల్లో సేవింగ్ అకౌంట్, ఫిక్స్డ్ డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, ఈపిఎఫ్, పిపిఎఫ్, సేవింగ్ సర్టిఫికెట్స్... ఇవన్నీ పొదుపు వర్గంలోకి వస్తాయి. ఇక వివిధ కంపెనీ వాటాలు, మ్యూచువల్ ఫండ్స్ వగైరాల్లో పెట్టే పెట్టుబడిని పొదుపు అనే కన్నా మదుపు అనడం సమంజసం. అలాగే ఎక్కువ వడ్డీ ఆశతో బిచాణా ఎత్తేసే కంపెనీలు, స్కీములలో పెట్టేది కూడా పొదుపు కాదు. పదవీ విరమణ తరువాత, లేదంటే ఇతరత్రా పెద్ద మొత్తంలో డబ్బు చేతికి అందినప్పుడు దాన్ని ఏక మొత్తంలో ఖర్చు పెట్టేయకుండా శేష జీవితం సజావుగా గడపడం కూడా పొదుపు లాంటిదే. అయితే క్రమం తప్పకుండా నిర్ణీత, ఆపై మొత్తం నిరంతరం పక్కన పెడుతూ ఉండే ప్రక్రియనే నిజమైన పొదుపు అని అనాలి.మనలో చాలా మందిలో పొదుపు అనగానే 'పిసినారి' తనం తో పోల్చుతారు. కానీ పొదుపు అనేది త్యాగం. వచ్చిన ఆదాయాన్నంతా



ఖర్చు పెట్టేస్తే అప్పులు తప్పవు. అలాగే ఆదాయానికి మించి ఖర్చు చేసే తత్వం అలవాటుగా మారే ప్రమాదం లేకపోలేదు. అలా కాకుండా మన ఆదాయాన్ని బట్టి మన అవసరాలను అదుపులో పెట్టుకుని ఎంతోకొంతైనా సరే డబ్బు వెనకేసుకోవడం అలవర్చుకోవాలి. ఇందులో భాగంగా అనవసరం అనుకున్న ఖర్చులను తగ్గించుకోవడమో, కొన్ని సుఖాలను, సరదాలను త్యాగం చేయడమో చేయాలి. ఈ పొదుపుతో ఇంకాస్త డబ్బు ఆర్జించినట్టే అవుతుంది. అయితే పొదుపు విషయంలో కఠినం అనిపించినా నిర్ణయాత్మకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇతర ఖర్చుల ఒత్తిడికి తలొగ్గి, పొదుపు చేయాల్సిన మొత్తాన్నీ వ్యయం చేస్తే ఇక పొదుపు కొనసాగదు. అందుకే చేతికి డబ్బు రాగానే పొదుపు చేయాలనుకున్న మొత్తాన్ని ముందు పొదుపు చేసి, వెహికిల్ లోన్, హౌజింగ్ లోన్, క్రెడిట్ కార్డ్ వగైరా పేమెంట్లు ఉన్నట్లైతే అవి కూడా కట్టేసి ఆ తరువాతే మిగతా ఖర్చులు పెట్టాలి.మహిళల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు నిర్వహిస్తున్నాయి. ఆడపిల్లలకు పిపిఎఫ్ తరహాలో సుకన్య సమృద్ధి యోజన గత సంవత్సరం అందుబాటులోకి వచ్చింది. దాదాపు అన్నీ బ్యాంకుల్లో మహిళలకు వివిధ సదుపాయాలను కల్పిస్తున్నాయి. వీరు నిర్వహించే సేవింగ్ అకౌంట్ లకు మినిమమ్ బ్యాలన్స్ అంటూ లేకపోవడం, లావాదేవీలకు సర్వీస్ ఛార్జీలు మినాహాంచడం, ఎక్కువ వడ్డీ అందించడం, ఇన్సురెన్స్ కల్పించడం మొదలైన ప్రయోజనాలు అందిస్తున్నాయి. వీరికి ప్రత్యేకంగా వివిధ అవసరాలకు, వ్యాపారాలకు లోన్స్ ఇవ్వడమే కాకుండా వడ్డీలో కూడా రాయితీలు ఇస్తున్నారు.దుస్తులు, గృహోపకరణాలు వగైరా కొనుగోళ్లవిషయంలో అనవసరపు ధాంబికాలకు పోకుండా అవసరంమైనవేమిటో చూసుకోవాలి. రోజువారి ఖర్చులను నిత్యావసరాలు, అదనపు ఖర్చులు, ఆస్పత్రి, మందులు... ఇలా రాసి పెట్టుకోవాలి. ఈ చిట్టా మన ఆదాయవ్యయాలను ప్రతిబింబించేలా ఉండాలి. ఐదేళ్లకు చేసిన పొదుపు, గృహ రుణాల చెల్లింపులు, పిల్లల స్కూల్ ఫీజులు, ఇన్సూరెన్స్ ప్రీమియంలు, మందులు, ఆస్పత్రి ఖర్చులు, స్వచ్ఛంధ సంస్థలకు ఇచ్చే విరాళాలు... వీటిపై ఇన్‌కం టాక్స్ మినహాయింపు ఉంటుంది. ఇదికాక ప్రత్యేకంగా మహిళలకు అదనంగా ఇన్‌కం టాక్స్ పరిమితి ఉంటుంది. ఆధునిక మహిళలకు ప్రత్యేకంగా పలు ఇన్సురెన్స్ కంపనీలు మెడికల్ పాలసీలను అందిస్తున్నాయి. ఇన్సురెన్స్ ఉన్నా నగదు రహిత చికిత్స పొందనియెడల సదరు సంస్థలనుంచి పరిహారం పొందడానికి ఆస్పత్రి, మందుల బిల్లులు సకాలంలో పొందుపరచాల్సి ఉంటుంది. అనారోగ్యాలు, అకస్మిక ప్రయాణాలను ఊహించలేం. ఇవి మినహా రాబోయే ఆర్థిక అవసరాలకు ముందుగానే బడ్జెట్ తయారు చేసుకోవాలి. పొదుపు, మదుపుల పై చక్కని అవగాహన కలిగి తదనుగుణంగా వ్యవహరించాలి. అయితే మన సేవింగ్, ఇన్వెస్ట్మెంట్ లకు ఒక లక్ష్యం తప్పక ఉండాలి. అలాగే భవిష్యత్ అవసరాల ప్రాధాన్యత క్రమం తప్పకూడదు. ఒక్కొక్క అవసరానికి తగ్గట్టుగా పొదుపులో, మదుపులో ఒక్కో వ్యూహం ఎన్నుకోవాలి. వాటిని తరచూ సమీక్షించడం మరవద్దు. ఏతావతా క్రమం తప్పకుండా నిరంతరం పొదుపు చేయడం, పొదుపును కూడా అనివార్యమైన ఓ ఖర్చుగా పరిగణించి, తప్పనిసరిగా పొదుపు చేయడం చాలా కీలకం అని గుర్తించాలి.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# సిద్ధి పొందిన తాపసి రమణ మహర్షి

ఆది 1879వ సంవత్సరం డిసెంబర్ 29వ తేదీ. దక్షిణ భారతావని లోని తమిళనాట తిరుచ్చుళీ క్షేత్రం. శివుని పంచమూర్తులలో నటరాజ ఆనందమూర్తి ఆవిర్భావాన్ని పురస్కరించుకుని, జరుపుకున్న ఆరుద్ర దర్శనం' అనే ఉత్సవ సందర్భం. శ్రీభూమినాథేశ్వర ఆలయ సంబంధఆలంకృత ఉత్సవ మూర్తులను రథంపై వీధుల గుండా ఊరేగించిన ఉత్సవ సమయం. కొనసాగుతున్న ఉత్సవ క్రమంలో ఆర్థరాత్రి దాటాక డిసెంబర్ 30నాటి తొలి గంటలో కోవెలను ఆనుకుని ఉన్న ఇంటిలో ఒక మగ శిశువు జన్మించాడు. సుందరం అయ్యర్, ఆళగమ్మ దంపతులకు కలిగిన ఆ బాలునికి .. "వేంకటేశ్వరన్" అని పేరు పెట్టారు. ఆ బాలుడే తర్వాతి కాలాన "భగవాన్ రమణ మహర్షి" అని ఖ్యాతి గడించాడు. బాలుని బాల్యం సాధారణంగా సాగింది. తండ్రి మందలింపు తో ఒకమారు పక్క గుడిలో జగన్మాత విగ్రహం వెనుక దాగి ఉన్నాడు. తెలియని వయసులో ప్రాపంచిక సంకటాల నుండి ఉపశమన లక్ష్యంతో దైవసన్నిధిని ఆశ్రయించడం భవిష్యత్ జీవితానికి సంకేతం. అద్భుత జ్ఞాపక శక్తి కారణంగా పాఠశాలలో విన్నవన్ని వెంటనే అప్పచెప్పేవాడు. యువకునిగా పెరియ పురాణం (శివభక్త విలాసం) గ్రంథాన్ని పఠించారు. శివునికి ధన ప్రాణమానాలను సమర్పించిన63 నాయనార్ల గాథల పట్ల దివ్యావేశానికి లోనై, త్యాగభరితమై సాయుజ్యానికి దారితీసే గాథలకు పరవశుడై, సాధుమార్గ అన్వేశి అయినారు.నాటినుండి ఆయనలో దివ్య ప్రేరణ కలిగింది. రామస్వామి అనే వ్యక్తిని ఎక్కడనుండి వస్తున్నారని ప్రశ్నించి ," ఆరుణాచలం" , నుండి అని సమాధానం పొందగా, ఆయన ఎదో తెలియని అనుభూతికి లోనైనారు. నాటి నుండి ప్రాపంచిక విషయాల పట్ల విముఖులు కావడం ప్రారంభమైంది. 1896 ఆగస్టు 29న చదువుల పట్ల నిరాసక్తత కలిగి, ఇల్లు వదిలి స్కూల్ ఫీజు కు 5రూపాయలు అన్న వద్ద తీసుకుని, ఉదాత్తమైన ఆశయ సాధనకోసం వెళుతున్నానని 3 రూపాయలు మాత్రమే వెంట ఉంచుకుని, లేఖ వదిలి వెళ్ళి, దైవ మార్గ నిర్దేశత్వంతో, కష్ట నష్టాలకులకు ఓర్చి, సుదీర్ఘ ప్రయాణానంతరం సెప్టెంబర్ 1న ఆరుణోదయ వేళలో . . . ఆరుణాచలంలో మంగళ ప్రద మంగళవారం మంచి ఘడియలో పాదం మోపి, ప్రాకారద్వారాలు, గర్భాలయం సహా బార్ల తెరిచి ఉన్న శ్రీఆరుణాచలేశ్వర ఆలయ ప్రవేశం చేశారు. మహాలింగాలింగనం ద్వారా ఆత్మ సమర్పణం చేసుకున్నారు. నాటి అరుణాచల ఆగమనం నుండి నేటి రమణాశ్రమంగా రూపు దిద్దుకున్న గిరి దక్షిణ పాదంలో స్థిరపడి, 1950 , ఎప్రిల్ 14 మహా నిర్యాణం వరకు 54 ఏళ్ళు, బ్రాహ్మణ స్వామిగా చిరపరిచితులై, తమకు ప్రియమైన అరుణగిరి పొలిమేర దాటనే లేదు. స్వామి ఉనికిని గురించి తెలుసుకున్న తల్లి అళగమ్మ, ఇంటికి వెళదామని అర్థించ గా,.. "కర్త వారివారి ప్రారబ్ధానుసారం జీవులనా డించును. జరుగనిది ఎంత ప్రయత్నించినను జరుగదు.

జరుగునది ఎవరెంత యడ్డు కున్నను జరుగనే జరుగును. ఇది సత్యము. కనుక మౌనముగ ఉండుటయే ఉత్తమము"... అని కాగితంపై రాయగా , ఆమె ఖిన్నవదనయై వెనుతిరుగారు. రమణులు గిరిపై విరూపాక్ష గుహలోనే 17 ఏళ్ళ వాసాన్ని గడిపారు. 1916లో


రమణులు విరూపాక్ష నుండి స్కందాశ్రమానికి మారారు. తల్లి అక్కడున్న అందరికీ వండి పెట్టగా , ఆమెకు అనుక్షణం వైరాగ్యాన్ని బోధించారు. 1920లో తల్లి ఆరోగ్యం క్షీణించగా , ఆమను కంటికి రెప్పలా కాపాడుతూ, 22లో రమణుల హస్త మస్తక సంయోగ దీక్ష ద్వారా అళగమ్మకు దేహ విముక్తి కలిగించారు . ఆమెకు స్పృహ ఉన్నంత వరకు వేదాంత బోధ చేస్తూ, చివరగా తమ కుడి చేతిని ఆమె హృదయం పైన, ఎడమ చేతిని శిరస్సుపైన ఉంచి, తదేక దృష్టితో వీక్షిస్తూ, మోక్షాన్ని ప్రసాదించారు . ఆమె పార్థివ శరీరాన్ని దహనం చేయకుండా, గిరి దక్షిణ పాదంలో సమాధి చేశారు . ఆ సమాధి చుట్టూ నిర్మాణాల సమాహారమే



నేటి శ్రీరమణాశ్రమం. 1949లో మహర్షుల ఎడమ మోచేతిపై సార్కమా ( క్యాన్సర్) రాగా 1950, ఏప్రిల్ 14 న స్వామి అంతిమ ఘడియలు సమీపించాయని గ్రహించిన భకులు "ఆరుణాచల శివ" అంటూ రమణ మహర్షి విరచితాలను నినదించగా, రా త్రి 8 .47 గంటల సమయాన దక్షిణాకాశంలో ఒకపెద్ద కాంతి గోళం మెరసి, ఈశాన్యం వైపు పయనించి, ఆరుణాచల శిఖరాన అంతర్హితమైంది.

రమణుల ఆధ్యాత్మిక శక్తి వికాసం ఆయన దేహయాత్ర అనంతరం నానాటికీ మహెూజ్వలంగా బాసిస్తునే ఉన్నది .

# దేశంలోనే అత్యున్నత అంబేడ్కర్ విగ్రహం




గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహం ఆవిష్కరణ జరిగి రెండేళ్లు గడిచాయి. భారాస వ్యవస్థాపక అధినేత, గత ప్రభుత్వాధినేత కేసీఆర్ చేతుల మీదుగా గత సంవత్సరం అంబేద్కర్ జన్మదినమైన ఏప్రిల్ 14న 2023న విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ విగ్రహం భారత దేశంలోనే అత్యున్నత అంబేద్కర్ విగ్రహం కావడం తెలంగాణకే గర్వకారణం. దేశ చరిత్రను ఆవిష్కరించిన మహాపురుషుల్లో డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ పేరు శాశ్వతంగా మెరిసి పోతుంది. ఆయన దళితులకు, సామాజికంగా బలహీన వర్గాలకు ప్రతినిధిగా కాకుండా, భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప పురుషుడిగా, చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. అటువంటి మహానేతకు అర్హమైన స్థాయిలో నివాళి అర్పిస్తూ తెలంగాణ రాష్ట్రం నిర్మించిన 125 అడుగుల విగ్రహం దేశానికే కాదు, ప్రపంచానికే గొప్ప సందేశాన్ని అందించింది. భారత రాజ్యాంగ నిర్మాత, విద్యాధికుడు, తత్వవేత్త, సంపాదకుడు, విప్లవకారుడు, దార్శనికుడు, చరిత్రకారుడు, ప్రాసంగికుడు, రచయిత, దళిత జన బాంధవుడు, అర్థ శాస్త్రజ్ఞుడు, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ అమాత్యులు, న్యాయవాది, బౌద్ధ ధర్మ పునరుద్ధారకుడు, భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ విగ్రహాన్నిహైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ తీరంలో ఎన్టీఆర్ గార్డెన్ కు ఆనుకుని ఉన్న స్థలంలో ఏర్పాటు చేశారు. దేశంలో ఇప్పటి వరకు ఉన్న అంబేద్కర్ విగ్రహాల్లో ఇదే ఎత్తైనది. పార్లమెంటు ఆకారంలో 50 అడుగుల పీఠాన్ని నిర్మించి, దాని పైన అంబేద్కర్ లోహ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం 11.80 ఎకరాల స్థలాన్ని దీనికోసం కేటాయించారు.

125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహం 2016 ఏప్రిల్ 14న శంకుస్థాపన గావించారు. పద్మభూషణ్ రామ్ వంజి సుతార్ విగ్రహ రూప శిల్పిగా, దేశం లోనే అతి ఎత్తైన అంబేద్కర్ విగ్రహం 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం చేశారు. విగ్రహ నిర్మాణం వెనుక ఉన్న శిల్పకళ, సాంకేతిక నైపుణ్యం ఎంతగానో ప్రశంసనీయం. బేస్‌మెంట్ ఎత్తు 50 అడుగులు, వెడల్పు 45.5 అడుగులు, వినియోగించిన స్టీల్ 791 టన్నులు, ఇత్తడి 96 మెట్రిక్ టన్నులు, మొత్తం వ్యయం రూ.146 కోట్లతో 425మంది శ్రామికులు పని చేశారు.36 ఎకరాల్లో అంబేద్కర్ స్మృతి వనంలో రాక్ గార్డెన్, ల్యాండ్ స్కేపింగ్, ప్లాంటేషన్, మెయిన్ ఎంట్రెన్స్, వాటర్ ఫౌంటేన్, సాండ్ స్టోన్ వర్క్, జిఆర్‌సి, గ్రానైట్ ఫ్లోరింగ్, లిఫ్ట్ ఏర్పాటు చేశారు. సందర్శకులకు అంబేద్కర్ జీవిత తత్వాన్ని, విలువలను మరింత సజీవంగా అనుభవించేందుకు అవకాశం కల్పిస్తాయి. నాడు ఏప్రిల్ 14నాటి విగ్రహా విష్కరణ కార్యక్రమం కోసం రూ. 10 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్, నాటి బీఆర్ఎస్ ఎంపీలు, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు అయినారు.అంబేద్కర్ విగ్రహం కేవలం ఒక శిల్పం కాదు %-% ఇది భారత సమాజంలో సమానత్వం, న్యాయం, స్వాతంత్ర్య భావాల్ని ప్రతిబింబించే ఒక భావోద్వేగ నిర్మాణం. అంబేద్కర్ గారి తత్వచింతన, రాజ్యాంగ రచన, దళిత సంక్షేమానికి ఆయన చేసిన పోరాటాలన్నింటినీ ఈ విగ్రహం సజీవంగా గుర్తు చేస్తుంది.

ఇది భారత ప్రజాస్వామ్యానికి, హక్కుల సాధనకు నిలిచిన ఒక స్ఫూర్తిదాయక చిహ్నం. తెలంగాణ రాష్ట్ర గత ప్రభుత్వం నిర్మించిన అంబేద్కర్ విగ్రహం కేవలం నిర్మాణంలోనే కాదు, ఆలోచనల్లోనూ, తత్వంలోనూ గొప్పది. ఇది తరతరాలకు స్ఫూర్తిగా నిలిచి, దేశవ్యాప్తంగా అంబేద్కర్ సందేశాన్ని విస్తరించేదిగా నిలవనుంది. ఇది తెలుగువాళ్ళకే కాదు, భారతదేశానికే గర్వకారణం.

# బహుముఖ ప్రజ్ఞాశాలి గొల్లపూడి



గొల్లపూడి మారుతీరావు పరి చయం అక్కరేలేని పేరు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయనలో ఉన్న ప్రతిభ అనన్య సామాన్యం. సంపాదకుడు, వ్యాఖ్యాత, పాత్రికే యుడు, సినిమా మాటల రచయిత గాను నటుడిగానూ సుపరిచితు డు. తెలుగు సాహిత్యాభివృద్ధికి ఆయన కృషి సాటి రానిది. సినిమాల్లోకి రాకముందు నాటకా లు, కథలు, నవలలు రాశాడు. రేడియో ప్రయోక్తగానూ, అసిస్టెంట్ స్టేషను డైరెక్టరు గా, 'ఆంధ్ర ప్రభ' (దినపత్రిక) ఉపసంపాద కుడిగా పనిచేశాడు. సినిమా రంగంలో ఆయన మొట్ట మొదటి రచన 'డాక్టర్ చక్రవర్తి'కి ఉత్తమ రచయితగా నంది అవార్డుతో బాటు మరో మూడు నందులు అందుకున్నాడు. తెలుగు సాహిత్యంపై ఆయన వ్రాసిన పరిశోధనాత్మక రచనలు, నాటకా లు విశ్వ విద్యాలయాల్లో పాఠ్యాం శాలుగా ఉన్నాయి.

గొల్లపూడి మారుతీ రావు 1939 ఏప్రిల్ 14 న విజయనగరంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో అన్నపూర్ణ, సుబ్బారావులకు జన్మించాడు. సి.బి.ఎం. ఉన్నత పాఠశాల, ఎ.వి.ఎన్ కళాశాల, ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఆయన విద్యాభ్యాసం సాగింది. ఆయన మ్యాథమేటికల్ భౌతిక శాస్త్రములో బి.యస్‌సీ (ఆనర్స్) చేశాడు. మారుతీరావు 1959లో ఆంధ్రప్రభ దినపత్రిక ఉపసంచాలకునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించాడు. 1960 జనవరి 13వ తేదీ చిత్తూరు లో పత్రిక మరో ఎడిషన్ ప్రారంభించినపుడు, సంపాదక వర్గంలో పనిచేశాడు. తరువాత రేడియోలో ట్రాన్స్‌మిషన్ ఎగ్జిక్యూటివ్ గా ఎంపికై, హైదరాబాదుకు మారాడు. ఆకాశవాణి విజయవాడలో కూడా పనిచేశాడు. పదోన్నతి పొంది, సంబల్‌పూర్ వెళ్లాడు. తరువాత చెన్నై, కడప కేంద్రాలలో కార్యక్రమ నిర్వాహకునిగా బాధ్యతలు నిర్వర్తించాడు. 1981లో ఆకాశ వాణి కడప కేంద్రం ఉప డైరెక్టరుగా పదోన్నతి పొందాడు. ఇరవై సంవత్సరాలు పనిచేసి, అసిస్టెంట్ స్టేషను డైరెక్టర్ హెూదాలో పదవీ విరమణ చేశాడు. విద్యార్థి దశలో ఉండగానే పలు నాటకాలలో విభిన్న పాత్రలు పోషించి మెప్పించాడు. భమిడి పాటి రాధాకృష్ణ రచించిన 'మన స్తత్వాలు' నాటకం ఆంధ్ర అసోసియేషన్, కొత్తఢిల్లీ వారికోసం ప్రదర్శించాడు. ఆ అసోసియేషను కు వి.వి.గిరి అధ్యక్షుడు. చైనా ఆక్రమణ పై తెలుగులో మొట్ట మొదటి నాటకం రచించి, చిత్తూరు, మదనపల్లె, నగరి లలో ప్రదర్శిం చగా వచ్చిన సుమారు యాభై వేల రూపాయల నిధులను ప్రధాన మంత్రి రక్షణ నిధికి ఇచ్చాడు.

మారుతీరావు రాసిన తొలి కథ 'ఆశాజీవి'. చైనా విప్లవంపై తెలుగులో వచ్చిన మొట్టమొదటి నాటకం 'వందే మాతరం'ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ ప్రచురించింది. నాటి విదేశీ వ్యవహా రాల శాఖ మంత్రి పి.వి. నరసింహా రావు దానికి ఉపోద్ఘాతం రాశాడు. 1959, డిసెంబరు 16న 'రాగరాగిణి' అనే నాటకం అప్పటి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎదుట ప్రదర్శించ బడింది. తెలుగు నాటక రంగం మీద ఆయన వ్రాసిన వ్యాసాల పరంపర ను ఆంధ్ర విశ్వ విద్యాలయం లోని థియేటర్ ఆర్ట్స్ విభాగంలో పాఠ్య పుస్తకంగా నిర్ణయించారు. ఆయన రాసిన 'కళ్ళు' నాటకం ఉస్మానియా విశ్వవిద్యాలయం మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థులకు పాఠ్యపుస్తకం. ఆయన రచనల మీద పరిశోధన చేసి, ఎం.ఫిల్, మరియు డాక్టరేట్లు సాధించిన వారు కూడా ఉన్నారు. 1963లో 'డాక్టర్ చక్రవర్తి' చిత్రానికి స్క్రీన్ ప్లే రాశాడు. మారుతీరావుకు అది మొదటి సినిమా. తొలి ప్రయత్నం లోనే ఉత్తమ కథా రచన కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డు లభించింది. ఉత్తమ కథా రచయితగా, స్క్రీన్ ప్లే రచయి తగా, సంభాషణల రచయితగా, నటుడిగా ఐదు సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది అవార్డును అందుకున్నాడు. 1975లో కళ్ళు నాటకానికి ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీ పురస్కారం లభించింది. ఈ నాటకాన్ని నేషనల్ బుక్ ట్రస్ట్ అన్ని భారతీయ భాషల్లోకి అనువ దించారు. ఇదే నాటకం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. తెలుగు సాహిత్యం వారికి పాఠ్యపుస్తకంగా ప్రతిపాదించారు.2017లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే కళారత్న పురస్కారం. బుల్లితెరపై ఈటీవీ నిర్వహిస్తున్న 'ప్రతిధ్వని' కార్యక్రమానికి మొదట్లో వ్యాఖ్యా తగా వ్యవహరించి, అన్ని రంగాల కు చెందిన ప్రముఖులను ఇంటర్వ్యూ చేశాడు. ఈటీవీ నిర్వహించిన 'మనసున మనసై' అనే కార్యక్రమాన్ని నిర్వహించాడు. జెమిని టీవీ నిర్వహించిన 'ప్రజా వేదిక', మాటీవీ నిర్వహించిన 'వేదిక', దూరదర్శన్, హైదరాబాద్ ప్రసారం చేసిన 'సినీ సౌరభాలు' మొదలైనవి ఆయన నిర్వహించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమాలు. 'ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ' నిర్వహించిన అనేక పోటీల్లో జ్యూరీ సభ్యుల్లో ఒకరిగా వ్యవహా రించాడు. జాతీయ చలన చిత్ర అభివృద్ధి మండలి స్క్రిప్ట్ పరిశీలన విభాగంలో పనిచేశాడు. గొల్లపూడి 80వ ఏట 2019 డిసెంబర్ 12న మరణించారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం లో

### కాంగ్రెస్ గ్రామ శాఖ ముఖ్య నాయకుల అవగాహన సమావేశం





దమ్మపేట, ఏప్రిల్13వుదయం (ప్రతినిధి): దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయం మరియు అశ్వారావుపేట మండలకేంద్రంలో ప్రభుత్వ క్యాంపు కార్యాయాలలో పార్టీ అధ్యక్షులు ముఖ్యనాయకులు గ్రామశాఖ అధ్యక్ష కార్యవర్గసభ్యులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేసిన గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను మన పార్టీ తీసుకొచ్చిందని ప్రభుత్వం అందించే ప్రతి పథకం గ్రామస్థాయికి చేరవేయడానికి కాంగ్రెస్ నాయకులు విశేషంగా కృషి చేయాలన్నారు గ్రామస్తాయి మండల స్థాయిలలో వర్గ విభేదాలకు తావులేకుండా మనమంతా ఒక్కటిగా కలసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ నిర్మాణం కోసం విశేషంగా కృషి చేయాలన్నారు పార్టీ పటిష్టంగా ఉంటే కష్టపడే ప్రతిఒక్కరికి పదవులు వాటంతట అవే వస్తాయని తెలిపారు రోబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించాలన్నారు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ప్రజలకు అందుబాటులో ఉండే వారికే తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు అలాగే ఏదయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ కానీ ఆ పార్టీకి సహకారం అందించే ఇతర పార్టీలు భారత రాజ్యాంగాన్ని వారి స్వలాభం కోసం మార్చాలని చూస్తున్నాయని అదే విధంగా స్వాతంత్ర్య సమరయోధులను అవమాన పరుస్తూ ముఖ్యంగా ఇంతగొప్ప రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు అందించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను రాజ్యాంగ నిర్మాతలను కించపరిచే విధంగా అవలంభిస్తున్న తరుణంలో అటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని దేశ ప్రజలకు నష్టం జరిగితే కాంగ్రెస్ పార్టీ సహించబోధని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

# దేవాపూర్ ప్రజలు త్రాగే నీటిలో మినరల్స్ శాతం లేదట

కాసిపేట ఏప్రిల్ 13 (వుదయం విలేకరి)పంచభూతాలలో ఒకటైన నీరు జలం..ఈ భూమి మీద అందుబాటులో ఉండి..సమస్త ప్రాణకోటికి అవసరమయ్యే నీటిని అమూల్యమైన పదార్థముగా మనం ఉపయోగించుకుంటున్నాము ..అయితే, మనం త్రాగే ఈ నీటిలో ఉండే "ఖనిజాల శాతం ఉండాల్సిన శాతం ఉంటే . మన శరీర అవసరాలకు కావలిసిన లవణాలు పుష్టిగా అందుతాయి. త్రాగు నీటి ద్వారా మన శరీరానికి క్యాల్షియం, మెగ్నీషియం, జింక్, పొటాషియం, సోడియం వంటి లవణాలు అందుతాయి. కనుక, మనం త్రాగే నీటిలో కావలిసినన్ని ఖనిజాలు, లవణాలు ఉండాలి అయితే ఇటీవల దేవాపూర్ మద్దిమడ కంపెనీ కాలనీ గట్రాపల్లి గ్రామాల త్రాగు నీటిని పరీక్షించగా గట్రాపల్లి పరిధి నీటిలో పుష్కలంగా 100% ఖనిజాలు ఉండగా దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధి నీటి లో 50% ఇక మద్దిమడ కంపెనీ పరిసర కాలనీ ప్రజలు త్రాగే నీటిలో ఎలాంటి ఖనిజాలు మినరల్స్ లేవని త్రాగు నీటి ద్వారా అందాల్సిన మినరల్స్ అందడం లేదని సమాచారం .మన శరీరానికి ఆహారంతో పాటు మంచి నీరు కూడా



ఎంతో అవసరం. మంచి నీరు జీర్ణక్రియను మెరుగు పరచడంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది.మన శరీరంలో ఎన్నో పనులను నరిచేసే రక్తంలో 83% వరకు నీరు ఉంటుంది.రక్తప్రవాహం ద్వారా శరీరమంతటికి ఆక్సిజన్ ను, పోషక పదార్థాలను శరీరమంతటికి నీరు సరఫరా చేస్తుంది.శరీరంలోని వ్యర్థ పదార్థాలను, మలినాలను..మలం, మూత్రం, చెమట రూపంలో విసర్జించడంలో నీరు ఎంతగానో దోహదపడుతుంది. మనం త్రాగే నీరు ''శరీర ఉష్ణోగ్రతలను సమతుల్యముగా ఉంచడంలోను ఎంతగానో ఉపకరిస్తుంది. శరీరానికి అవసరమైనంత నీటిని తీసుకోవడం వల్ల శరీరంలోని జీవక్రియలు మెరుగుపడి శరీరం ఆరోగ్యవంతంగా ఉంటుంది.మెదడుకు, మెదడు ద్వారా సమాచారాన్ని అందుకోవటానికి నీరు అవసరం.శరీరం యొక్క "సాధారణ ఉష్ణోగ్రతలను" నీరు కాపాడుతుంది.ఇది "వాతావరణ పీడనాల నుండి మనల్ని కాపాడుతుంది.

శరీరానికి "రోగనిరోధక శక్తి పెంచి వివిధ వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది.ఇంత ప్రాధాన్యం ఉన్న నీరు కలుషితం అయితే, అది త్రాగిన వారికి ఎన్నో రకాల వ్యాధులను కలుగజేస్తుంది

# సహాయక చర్యలు వేగవంతం, కొనసాగుతున్న బండరాళ్ల తొలగింపు,

### ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి)శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ఎస్ ఎల్ బి సి, సొరంగంలో జరిగిన ప్రమాద ఘటన నేపథ్యంలో, ప్రమాద స్థలం సమీపంలోని పెద్ద పెద్ద బండ రాళ్లను ఎస్కవేటర్ సహాయంతో విచ్ఛినం చేసి, లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి తెలిపారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా శివశంకర్ లోతేటి మాట్లాడుతూ ...... ఎస్ ఎల్ బి సి, సొరంగ ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలలో దినదినంగా పురోగతి సాధిస్తున్నట్లు, తెలియజేశారు. సహాయక చర్యల్లో భాగంగా కన్వేయర్ బెల్ట్ మరమ్మతులు, వెంటిలేషన్ పొడిగింపు,మట్టి తవ్వకాలు, టిబిఎం భాగాలను కత్తిరించే పనులు,స్టీలు ను బయటకు తరలించే పనులు, ఊట నీటిని బయటకు పంపింగ్ చేసే పనులు వేగంగా జరుగుతున్నాయని ,సహాయక బృందాలు నిర్విరామంగా టన్నెల్ లోపల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు .ఎస్ ఎల్ బి సి, సొరంగంలో సహాయక బృందాలు తమ సహాయక చర్యల ద్వారా మట్టి తవ్వకాలకు ఏర్పడే ఆటంకాలను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని, సహాయక చర్యలు నిరాటంకంగా కొనసాగేలా ప్రతి చిన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రమాద ప్రదేశానికి చేరుకునే మార్గాన్ని త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా, సహాయక చర్యల వేగం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. టన్నెల్ లోపల సహాయక చర్యలు అత్యంత సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా సాగుతున్నట్లు తెలిపారు. జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా కు చెందిన శాస్త్రవేత్తలు, నీటిపారుదల శాఖ నిపుణులు, టన్నెల్ నిర్మాణాల్లో అనుభవం కలిగిన ఇంజినీర్లు, మరియు ఇతర సంబంధిత శాఖల నిపుణుల సూచనలు, సలహాలను అనుసరిస్తున్నామన్నారు. ప్రతి చిన్న అంశాన్ని కూడా సాంకేతికంగా విశ్లేషిస్తూ, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల వాతావరణం, మట్టినిల్వ, నీటి ప్రవాహం తదితర అంశాలపై నిత్యం పరిశీలనలు చేయబడుతున్నాయని, దాని ఆధారంగా తదుపరి చర్యలు వేగవంతంగా తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

సమీక్ష సమావేశంలో సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, జేపి కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్,హైడ్రాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత...



మేట్ పల్లి ఏప్రిల్ 13 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామానికి చెందిన మెండె చిన్న ముత్తన్న (32) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు ఆసుపత్రిలో చూపించుకోవడానికి కూడా డబ్బులు లేకపోవడంతో వారం రోజులుగా మంచానికే పరిమితం అయి చివరికి నిస్సహాయక స్థితిలో తేది 6 3 2025న గురువారం రోజున తుది శ్వాస విడిచారు భార్య భార్యలక్ష్మి (28) ముగ్గురు పిల్లలు ఉన్నారు పిల్లలు కూతురు (9) ఇద్దరు కొడుకులు (కవలలు) 4 సంవత్సరాలు మూడు పదుల వయస్సు లోనే భర్త ఆకస్మిక మృతితో భార్య పిల్లలు అనాధలుగా మారారు భార్యలక్ష్మీ కూడా ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతుంది ప్రస్తుతం భార్య పిల్లలు ఆపాన్నాహాస్తాం కోసం ఎదురుచూస్తున్నారని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ మెట్పల్లి వారికి తెలియడంతో ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది జగ్గాసాగర్ గ్రామానికి చెందిన ఇల్లందుల శ్రీధర్ శ్రీలత కుమారిని జన్మదిన సందర్భంగా వర్షకొండ గ్రామనికి చెందిన నిరుపేద కుటుంబానికి సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు అందించారు

# జై భీమ్ జై బాపు జై సంవిధాన్ యాత్రను విజయవంతం చేయండి

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి)



ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు ప్రతి గ్రామం, వార్డ్ లలో త్వరలో నిర్వహించే జై భీమ్,జై భాపు,జై సంవిధాన్ యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలం, పట్టణ అధ్యక్షులు కార్యకర్తలకు,నాయకులకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి కుంభం. శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం డిసీసీ కార్యాలయంలో (సివిఆర్ భవన్) జై భీమ్ జై బాపు జై సంవిధన్ యాత్ర పై నారాయణపేట మండలం,పట్టణ నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఈ దేశ ప్రజలకు కుల,మత, పేద,ధనిక అనే తేడా లేకుండా అందరికీ ఈ దేశ సంపదన,అందరికి సమాన హక్కులను అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో అంబేద్కర్ ఆధ్వర్యంలో ఎందరో మేధావులతో కలిసి రాజ్యాంగంను రూపొందించుకున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత డెబ్భై ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తే, నేడు బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ ఆధ్వర్యంలో తిరోగమానం ప్రయాణిస్తూ రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధంగా కులాల మధ్య చిచ్చుపెట్టి, మతా కల్లోలలో సృష్టించి దేశాన్ని విచ్చిన్నం చేసే విధానాలను అవలంబిస్తుందన్నారు. దేశానికి స్వతంత్రం సాధించి పెట్టిన ఎందరో మహానీయులను ముఖ్యంగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ లపై స్వయంగా పార్లమెంట్లోనే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతూ అవమానిస్తున్నారన్నారు.వీటిని ప్రజల్లో ఎండగడుతూ ప్రతి గడపగడపకు వెళ్లి జై బీమ్, జై బాపు జై సంవిధన్ పై విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అంతే కాకుండా రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని కానీ వాటిని ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం అవుతున్నామని ఈ యాత్ర ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్నా పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. అదేవిధంగా ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గ్రామాలకు, పట్టణాలకు మంజూరైన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. అదేవిధంగా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా ఈ యాత్ర ద్వారా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మండల అధ్యక్షులు, పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం,మాజీ మార్కెట్ చైర్మన్ బండి. వేణుగోపాల్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. గౌస్,కోట్ల. రవీందర్ రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖురేషి, ఆర్టివో బోర్డ్ డైరెక్టర్ పోషల్ రాజేష్,డా. సాయిబాబు,మాజీ కౌన్సిలర్లు అలెనూర్ వినోద్, మారుతీ నాయకులు విష్ణు, వెంకట్ రెడ్డి, యూసఫ్ తాజ్, అనిల్, ఎరుకల వెంకటయ్య,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 128 కోట్లతో మధిర పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు



మధిర ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) 128 కోట్లతో పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మిస్తున్నామని మధిర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, మధిర మండలంలో పర్యటించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మధిరలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 128 కోట్ల అంచనా వ్యయంతో మధిర మున్సిపాలిటీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు, వంగవీడు గ్రామంలో వంగవీడు నుండి నక్కలగరుబు వరకు 5 కోట్ల 25 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కృష్ణాపురం గ్రామంలో కృష్ణాపురం నుండి భవాన్లపురం వరకు 3 కోట్లతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, ఆత్కూరు గ్రామంలో ఆత్కూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ముస్లిం కాలని వయా పిల్లిగుట్ట వరకు 4 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సిఎం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని, వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమకురుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవర్ లైన్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 ఎస్.టి.పి. ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాత డంపింగ్ యార్డ్ వద్ద రాయ పట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మడుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైన్, ఆర్.సి.సి రిటైనింగ్ వాల్, ఓ.సి. ఈ.ఎం.ఎస్. పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5 సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని, మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని, పట్టణంలో పారిశుధ్యం, గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు.మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని, నేడు మధిర మండలంలో వివిధ గ్రామాలలో 12 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని వీటిని సైతం త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, మధిర తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీఓ., ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి.

### మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు.







ఖానాపురం ఏప్రిల్13వుదయం (ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఎలుకతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రజతోత్సవ భారీ బహిరంగ సభకు మండలంలోని 21 గ్రామ పంచాయలతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు రైతులు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి రజితోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు మహిళలకు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు పిలుపునిచ్చారు. మండలంలోని మనుబోతులగడ్డ, బండమీదిమామిడితండా, ధర్మరావుపేట గ్రామాలలోని పార్టీ నాయకులతో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలు చర్చించి ఈనెల 27న నిర్వహించే రజితోత్సవ బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయాలని నాయకులకు కార్యకర్తలు దిశ నిర్దేశ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకన్ననర్సయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు కోరే సుధాకర్, సొసైటీ డైరెక్టర్లు ఆబోతు అశోక్ యాదవ్, మేకల కుమారస్వామి, మండల ప్రచార కార్యదర్శి పోతరాజు కరుణాకర్, మాజీ సర్పంచ్ వల్లపు సోమయ్య, ఆయా గ్రామాల ఇంచార్జు వల్లెపు శ్రీను, ఎస్.కె మస్తాన్, తోట రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు తేజావత్ బాలునాయక్, ఆంగోత్ మోతిలాల్ నాయకులు సిద్ది సత్యనారాయణ, ఎస్.కె నాగుల్ మీరా,వెన్ను సమ్మయ్య,

పెరుమాండ్ల సత్యం, ఆరెల్లి రామచంద్రరావు, చెంచుల కృష్ణ, ఎర్రనాగుల మంగ్య, జినకల అశోక్, వెంకన్న, కోడిమాల సురేష్, నవీన్, పోతుల మల్లేష్, ములుకుంట్ల యాకయ్య, మీట్య, తేజావత్ ఈర్య, మీరాసహెబ్, బొంత సారయ్య,

ఎకాంతం, సురేష్, దేవేందర్, రహీంపాషా, రవికుమార్, కుమార్, సాయిలు, దున్నపోతుల ఎల్లస్వామి,కొరివి రాంబాబు, జున్ను జూవేందర్, బోడ రాజేందర్, దేవిలాల్, బోడ వీరన్న,బద్రు, బోడ వెంకటేష్, గొడుగు ఐలోని తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం



మరికల్ మండల ఏప్రిల్13వుదయం ప్రతినిధి): కేంద్రంలో గత కొద్దిరోజుల్లో మంగలి తిరుపతయ్య మృతి చెందడంతో ఆయనకు పదో తరగతి 2002 .2003 బ్యాచ్ కి చెందిన కొండాపూర్ రాఘవేందర్ 50వేల రూపాయలు పిల్లల చదువుల దృష్టి పెట్టుకొని అందించారు వారితోపాటు పదో తరగతి బ్యాచ్ పాల్గొన్నారు

# బీసి సంఘం ఆధ్వర్యంలో బీపీ మండల్ వర్ధంతి



జన్నారం,ఏప్రిల్ 13(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలో బిందెశ్వరి ప్రసాద్ వర్ధంతి వేడుకలను బిసి సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఆదివారం రోజున మండల బీసీ సంఘ నాయకులు బిందెశ్వేరి ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ సంఘం కో కన్వీనర్ కడార్ల నరసయ్య మాట్లాడుతూ బి.పి మండల్ కమిషన్ చైర్మెన్ గా కేంద్ర ప్రభుత్వానికి బీద కులాలవారి సంక్షేమము కొరకు 42 సిపారసులు చేయగా అందులో కొన్నింటేనే సిఫారసు చేసిందన్నారు.విపి సింగ్ మండల్ సిఫారసు చేసిన సూచనలను అమలు చేసినారని 1992 నుండి మాత్రమే విద్యా
ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కోడూరు చంద్రయ్య, మూల భాస్కర్ గౌడ్,గూడ అశోక్, దాసరి శీను తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ వాల్ పోస్టర్ విడుదల



మరికల్ మండల ఏప్రిల్13వుదయం ప్రతినిధి): కేంద్ర పరిధిలోని రాకుండా పూసలపాడు తీయలేదు పెద్ద చింతకుంట వెంకటాపురం గ్రామాలలో ఆదివారం మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య 27వ తేదీన టిఆర్ఎస్ పార్టీ రజిత ఉత్సవాలు ఘనంగా జరపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఆయన సూయ కార్యక్రమంలో రాజేశ్వర్ రెడ్డి రమేష్ నరహర భూపతి రాము తో పాటు అధిక సంఖ్యలో వివిధ గ్రామాల టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

### ఆత్కూర్ లో 4.50 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క.



మధిర ఏప్రిల్ 13 వుదయం ప్రతినిధిమధిర మండల పరిధిలో ని ఆత్కూరు లో ఆర్ అండ్ బి రోడ్డు నుండి ముస్లిం కాలనీ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 4.5 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి ఈరోజు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఆత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు దారా బాలరాజు, రంగా హనుమంతరావు నిడమానూరు వంశీ, అద్దంకి రవికుమార్, దుంప వెంకటేశ్వర రెడ్డి, చిలివేరు బుచ్చి రామయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లె పోగు సత్యానందం, మీనుగు చైతన్య, మీనుగు వెంకటేశ్వర్లు, కంభంపాటి రవికుమార్, ఖమ్మంపాటి నాగయ్య కంచిపోగు లాజరు . ఖమ్మంపాటి ఏసు పాదం, వెలగపూడి నాగమల్లేశ్వరరావు, బిక్కి రవి తదితరులు పాల్గొన్నారు.

# అబుదాబి కోఆర్డినేటర్ దాసరి ప్రేమ సాగర్'



జన్నారం, ఏప్రిల్ 13(వుదయం విలేకరి) తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి దుబాయ్ అబుదాబి కోఆర్డినేటర్ గా దాసరి ప్రేమ్ సాగర్ నియమితులయ్యారు.ఆదివారం ఉదయం ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య ఆదేశాలు జారీ చేశారు.ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.తనను నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు భూమయ్యకు,దుబాయ్ శాఖ అధ్యక్షులు ఎరుకల రాజు గౌడ్ కు, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అధికారులు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి)అధికారులు అందుబాటులో ఉండి దరఖాస్తు చేసుకున్నా వారి వద్ద రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశిస్తూ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు నిరుద్యోగుల ఆర్థికాభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు స్వీకరణకు 14వ తేదీ చివరి తేదీ కావడంతో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తుదారులు వచ్చే అవకాశం ఉన్నందున ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు.14వ తేదీ సెలవు అయినప్పటికీ రాజీవ్ యువ వికాసం పథకానికి చివరి తేదీ కావడంతో దరఖాస్తులు చేయడానికీ పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు వచ్చే అవకాశం ఉన్నందున దరఖాస్తులు కొరత రాకుండా తగినన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఆఫ్ లైన్ లో వచ్చే దరఖాస్తు దారులకు దరఖాస్తుముట్టినట్లు రశీదులు ఇవ్వాలని, వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్ చేయడంతో పాటు జాగ్రత్తగా భద్రపరచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# విగ్రహా ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



ఏప్రిల్ 13 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండలం గోపాలపురం గ్రామంలో సీత రామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వాములవారు ముత్యాలమ్మ అమ్మవారు (నాభిశిల) బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవ వేడుకకు ముఖ్య అతిధిగా గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరైయ్యారు ఈ సందర్భంగా గ్రామస్తులు మేళతాళాలతో పూర్ణకుంభందో స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ముఖ్యనాయకులు దారా మల్లికార్జునరావు సన్నాఫ్ రామలింగం, లైన్స్ క్లబ్ అంతర్జాతీయ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, సేవ రత్న మళ్ల పూడి వెంకటేశ్వరరావు, గోపాలపురం గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి)రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలో ఉమ్మడి రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యిప్పకాయల నర్సయ్య ఆద్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ యాత్ర రేగొండ పాత బస్టాండ్ నుండి ఇందిరాగాంధీ సెంటర్ వరకు సాగింది. అక్కడ మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ విగ్రహాలకు ఎమ్మెల్యే పూల మాల వేశారు. అనంతరం బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం అక్కడున్న వారితో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు.
గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# సామాజిక సమానత్వం కోసం శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి





నారాయణపేట టౌన్ ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి)
శ్రమ దోపిడీ నిరసిస్తూ, సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా సామాజిక సమానత్వం సాధించాలని శ్రమకు తగ్గ వేతనము అందించాలని కోరుతూ ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో నారాయణపేట మండల పరిధిలోని గడ్డమీద అప్పక్‌పల్లి గ్రామం నుండి నారాయణపేట జిల్లా కేంద్రముకు బైక్ యాత్ర నిర్వహించారు. ఈ బైక్ యాత్రను తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ సిఐటియు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ మాట్లాడుతూ 2025 ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 14 వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన క్యాంపియన్ నిర్వహించాలని సిఐటియు పిలుపునిచ్చిందన్నారు. అందులో భాగంగా నారాయణపేట జిల్లాలో వివిధ మండలాల కేంద్రాల్లో సామాజిక సమానత్వ కోసం కనీస వేతనం 26 వేలు అమలు కోసం సభలు ,సమావేశాలు,సెమినార్లు నిర్వహించడం జరిగిందన్నారు .మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి భారత కార్మిక ఉద్యమ నేత బి టి రణదీవే వర్ధంతి విమల రణదీవే జయంతి లను నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా నేడు సామాజిక సమానత్వ కోసం శ్రమ దోపిడీ అంతం కోసం బైక్ యాత్ర నిర్వహించినట్లు వారు తెలిపారు. వేల సంవత్సరాల నాటి బూజు పట్టిన మనువార సిద్ధాంతాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని అన్నారు .దేశభక్తి ముసుగులో మతం పేరుతో శ్రామిక ప్రజలను కార్మికులను విడదీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగానికి ముప్పు తెస్తున్నారని మనువాదాన్ని దేశ ప్రజల పైన రుద్దుతున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మనువాదపు పాలకవర్గం ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగం,అంబేద్కర్ ,స్వేచ్ఛ ,సమానత్వం వంటి విషయాలు నచ్చవన్నారు. నిరంకుశ, నియంత విధానాల ఎజెండాతొ వారు ముందుకెళ్తున్నారని విమర్శించారు. స్వాతంత్రం పూర్వం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలన్నిటి మార్చి యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకొస్తున్నారని దీనివల్ల కార్మిక వర్గం కట్టుబానిసత్వంలోకి వెళ్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు .దేశ సంపదను ముకేశ్ అంబానీ గౌతమ్ ఆదానీలకు దార దత్తం చేస్తున్నారని విమర్శించారు. అప్పంపల్లి గ్రామం నుండి అప్పక్‌పల్లి నుండి బయలుదేరిన బైక్ యాత్రకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆశ వర్కర్లు స్వాగతం పలికారు. అనంతరం నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రధాన వీధుల గుండా బైక్ యాత్రను నిర్వహించి అంబేద్కర్ విగ్రహం కు పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలనుకొనసాగించాలని ,భారత రాజ్యాంగాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి ,ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి, క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నేత కాశీనాథ్,జిల్లా ఉపాధ్యక్షులు డి.కృష్ణయ్య,భీమ్సేన్ ఐకెపి వివో ఏల జిల్లా అధ్యక్షులు భీమేష్ నాయకులు మొగులయ్య, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి ,జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాములు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెగారి దస్తప్ప, శంకర్ నిడుగుర్తి శంకర్, ఆశ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ఆదరిద్దాం

### – జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్






మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఆదరించి ఆచరిద్దామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డా,బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు.కస్నాతండా,పాత దుబ్బతండా,కొత్త దుబ్బతండ జిపిల్లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాలతో హోరెత్తింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఫలాలను నేరుగా అందించుటకు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్ ఆదివాసి జిల్లా సెక్రెటరీ లాలూ నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఆంగోతి వెంకన్న, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, మాజీ ఎంపీపీ మేకపోతుల శ్రీనివాస్, పాగిడిపాల వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, తాళ్లూరి హనుమ, సొసైటీ డైరెక్టర్ నాగేశ్వరావు, పకీర, లెనిన్ కుమార్ ,శంకర్, రాము, యూత్ నాయకులు బంటి , అనిల్, తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...

### జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై పాదయాత్ర...
### కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం
### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ
### కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి




కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశ వ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు కోరుట్ల మండల నాయకుల ఆధ్వర్యంలో కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మాట్లాడుతూ అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింప చేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని మండిపడ్డారు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్నారు
మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ కిషన్ సేల్ అధ్యక్షులు బొల్లె నర్సయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగ నర్సయ్య యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పెంట ప్రణయ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ముక్కర రాజేష్ కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలవంత్ రెడ్డి మండల సోషల్ మీడియా ఎండి ఆధీప్ గ్రామ శాఖ అధ్యక్షులు బిట్కు సహదేవ్ పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మర్రిపల్లి జనార్దన్ యూత్ మండల మాజీ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్ మురళీధర్ రెడ్డి నారాయణ రెడ్డి గౌతమ్ రెడ్డి శ్రీహరి రాజేశం అశోక్ నవీన్ రాహుల్ శంకర్ రాము రవి అంబేద్కర్ రాజేశం వెంకటేష్ రాజశేఖర్ మహేందర్ సుమంత్ నర్సయ్య నాగరాజు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావుకు నివాళులు...



మేట్ పల్లి ఏప్రిల్ 13 (వుదయం విలేఖరి) టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుచిత్ర నివాసంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 26వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పించిన మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అనంతరం ఆయన మాట్లాడుతూ వారు చేసిన సేవలను చిరస్మరణీయమన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్సేషన్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియాకు ఆర్డినేటర్ కూన రాకేష్ వెంకటగిరి ఎండి జాఫర్ బైండ్ల శ్రీకాంత్ కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మహాలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో అగ్నిప్రమాదం...

**రైస్ మిల్లును సందర్శించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్న టిపిసిసి డెలివరీ కల్వకుంట్ల సుజిత్ రావు**



మేట్ పల్లి ఏప్రిల్ 13 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం కొండ్రికర్ల గ్రామ శివారులో గల మహాలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకోగా విషయం తెలుసుకున్న టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు రైస్ మిల్ యజమాని గంగారెడ్డి నీ కలిసి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు తోపాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి టి పి సి సి సోషల్ మీడియా కో కన్వీనర్ కట్ట మనోజ్ వెంకటగిరి కళ్యాణ గంగాధర్ ఎండి జాఫర్ బైండ్ల శ్రీకాంత్ కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై పాదయాత్ర...

**కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం**
**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ**
**కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి**



కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఉపాధ్యక్షులు పుల్లూరి వెంకటేష్ గౌడ్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ కోరుట్ల మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొల్లె నర్సయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగా నర్సయ్య గ్రామ శాఖ అధ్యక్షులు మరిపెల్లి జనార్ధన్ ఉపాధ్యక్షులు దుంపల అశోక్ యూత్ అధ్యక్షులు మ్యాకల రాకేష్ శ్రీనివాస్ ఆశ్ రెడ్డి రాజేశం దొమ్మటి నరేందర్ గౌడ్ పెద్ది సత్యం రెడ్డి గాజర్ల కృష్ణ గౌడ్ సురేష్ మోహన్ రెడ్డి ప్రకాష్ నరాల రాజశేఖర్ రాముగౌడ్ లక్ష్మీనారాయణ అక్షయ్ తిరుపతి గౌడ్ జగదీశ్వర్ రెడ్డి హనుమండ్లు సాదిక్ భీమ్ రాజ్ గంగాధర్ వినయ్ లక్ష్మణ్ నరేష్ రాజేష్ సందీప్ రంజిత్ మహేష్ ఆదిబ్ గ్రామ ప్రజలు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేపట్టి ప్రతిజ్ఞ చేయించారు

# జాజాపూర్ లో ఆరడుగుల అంబేద్కర్ చిత్రపటం



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి) జాజాపూర్ జడ్పీ హైస్కూల్ లో డ్రాయింగ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కంగలి వెంకటేష్ ప్రతిఏటా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తన కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా రంగవల్లులతో (కలర్ ముగ్గుతో) ఆరడుగుల అంబేద్కర్ చిత్రాన్ని అబ్బురపరిచేలా దాదాపు పది గంటల పాటు శ్రమించి వివిధ రంగులతో చిత్రించాడు. 134వ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈ చిత్రాన్ని చిత్రించి అంబేద్కర్ కు అంకితం చేస్తూ అందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. తన కళచూసి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు. ఉపాధ్యాయుడు వేసిన అంబేద్కర్ చిత్రపటాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న హనుమాన్ జయంతి ఉత్సవాలు...

**అర్ధరాత్రి సమయంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులను సిబ్బందిని సమన్వయ పరుస్తూ సూచనలు...**
**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**



జగిత్యాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు నిన్న అర్ధరాత్రి సమయంలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ అధికారులకు సిబ్బందికి సూచనలు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేపట్టారు

# బాధిత కుటుంబ సభ్యుల పరామర్శ...

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**



కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ప్రకాశం రోడ్ లో చిలుక వెంకట రాజం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అనంతరం బాలాజీ రోడ్ లో మగ్గిడి గంగరాజు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఇట్టి పరామర్శలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు దానిలో భాగంగా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కొరకు పాటు పడిన నాయకుడు, స్పీకర్ పదవికి వన్నెతేచ్చిన నాయకులు శ్రీపాద రావు అని ,భౌతికంగా మనకు దూరం ఐన మంథని ప్రజల గుండెలో ఉంటాడని అన్నారు ఈ కార్యక్రములో మాజీ ఎంపీపీ రాణి భాయ్ రామారావు,సీనియర్ నాయకులు గుడాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కా%శీ% అశోక్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి రామ్మోహన్ రావు, బ్లాక్ మైనార్టీ అధ్యక్షులు ఆశ్రర్,ఓబీసీ అధ్యక్షులు మొండయ్య ,యూత్ నాయకులు రవిచందర్, సీనియర్ నాయకులు శివరాజు సోషల్ మీడియా మండల అధ్యక్షులు సోహల్,పాల్గొన్నారు

# హనుమాన్ జయంతి వేడుకల పర్యవేక్షణ...

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



జగిత్యాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో చిన్న హనుమాన్ జయంతి 11 నుండి 13 వరకు జరుగుతున్న వేడుకలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రతి రోజు ఉదయం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు అన్ని ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పర్యవేక్షించారు హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా కొండగట్టు దేవస్థానంలో కలెక్టర్ పర్యటనలో భాగంగా హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ తీవ్రమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు ఆలయంలో ఉండి స్వయంగా పర్యటించారు ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు ట్రాఫిక్ నిర్వహణ అత్యవసర సేవల శానిటైజర్ సమీకరణను సమీక్షించారు మాల విరమణ దర్శనం తదితర కార్యక్రమాలు భక్తులకు అంతరాయం లేకుండా సాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలు భక్తుల సౌకర్యాలు గురించి కలెక్టర్ స్వయంగా భక్తులతో మట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు భక్తులు స్వామివారి దర్శనం అంతరం ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చాలా బాగున్నాయని స్వాములు ఆనందం వ్యక్తం చేశారు వారివారి ఇండ్లకు చేరే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు ఈకార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో జిల్లా పంచాయతీ అధికారి మధుసూదన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ముఖ్య కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే గండ్ర సమావేశం

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి)



బిఆరెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదివారం సమావేశం నిర్వహించారు ఏప్రిల్ 27న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభకు జనసేకరణ కార్యక్రమం పై టేకుమట్ల శాయంపేట మండల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు ఇచ్చారు అనంతరం శాయంపేట మండలం,పెద్దకొడేపాక గ్రామ బిఆర్ఎస్ పార్టీ నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులను అభినందించి, గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు




కోదాడ రూరల్ ఏప్రిల్ 13(వుదయం)

కావుగల్లు జడ్.పి.హెచ్.ఎస్ లో 2000 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని పాఠశాలలో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నాడు తెలుగు మాస్టారు బొడ్డు వీరయ్య సారు దండన లేకుంటే నేడు మా జీవితాలలో వెలుగులు ఉండేవి కావని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషాచారి , వీరయ్య, సత్యం, మధుసూదన్ రావు , శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి ,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఉచిత రక్త పరీక్షలు..



కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సి ప్రభాకర్ భవన్లో ఆదివారం వృద్ధుల సంక్షేమ సంఘం కోరుట్ల ఆధ్వర్యంలో ప్రసాద్ డయాగ్నొస్టిక్ సెంటర్ కోరుట్ల వారి సౌజన్యంతో 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఉచితంగా రక్తమును పరీక్షలు నిర్వహించారు పెట్టి రక్త నమూనాల పరీక్షలు సుమారు 72 మంది వృద్ధులకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వృద్ధుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు చెన్న శ్రీనివాస్ అధ్యక్షులు రాచకొండ పెద్ద దేవయ్య ఉపాధ్యక్షులు షికారి గంగాధర్ ఎండి మౌలానా సత్తార్ చింతా భూమేశ్వర్ గోపం లక్ష్మీనారాయణ కవి రచయిత రాస భూమయ్య లాబ్ టెక్నీషియన్ వనమాల ప్రసాద్ సిబ్బంది ఎం ఎం రాధ సుతారి రాములు తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్ సవరణ బిల్లు రద్దు చేయాలి...

**టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్...**
**ఎంప్లాయిస్ వాయిస్ ఆధ్వర్యంలో చర్చా వేదిక...**



జగిత్యాల ఎప్రిల్13 (వుదయం ప్రతినిధి) పెన్షన్లకు కోతలు పెట్టే కేంద్ర ప్రభుత్వం లోక్ సభ లో ఆమోదించుకున్న పెన్షన్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేసుకోవాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు ఆదివారం జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ కార్యాలయంలో ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక అభిమానుల ఆధ్వర్యంలో "పాత పెన్షన్ దారులకు హాని చేసే బిల్లు సవరణను రద్దు చేసుకోవాలి "అనే విషయంలో జిల్లా స్థాయి చర్చావేదిక నిర్వహించారు ఈ వేదికలో ప్రధాన వక్తగా టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 2025-2026 ఆర్థిక బిల్లులో భాగంగా లోక్ సభ లో గుట్టు చప్పుడు కాకుండా పెన్షన్ సవరణ బిల్లును కేంద్రం ఆమోదింపజేసుకోవడం పాత పెన్షన్ దారులకు గొడ్డలి పెట్టుగా పేర్కొన్నారు పెన్షనర్లను పాత కొత్త పెన్షన్ దారులుగా విడదీయడం ఈ బిల్లులోని ముఖ్యవిషయమన్నారు ఈ బిల్లులోని సవరణల ద్వారా వేతన సవరణల ఫలితంగా వచ్చే లాభాలను వేతన కమిషన్ సిఫార్సులు అమలైన తేదీ తర్వాత పదవీ విరమణ పొందిన ఉద్యోగులకే వర్తిస్తాయి ఆ తేదీకి ముందు రిటైర్ అయిన పెన్షనర్లకు పే కమిషన్ చేసిన సిఫార్సు చేసిన లాభాలు వర్తించవు పెన్షన్ హక్కులు లాభాలు ఎవరికి వర్తించాలో ప్రభుత్వమే నిర్ణయిస్తుంది పెన్షనర్లను పదవీ విరమణ తేదీ ఆధారంగా వేరు చేయడం అసమంజసమని గతంలో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని ఈ సవరణ బిల్లు ఆతీర్పును నిర్వీర్యం చేసేలా ప్రభుత్వంకు అధికారం కల్పిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు ఈ బిల్లు చట్ట రూపం లోకి రాగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తే పెన్షనర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతారని వ్యవసాయ మార్కెట్ పెన్షన్ దారుల జిల్లా అధ్యక్షులు గౌరిశెట్టి విశ్వనాథం ఆందోళన వ్యక్తం చేశారు పెన్షన్లకు కోతలు పెట్టె కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లతో పాటు అఖిల భారత స్థాయిలో ఉద్యోగులు ఉపాధ్యాయులు ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు సంఘటితమై దేశ వ్యాప్తంగా సుదీర్ఘ ఉద్యమాన్ని సాగించాల్సిన అవసరం ఉందని పెన్షన్ సవరణ బిల్లును రద్దు చేయాలని పలువురు వక్తలు కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు ఈ చర్చా వేదికలో సంధాన కర్తగా రిటైర్డ్ తహశీల్దార్ పిసి హన్మంత్ రెడ్డి పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి రాజేశ్వర్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం ధర్మపురి అధ్యక్షులు కండ్లే గంగాధర్ మెట్ పల్లి అధ్యక్షులు వి ప్రభాకర్ రావు మల్యాల అధ్యక్షులు ఎండి యాకూబ్ జిల్లా యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు

### డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలి...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



జగిత్యాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలో నిర్వహించు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఏప్రిల్ 14 న ఉదయం 9 గంటలకు ఆర్ డి ఓ ఆఫీస్ వద్ద అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు ఉద్యోగులు వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు

# బేతుపల్లిలో ఘనంగా అంకమ్మ తల్లి తిరునాళ్ళు



సత్తుపల్లి ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి)

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బ్త్రైపల్లి గ్రామం లో సుమారు 150 సంవత్సరాలనుండి అమ్మవారి కి కొప్పుల కుటుంబం వారి ఆధ్వర్యంలో తిరునాళ్ళు మహోత్సవం అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు కొప్పుల సాంబశివరావు కొప్పుల శ్రీనివాసరావు అజయ్ కుమార్ తెలిపారు. ఎంతో చరిత్ర గల అమ్మ వారు భక్తులు కోరిన కోరికలు తీర్చే అమ్మ గా కొనియాడబడుతుంది. శ్రీరామ నవమి రెండవ రోజు దశమి నుండి ఏడు రోజులు అమ్మ వారికి ఊరేగింపు, శుద్ధికరణ, ప్రభాబండి, అగ్నిగుండం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలి వచ్చి అమ్మ గారి ఆశీర్వాదాలు తీసుకుంటారని, అలాగే మొక్కులు తీర్చుకుంటారని ఆలయ కమిటీ తెలియజేసింది.


# బేతుపల్లిలో ఘనంగా అంకమ్మ తల్లి తిరునాళ్ళు





సత్తుపల్లి ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి)

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బ్త్రైపల్లి గ్రామం లో సుమారు 150 సంవత్సరాలనుండి అమ్మవారి కి కొప్పుల కుటుంబం వారి ఆధ్వర్యంలో తిరునాళ్ళు మహోత్సవం అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు కొప్పుల సాంబశివరావు కొప్పుల శ్రీనివాసరావు అజయ్ కుమార్ తెలిపారు. ఎంతో చరిత్ర గల అమ్మ వారు భక్తులు కోరిన కోరికలు తీర్చే అమ్మ గా కొనియాడబడుతుంది. శ్రీరామ నవమి రెండవ రోజు దశమి నుండి ఏడు రోజులు అమ్మ వారికి ఊరేగింపు, శుద్ధికరణ, ప్రభాబండి, అగ్నిగుండం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలి వచ్చి అమ్మ గారి ఆశీర్వాదాలు తీసుకుంటారని, అలాగే మొక్కులు తీర్చుకుంటారని ఆలయ కమిటీ తెలియజేసింది.


# బెతుపల్లి అంకమ్మ తల్లి తిరునాళ్లలో పాల్గొన్న మంత్రి తుమ్మల



సత్తుపల్లి ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి మండల పరిధిలోని బేతుపల్లి శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ల ఉత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు ఆలయ నిర్వాహకులు కొప్పుల సాంబశివరావు కొప్పుల శ్రీనివాసరావు కొప్పుల అజయ్ కుమార్ కమిటీ సభ్యులు ఉన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్రలో జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అమలు పరచడంలో అంబేద్కర్ స్ఫూర్తికి పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణ 5వ 20వ వార్డులలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పాదయాత్రలో పాల్గొని ప్రసంగించారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వెంకటస్వామి 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చిట్యాల లక్ష్మీనారాయణ మ్యాకల నర్సయ్య నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ఏఆర్ అక్బర్ వాసం అజయ్ నేమూరి భూమయ్య నజ్జు రియాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డులోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థ కాపాడాలి!

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- జై బాపు, జై భీమ్, జై సంవిధన జోరుగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర.!
- అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా తెగిస్తుంది
- 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు




హనుమకొండ, ఏప్రిల్ 13(వుదయం జిల్లా ప్రతినిధి) : రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 31 వ డివిజన్ శాయంపేటలో గాంధీ బొమ్మ నుండి జై బాపు, జై భీం, జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు.

రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారు. రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహూల్ గాంధీ, జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గ లో జై బాపు జై భీం జై సంవిదాన్ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందనీ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.

బిజేపి అంబేద్కర్‌ను అవమానిస్తూ, రాజ్యాంగాన్ని కించపరిచేలా బీజేపీ-ఆర్ఎస్ఎస్‌లు ఏవిధంగా వ్యవహరిస్తున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా గారు, అంబెడ్కర్ గారిని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజేపి రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యంగా స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలనా సాగిస్తుంది.

నేడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని, ప్రధానికి పేద ప్రజలకంటే బడా బాబులే ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని, అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్లు వేల్పుల మోహన్ రావు, డివిజన్ అద్యక్షుడు అన్నేశ్వరపు సురేందర్, ముప్పు వేణు, వెల్దండి రమేష్, కనుకుంట్ల కృష్ణ, వేల్పుల మల్లయ్య, ప్రేమ చందర్, అన్నేశ్వరపు రమణి, మాధవి తాళ్ళపల్లి రాజు, గండ్రాతి యాదగిరి, గన్నారపు ప్రసాద్, పిండి రమేష్ యాదవ్, అభి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వాన పత్రిక అందజేత...

**టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు**



మేట్ పల్లి ఏప్రిల్ 13 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం కే షాపూర్ గ్రామంలో 14వ తేదీన జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావలసిందిగా కోరుతూ టి పి సి సి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావుకు ఆహ్వాన పత్రికను అందజేసిన ఇబ్రహీంపట్నం మండల అంబేద్కర్ సంఘ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి తెలంగాణ మహిళా కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షురాలు అందె భవితారాణి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్న మమత నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు పరపెల్లి రాజేశ్వరి నియోజకవర్గ సంయుక్త కార్యదర్శి అందే లలిత నియోజకవర్గం కార్యవర్గ సభ్యురాలు మొగిలి రాజేందర్ బైండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని మేడిపల్లి భీమారం మండలాల పరిధిలో వల్లంపల్లి మన్నెగూడెం ఈదుల లింగంపేట గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి సెంటర్లో టాల్పరీన్ కవర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి దేవతకు మొక్కలు చెల్లింపు





కాసిపేట ఏప్రిల్ 13 (వుదయం విలేకరి)

వ్యవసాయమే ప్రధాన వృత్తిగా విశేషమైన పశు సంపద తో అటవీ వాతావరణంలో నివసించే గిరిజనులు ఏటా తమ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా చైత్ (ఏప్రిల్ )నెలలో.ప్రకృతి దేవత బుయ్ లక్ష్మి దేవతకు మొక్కులు చెల్లించి గ్రామ మహిళలు. ప్రజలు అందరూ కలిసి బోజనాలు వండి దేవతకు నైవేద్యంగా పెట్టి పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం అందరూ కలిసి భోజనాలు చేస్తారు చైత్ నీ పురస్కరించుకొని కాసిపేట మండలంలోని సాలెగూడా గ్రామంలో సామూహిక జీవితంలో అందరూ కలిసిమెలిసి ఉండాలనే ఉద్దేశంతో ఐక్యతను చాటేలా నిర్వహించే ఈ పండుగ వారి సంప్రదాయానికి అద్దం పడుతున్నది.

పంటలు బాగా పండాలని, పశు సంపద అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో పాటు ప్రకృతి ఆరాధన ఆ పండుగ అంతర్లీనంగా ఉంటుంది. గిరిజనుల పండుగలన్నీ ప్రకృతితో ముడిపడి ప్రకృతిని ఆరాధించేవే. గిరిజన ప్రజల దేవత. పశు సంపద కోసం, పశువుల ఆరోగ్యం కోసం,గ్రామ సౌభాగ్యంగా ఉండాలని పూజ చేయడం అనవాయితీ . ఈ క్రమంలోనే పశు సంపదను రెప్పలా కాపాడేందుకు గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలకు వేదికగా ఈ పండుగ నిలుస్తుంది. . కేవలం గిరిజనులు మాత్రమే ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం విశేషం. ఊరి పెద్ద మనిషి, పూజారి పూజ కార్యక్రమం నిర్వహిస్తారు.

గిరిజనులు తమ పశుసంపద పంటలు తామంతా ఆరోగ్యంగా ఉండాలని వేడుకొని గ్రామానికి పొలిమేరలో ప్రతిష్టించిన అమ్మవారి కి మొక్కులు మొక్కి. మొక్కులు తీర్చిన అనంతరం వంటలు చేసి భోజనాలు స్వీకరిస్తారు, గ్రామ పటేల్ సిడం హన్మంతు ఆధ్వర్యంలో జరిగిన ఈ పండుగలో. జైతు కుడ్మెత జల్లు. మడవి షేకు. పెంద్రం ప్రభాకర్. సిడం గణపతి. ఉయిక మొత్తిరం. అదే రామచందర్. కుడ్మెత అశోక్. గ్రామ ప్రజలు. మహిళలు. యువత. పాల్గొన్నారు

# కేంద్రం కాల్పులు విరమించి మావోయిస్టులతో చర్చలు జరుపాలి

- బిజెపి దుష్పరిపాలనకు వ్యతిరేకంగా ఉద్యమించండి
- 21 ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మోడీ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా నిరసనలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




వరంగల్, ఏప్రిల్ 13(వుదయం జిల్లా ప్రతినిధి) : కేంద్రం కాల్పులు విరమించి మావోయిస్టులతో చర్చలు జరుపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఆదివారం

ఉమ్మడి వరంగల్ జిల్లా రాష్ట్ర సమితి సభ్యుల సమావేశం వరంగల్ శివనగర్ లోని సిపిఐ వరంగల్ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఎన్ కౌంటర్ సరికాదని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టు బడీ దారి వర్గాలకు, కార్పొరేట్ శక్తులకు మేలు జరిగిందే తప్ప పేదలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. కార్పొరేట్ వర్గాలకు వేలకోట్ల రాయితీ ఇస్తూ పేదలపై పెను భారాలు మోపారని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగిస్తూ ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే విపక్షాలపై ఈడి, సీబీఐ, ఈసీలను ప్రయోగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తూ పేదలపై పెను భారాలు మోపారని అన్నారు. ఇటీవలే వంట గ్యాస్ ధరలను అమాంతం పెంచి పేద ప్రజలపై భారాలు మోపారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటినా వాటిని నియంత్రించడంలో విఫలం అయ్యారని అన్నారు. మోడీ ప్రభుత్వం దుష్పరిపాలనకు వ్యతిరేకంగా కలిసి వచ్చే లౌకిక శక్తులతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 21న మోడీ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కోరమీ రాజ్ కుమార్,ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు,రాష్ట్ర సమితి సభ్యులు బి అజయ్, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్,ఎస్.కె భాష్మియా,

నల్లు సుధాకర్ రెడ్డి,కట్టెబోయిన శ్రీనివాస్,ఎన్ అశోక్ స్టాలిన్,తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్.. రోడ్డుపై వృధాగా పోతున్న నీరు



బెల్లంపల్లి ఎప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) మిషన్ భగీరథ పైప్ లైన్ కు బొక్క పడింది. పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహర్తించడంతో మిషన్ భగీరథ తాగునీరు వృధాగా పోతున్న సంఘటన తాండూరు మండలం వేణునగర్( బోయపల్లి బోర్డ్ )లో వెలుగు చూసింది. ఇక్కడి నుండి కాసిపేట ద్వారాకపూర్, చంద్రపల్లి గ్రామాలకు తాగునీటిని అందించేందుకు ప్రత్యేక పైప్ లైన్ ఏర్పాటు చేశారు. అయితే ఈ పైపులైనుకు బొక్క ఏర్పడి 15 రోజులు గడుస్తుంది. ప్రతిరోజు స్వచ్ఛమైన మిషన్ భగీరథ తాగునీరు నాలుగు వరుసుల రోడ్డుపై వరదలా ప్రవహిస్తున్నా ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల ఆయా గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పైప్ లైన్ కు పడిన రంధ్రం గుండా మురికి నీరు పైపులోకి వెళుతుందని ఈ కలుషితమైన నీటిని తాగడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు సైతం అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి బొక్క పడిన మిషన్ భగీరథ మెయిన్ లైన్ పైపుకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందేలా చర్యలు చేపట్టాలని పలు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# జ్ఞాపకాల జడిలో.. అపూర్వ విద్యార్థులు

- సామాజిక మాధ్యమంలో ప్రత్యక్ష ప్రసారం

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి)




డోర్నకల్ ఏప్రిల్13(వుదయం ప్రతినిధి): రెండు దశాబ్దాల క్రితం విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యాలయం బాటపట్టారు అపూర్వ విద్యార్థులు.దశాబ్ద కాలం క్రితం మూతబడిన రైల్వే పాఠశాలను శుభ్రపరిచి వేడుక జరుపుకున్నారు.2004-2005 విద్యార్థులు విద్యాలయంలో కలియదిరిగి బాల్యంలో తమ మధుర స్మృతులను జ్ఞాప్తికి తెచ్చుకొని మురిసిపోయారు.సామాజిక మాధ్యమాల్లో ప్రత్యక్ష ప్రసారం జరిపారు.దట్టమైన చెట్లతో నిండిన పాఠశాలకు పూర్వ వైభవం తెచ్చిన విద్యార్థులు ఠాకూర్ సంతోషి సింగ్,ఏపూరి నిరంజన్,షమీర్ పాషా, ఇమ్రాన్ ఖాన్,వంశీ,హర్షద్ అహ్మద్,శ్రావణి,శాలిని,అర్చనలకు అభినందనలు తెలిపారు.అనంతరం గురువులను గౌరవించుకున్నారు. ఉపాధ్యాయులు కృష్ణమూర్తి,సోమ్లా నాయక్,నారాయణమూర్తి,శోభ,హరి దర్శన్,నాయుడు,డేవిడ్ రాజ్,పూర్వ విద్యార్థులు తదితరులున్నారు.

# ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం

## రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి)ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.ఆదివారం కాటారం మండల పరిధిలోని ధన్వాడ సబ్ స్టేషన్ లో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన అదనపు 33/11కెవి ఉప విద్యుత్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కాటారంలోని శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలవమాల వేసి నివాళు లర్పించారు.కాటారం గ్రామ పంచాయతి కార్యాలయంలో 50 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతి భవనం, కాటారం మండలానికి సంబంధించిన కోటి రూపాయలతో నిర్మించనున్న స్పోర్ట్స్ స్టేడియం కాంప్లెక్స్ నిర్మాణం (వాలీబాల్ కోర్టు, బాస్కెట్ బాల్ కోచ్, బ్యాడ్మింటన్ కోర్టు,ఓపెన్ జిమ్, క్రికెట్ నెట్) శంకుస్థాపన, 14 లక్షలతో కాటారంలో చిల్డ్రన్స్ పార్క్, 2 కోట్లతో పిడబ్ల్యు రోడ్డు దామరకుంట నుండి మానేరు వరకు బీటీ రోడ్ వరకు, 3 కోట్లతో ఒడిపిలవంచ నుండి గూడూరు జెడ్పీ రోడ్డు వరకు బీటీ రోడ్డు, 3 కోట్ల,95 లక్షలతో పిడబ్ల్యు రోడ్డు నుండి ధన్వాడ బూడిద పల్లి వరకు బీటీ రోడ్డు, 2 కోట్లతో గుండ్రాతిపల్లి నుండి ఊట్లపల్లి పోచమ్మ దేవాలయం వరకు బీటీ రోడ్డు, కోటి 90 లక్షల రూపాయలతో కాటారం మండలంలోని గ్రామాలలో అంతర్గత సిసి రోడ్డు మరియు సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు మరియు 2005 మహిళా సంఘాలకు 3,12,64,235 రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి శంకుస్థాపనలు, పంపిణీ చేశారు. అంతకుముందు కాటారం, మహాముత్తారం, మలహర్ రావు, మహాదేవ్ పూర్ మండలాలకు వైకుంఠ రధాలకు అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి ప్రారంభోత్సవం చేసి నాలుగు మండలాలకు అందచేశారు కోటక్ మహీంద్రా బ్యాంక్ సిఎస్ ఆర్ నిదులు 20 లక్షలతో అందించిన అంబులెన్స్ పలిమెల మండలానికి మంత్రి మీదుగా ప్రారంభోత్సవం చేసి అందచేశారు.మాజీ సభాపతి శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు, అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని బిఎల్ఎం గార్డెన్స్ లో మంత్రి కంటి అద్దాలను పేషెంట్లకు అందచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కాటారం, మహాదేవపూర్, మహ ముత్తారం, మలహర్ రావు, పలిమెల మండల కు సంబంధించి 243 మంది లబ్ధిదారులకు కోటి 90 లక్షల విలువ వేసి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ధన్వాడ పాఠశాలలో 100 డేస్క్ బెంచ్ లను కాటారం



మండలానికి సంబంధించిన 8 పాఠశాలలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రజలు చాలా సార్లు తన దృష్టికి తెచ్చారని అవన్నీ నేడు నెరవేర్చే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు.పిల్లలను బాగా చదివించాలని ఆ క్రమంలో అన్ని హంగులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు సబ్సిడీ ఇస్తున్నామని దరఖాస్తు చేసుకోవాలని పథకం వివరాలను వివరించారు. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నదని, మిగిలిన వాటా బ్యాంకు లేదా లబ్ధిదారులు చెల్లించాలని సూచించారు. పథకాన్ని నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని సూచించారు. మీరు మరో 10 మందికి ఉపాధి కల్పించాలని తెలిపారు. మే 15 నుండి 26వ తేది వరకు జరుగనున్న సరస్వతి పుష్కర పనులను 35 కోట్ల తో చేపట్టినట్లు తెలిపారు. టెంట్ సిటి ఏర్పాటు ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు. తన తండ్రి శ్రీపాదరావు రావు ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని ఈ క్రమంలో మరింత.ఎం ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్ పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, ఎంపీడీవో బాబు, తహసిల్దార్ నాగరాజు, ఎంపిఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి మున్సిపాలిటీ పారిశుధ్య నిర్వహణలో భేష్

## -నిరంతరం పారిశుధ్య నిర్వహణ లో శానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్







మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్

ధర్మపురి ఏప్రిల్ 13(వుదయం విలేఖరి): ప్రాచీన చారిత్రాత్మక,ఆధ్యాత్మిక క్షేత్రం ధర్మపురి ,మున్సిపాలిటీ గా రూపాంతరం చెందడం ఆధ్యాత్మిక క్షేత్రం కావటం,గోదావరీ నది తీరం కలిగి ఉండడం దూర ప్రాంతాల నుండి ప్రజలు రాకపోకలు కొనసాగి స్తారు.పట్టణంలో నిరంతరం రద్దీ ఉండడంతో పారిశుధ్య నిర్వహణ కత్తి మీద సామే..

మున్సిపా లిటీలో పారిశు ధ్య నిర్వహణలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమైనా మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ ఆదేశాలతో వారితో నిరంతరం పనిచేపిస్తూ పారిశుధ్య నిర్వహ ణలో కీ రోల్ పోషిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు శానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్. పట్టణంలో నిరంతరం డ్రైనేజీ, పరిసరాల పరిశుభ్రత ఉండేలా నిర్ణయాలు తీసుకుంటూ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచడంతో పాటు,పుర ప్రజలకు అందుబాటులో ఉంటూ శానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ ముఖ్య పాత్ర పోషిస్తూ పట్టణ ప్రజలు మన్ననలు పొందుతున్నారు.

# గురువులను సన్మానించి పూల బొకే అందించిన పూర్వ విద్యార్థులు.



ఖానాపురం ఏప్రిల్ 13 వుదయం ప్రతినిధి.

మండలంలోని బుధరావుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అప్పటి గురువులు సోమయ్య, బెంజిమెన్ సార్లను శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకే అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి పూర్వ విద్యార్థులు మల్యాల మధుకర్ రావు, మాందారం సాంబయ్య, నందమూరి కోటి, ఎస్కే లతీఫ్, మిట్ట కంటి సమ్మయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుమార్తె వివాహానికి హాజరైన మిత్ర బృందం.





ఖానాపురం ఏప్రిల్ 13 వుదయం ప్రతినిధి.

మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన మిత్రుడు పెత్తల సోమయ్యరజిత దంపతుల కుమార్తె వివాహానికి పెండ్లి కుమార్తె తండ్రి మిత్ర బృందం మల్యాల మధుకర్ రావు, మాందారం సాంబయ్య, నందమూరి కోటి, ఎస్కే లతీఫ్, మిట్ట కంటి సమ్మయ్య, ఐలయ్యలు హాజరై నూతన వధూవరులు సుస్మితభరత్ లపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి .



పరకాల మార్చి 13 (వుదయం ప్రతినిధి): గ్రేటర్ వరంగల్ 16 వ డివిజన్ పరిధిలోని గరీబ్ నగర్ నుండి కీర్తి నగర్ వరకు డివిజన్ అధ్యక్షులు దుపాకి సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరము రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అవమానించిందని, రాజ్యాంగ పరిరక్షనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు.మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోవాలనీ పోరాటం చేయాల్సిన పరిస్థితి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని అన్నారు.ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరించాలన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.కుల మతాలను రెచ్చగొడుతూ బిజెపి ప్రభుత్వం వబ్బం గడుపుతుందని అన్నారు.దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మరియు భారత రాజ్యాంగం పై బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.

# బీజేపీ " గావ్ చలో - బస్తీ చలో" కార్యక్రమం లో పాల్గొన్న పొంగులేటి సుధాకర్ రెడ్డి



సత్తుపల్లి ఏప్రిల్ 13 (వు దయం ప్రతినిధి)కల్లూరు మండల పరిధిలోని పెరువంచవ గ్రామంలో కల్లూరు మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు గావ్ చలో - బస్తీ చలో కార్యక్రమంలో?భాగంగా, బీజేపీ జాతీయ సహ ఇంచార్జ్ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి (తమిళనాడు మరియు కర్ణాటక), మాజీ ఎమ్మెల్సీ, పెరువంచవ గ్రామం లో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తాము విద్యనభ్యసించిన ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థులతో ముచ్చటించారు, స్కూల్ లో మౌలిక వసతులు నిమిత్తం 100116 రూ విరాళంగా ఇచ్చారు. అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు .

గ్రామంలోని రేషన్ దుకాణాన్ని సందర్శించి మోదీ ఫోటో తప్పనిసరిగా ప్రదర్శించాలంటూ సూచించారు. అదే విధంగా డాక్టర్ గొంగూర వెంకటేశ్వరరావు సహకంతో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని సందర్శించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ముచ్చటించారు. పార్టీ సీనియర్ మరియు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ.వి. రమేష్, సన్నే ఉదయ్ ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, నియోజకవర్గ కన్వీనర్ వీరం రాజు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, వడిగల మధుసూదన్ రావు, మట్టా ప్రసాద్, రామారావు, చల్లా నాగులు, బానోత్ విజయ్, బొర్రా నరసింహారావు, పాలకొల్లు శ్రీనివాస్,ప్రభాకర్ రెడ్డి, వినయ్, అనిల్, నాని, జాల అప్పారావు , శివ, పుల్లారావు , కృష్ణయ్య , నరేష్, రఘునాద్ రెడ్డి, కృష్ణారావు, కృష్ణమోహన్ ,శ్రీనివాస్, వేంసూర్ బిజెపి మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంతో చేలగటం ఆడుతున్న బి సి బి...

## బిజెపి మల్కాజిగిరి కౌన్సిల్ సభ్యులు వెంకట సుబ్బారావు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి కాలుష్య పరిశ్రమల పై చర్యలు తీసుకోవాలి.




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13,(వుదయం ప్రతినిధి),పిసిబి అధికారులు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయుటంలో విఫలమైనందున అందుకు నిరసనగా

ఎన్ఎంసి 1వ డివిజన్ హరితహారం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బిజెపి మల్కాజ్గిరి కౌన్సిల్ సభ్యులు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో బాచుపల్లి, మల్లంపేట్, బొల్లారం కూడలిలో ప్రజలు ర్యాలీతో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొల్లారం, కాజిపల్లి, బొంతపల్లి, పాస మైలారం మొదలగు పారిశ్రామిక వాడలలోని రసాయనిక పరిశ్రమల నుంచి నిబంధనలకు విరుద్ధంగా వెదజల్లుతున్న కాలుష్యం వల్ల నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్,

దుండిగల్ మున్సిపాలిటీ, బొల్లారం మున్సిపాలిటీలలో నివసిస్తున్న ప్రజల ఆరోగ్యం ప్రమాణాలు రోజురోజుకీ క్షీణిస్తున్నయని పిసిబి అధికారులు పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని మార్చి 9న ర్యాలీలు నిర్వహించడం జరిగిందని తదుపరి మార్చి 15న పిసిబి అధికారులకు ప్రజల సంతకాలతో మెమోరాండం ఇవ్వడం జరిగిందని దానికి పిసిబి అధికారులు ఇచ్చిన వాగ్దానాలు 1. 24%ఇ%7 పెట్రోలింగ్ ద్వారా గస్తీ నిర్వహిస్తామని బాధ్యులను పట్టుకొని శిక్షిస్తామని, 2. తనిఖీలో దొరికిన పరిశ్రమల మీద కఠిన చర్యలు తీసుకుంటామని, 3. నిబంధనలకు విరుద్ధంగా కాలుష్యం వెదజల్లుతున్న ఫ్యాక్టరీల జాబితాను విడుదల చేస్తామని, 4.వాటిని ఇక్కడ నుండి తరలించడానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ఇచ్చిన వాగ్దానాల అమలుపరచాలని లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ లీఫ్, ప్రణీత్ జేమ్స్, భావన జి ఎల్ సి, పీవీఆర్, హైరిసే మీడోస్, క్రాంతి నగర్ కాలనీ, హరితవనం కాలనీ, కె ఆర్ సి ఆర్ కాలనీ శ్రీహవ్స్ కాలనీ, రేణుక ఎల్లమ్మ కాలనీ నందనవనం కాలనీ, ప్రనీత్ జనిత్, ప్రణీత్ ప్రణవ్ యాంటీలియా, ప్రణీత్ ఎంక్లేవ్, ప్రణీత్ టౌన్ స్క్వేర్, బ్లాక్ డైమండ్ కాలనీల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# నిజాంపేట్ లో జై బాపు.. జై భీమ్..జై సంవిధాన్...




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పెద్ద ఎత్తున జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ అనే నినాదంతోనిర్వహిస్తున్న పాదయాత్ర లో ముఖ్యఅతిథిగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి గ్రంథాలయ చైర్మన్ బొంగు నూరి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరచడం అంటే యావత్ దేశ ప్రజలను అవమానపరిచినట్లే అన్నారు. బిజెపి పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. బిజెపి అసమర్థ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో బస్తి నుండి బజారు వరకు జై బాపు.. జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. డివిజన్ స్థాయి, మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఎన్ జ్యోతి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ఏలూరి సత్య (నాని), లింగాల గంగాధర్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, కృష్ణమరాజు, వీరబాబు, నారాయణరెడ్డి, జక్కా మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున్, దాసరి మహేష్ కుమార్, అంజాద్, పంగా శ్రీనివాసరావు, ఫణి, శ్రీనివాస్ రాజు (మీసాల రాజు), ప్రేమ్ కుమార్, కోటేశ్వరి, మౌలేశ్వరరావు, సత్తిరెడ్డి, సరళ లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, గౌస్, పితాని శ్రీనివాసరావు, బాలకృష్ణ, శ్రీనివాస్ (ఆటో),కిషోర్, అమూర్తయ్య, అంజత్, రామకృష్ణ, ఈశ్వర్, శ్రీను, రాజు, దుర్గారావు, సురేష్, నాగభూషణం, సురేందర్ బాబు, రామానాయుడు,

నాగన్న, ఆంజనేయులు, కనకరాజు, వీరేష్, లోకేష్, రాముడు, దామోదర్, రాజు, రమేష్, శివ, శ్రీనివాస్, సునీల్, రాంబాబు, బుజ్జి,సరితా రెడ్డి, రాణి, మార్తమ్మ, సత్యవతి, నవ్య, పార్వతమ్మ, ఎం సత్యవతి, ఎన్ సత్యవతి, ఉష, ధనలక్ష్మి, వరలక్ష్మి, సునీత, పుష్ప, లక్ష్మి, నాగమణి, చిన్ని, వీరబాబు, రఘు, బక్క హరి, మొరంపొడి శ్రీనివాస్,తలారి సాయి, బాలాజీ, శ్రీరామ్ రెడ్డి, సురేష్ యాదవ్,మల్లికార్జున్, ప్రవీణ్ (లడ్డు), డింపుల్, మేకల క్రాంతి, మహిపాల్, ఏ సురేష్, నర్సింగ్ రావు, దినేష్, గిరీష్, రాజు యాదవ్,నారాయణరెడ్డి, హరీష్, విజయ్, ప్రశాంత్ రెడ్డి, గూడూరు మురళి, మేడా శ్రీనివాసరావు, అల్లాడి మహేష్, గిరిజా కుమారి, యశోద, శ్రీదేవి, కరుణ, సునీత, నగీన, లక్ష్మి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చకాయపై అంబేద్కర్ చిత్రాన్ని చెక్కిన సూక్ష్మ కళాకారుడు




కోదాడ టౌన్ ఏప్రిల్ 13(వుదయం) కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు తమలపాకుల సైదులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పుచ్చకాయపై అంబేద్కర్ చిత్రాన్ని చెక్కి అంబేద్కర్ పై ఆయనకున్న అభిమానాన్ని చాటుకున్నాడు. సూక్ష్మ కళ లో రాణిస్తూ ఎన్నో రికార్డులను కయసం చేసుకున్నాడు తమలపాకుల సైదులు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అనుబంధ గ్రామైన ఏకిన్ పూర్ లో నిర్వహిస్తున్న శ్రీమల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో ఆదివారం పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి లక్ష్మణ్ మురళి శంకర్ రెడ్డి వెంకట్ భాస్కర్ విడిసి సభ్యులు ఆయా కుల సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలి

క్లాస్ మెంట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాసా రాఘవేందర్



కల్వకుర్తి ఏప్రిల్ 13(వుదయం ప్రతినిధి) క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాస రాఘవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్ లు అన్నారు. ఆదివారం కల్వకుర్తిలో కల్వకుర్తి డివిజన్ క్లాస్మేట్ క్లబ్ కోశాధికారిగా గుబ్బ కిషన్ ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకోవాలని ఆసక్తి ఉన్న ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి క్లాస్మేట్ క్లబ్ చేయూతనందిస్తూ వారి ఉన్నత విద్య కోసం కృషి చేస్తుందన్నారు. ఈనెల 23న ప్రపంచ పుస్తక దినోత్సవం ను వివిధ పాఠశాలలో నిర్వహించాలని వాసా రాఘవేందర్, కల్మిచర్ల రమేష్ లు సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా అధ్యక్షుడు కేబి ప్రసాద్ జిల్లా హెల్త్ కమిటీ చైర్మన్ శ్రీధర్ జిల్లా కార్యదర్శి శోభన్ బాబు, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గావ్ చలో- బస్తీ చలో కార్యక్రమం...



జగిత్యాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) గావ్ చలో- బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక పాత బస్టాండ్ చౌరస్తా వద్ద నుండి తాసిల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి చౌరస్తా వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేములవాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే కంటెస్టెంట్ డాక్టర్ చిన్నమనేని వికాస్ రావు తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు అంబేద్కర్ వారోత్సవాల జిల్లా కన్వీనర్ ఓరుగంటి చంద్రశేఖర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు నలువాల తిరుపతి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా పదాధికారులు మండల పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




ఊరుకొండ ఏప్రిల్13వుదయం (ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా. ఊరుకొండ మండల్. ఉరుకొండ పేట ఉన్నత పాఠశాలలో 2006-2007 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతోపాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బయో సైన్స్ సుధాకర్. ఇంగ్లీష్ బాలు. పిటి యాదయ్య. హిందీ పండిత్ అక్తార్. లలిత మేడం. సోషల్ స్టడీస్, సంపత్. సుజాత. మ్యాథమెటిక్స్ చంద్రమౌళి. తెలుగు పండిత్ చంద్రారెడ్డి. పూర్వ విద్యార్థులు శాలువాలు పూలమాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఇబ్రహీం, జంగయ్య. మోహిత్. గిరి. ఆంజనేయులు. శంకర్. షకీల్. రమేష్ మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం సంక్షేమ పథకం పేదలకు వరం

తూముకుంట నర్సారెడ్డి
మాజీ ఎంఎల్ఏ డీసీసీ అధ్యక్షులు సిద్దిపేట



కుకునూర్ పల్లి ఏప్రిల్ 12/వుదయం:కుకునూరు పల్లి మండల కేంద్రంలో మల్కి రేణుక ఇంట్లో ఈ రోజు మధ్యాహ్నం భోజనం చేశారు నర్సారెడ్డి మాట్లాడుతూ పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్పటికీ అండగా ఉంటదని పేదల పక్షాన ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఈ సన్నబియ్యం పథకం కుడా ఒక ముఖ్యమంత్రి ఒక కలెక్టర్ ఇంట్లో పిల్లలు ఎటువంటి బియ్యంతో అన్నం తింటున్నారో పేదల కుటుంబం పిల్లలు కూడా అలాంటి అన్నమే తినాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో వెనుకబడిన కుటుంబాలకు ఆర్థికంగా ముందు తీసుకెళ్లానన్నది రేవంత్ రెడ్డి గారి ఆలోచన అని నర్సారెడ్డి అన్నారు మల్కి రేణుక మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి సన్నబియ్యంతో ఈరోజు వంట చేసి గజ్వేల్ నియెాజకవర్గం ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి గారిని భోజనానికి ఆహ్వానించాలని నా కోరిక మేరకు నర్సారెడ్డి గారు మా ఇంటికి వచ్చి భోజనం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మాలాంటి కుటుంబాలకు ఇలాంటి ప్రభుత్వం పది కాలాలపాటు చల్లగా ఉండాలని తెలిపారు మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కందూరి అయిలయ్య రెడ్డమైన రవి

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కుకునూర్ పల్లి ఏప్రిల్ /వుదయం:
కుకునూరు పల్లి మండల కేంద్రంలో ఈరోజు హనుమాన్ విజయోత్సవం పురస్కరించుకొని హైందవ సోదరులు ఆధ్వర్యంలో నుండి గ్రామ పూరవీధుల గుండా మెయిన్ రోడ్డు పై నుండిపోలీస్ స్టేషన్ హనుమాన్ దేవాలయం నుండి మళ్లీ రామాలయం వరకు 100 మోటార్ సైకిల్ తో అంగరంగ వైభవంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు నందమూరి కిషోర్ పంతులుగారు మంద రాజు శ్రీశైలం కొంతం రాజు నాగులపల్లి కరుణాకర్ ఎల్లేష్ న్యాలపోగుల రాజ్ కుమార్ గణేష్ యటా నవీన్ రాజు చిన్న రాజు గాని మధు శ్రీశైలం బొగ్గుల నరేష్ ముత్యాల యల్లం ఇండ్ల శ్రీకాంత్ కర్ణాకర్ శివకుమార్ బొగ్గుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నిజాంపేట్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఆరంభం...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13,(వుదయం ప్రతినిధి),భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఏప్రిల్ 13 నుండి 25 తేదీ వరకు వివిధ కార్యక్రమాలను చేపట్టడంతో అందులో భాగంగా నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో భాజపా రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని నిజాంపేటలోని అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో శుద్ధిచేసి ప్రమిదలతో దీపాలను వెలిగించి పూలమాలను వేసారు. ఈ సందర్భంగా కొల్లి మాధవి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాలరాశి దేశంలో ఎమర్జెన్సీ విధించడమే కాకుండా వివిధ సందర్భాలలో రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించిన కాంగ్రెస్ ఇప్పుడు రాజ్యాంగాన్ని కాపాడుతున్నామని చెప్పడం విడ్డూరమని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, సీనియర్ నాయకురాలు శిల్పారెడ్డి, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, సుమన్ రావు, రచ్చ చక్రధర్, శ్రీనివాస్ గుప్తా, సచిన్, ప్రసాద్ కూన, వెంకటేష్ ముదిరాజ్, ఉదయ్, సాయికిరణ్, సంతోష్ కుమార్, రఘు, సురేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల ఏప్రిల్ 13 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం ద్వారా అత్యధిక నిధులు కేటాయించాలని కోరిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర కౌన్సిలర్లు జగిత్యాల నియోజకవర్గ సర్పంచులు ఎంపీటీసీలు మండల నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ జీవితంలో ముఖ్య ఘట్టాలు

భారత రాజ్యాంగ నిర్మాత, విద్యాధికుడు, తత్వవేత్త, సంపాదకుడు, విప్లవకారుడు, దార్శనికుడు, చరిత్రకారుడు, ప్రాసంగికుడు, రచయిత, దళిత జన బాంధవుడు, అర్ధ శాస్త్రజ్ఞుడు, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ అమాత్యులు, న్యాయవాది, బౌద్ధ ధర్మ పునరుద్ధారకుడు, భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి... 1891 ఏప్రిల్ 14న నాటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరం ఐన మహోమ్ ఊరిలో రాంజీ మలోజి సాక్పాల్, భీమాబాయి దంపతులకు 14వ, చివరి సంతానంగా జన్మించిన భీమ్ రావు, క్రమశిక్షణతో పెరిగి ప్రతిదినం రామాయణ, భారత, తుకారాం, మోరోపంత్ ల గీతాలు గానం చేసేవారు. ఆధునిక మహారాష్ట్రలో రత్నగిరి జిల్లాలో అంబావడే పట్టణంలో ఆయన కుటుంబం జీవించినందున, మరాఠీ నేపథ్యాన్ని కలిగి ఉన్నారు. వారి కుటుంబం శాకాహారం తీసుకునేది. మొహర్లు అస్పృశ్యులుగా, పరిగణింప బడిన కాలంలో, బాల్యం నుండి అంటరాని తనాన్ని ఎదుర్కొని, ఎన్నో అవమానాలకు గురైనారు. 1996లో ప్రాథమిక విద్య, ఏలిఫిస్టన్ హైస్కూల్ లో 1907లో ఎస్ ఎస్ ఎల్ సీ పూర్తి చేశారు. 1908లో 16వ ఏటనే రమా బాయ్ తో వివాహం జరిగింది. బరోడా మహారాజు షాయాజీ గాయేక్వాడ్ ద్వారా 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో ఏలిఫిస్టన్ కళాశాలలో బిఏ ఉత్తీర్ణులు అయినారు. 1913లో రాజుగారి ఆర్థిక సాయంతో కొలంబియా యూనివర్సిటీలో చేరారు. 1915 - 16 లో ఎం. ఏ, పీహెచ్ డీ సాధించారు. 17 లో తిరిగి వచ్చి మహారాజు మిలిటరీ కార్యదర్శిగా పనిచేశారు. కొల్హాపూర్ మహా రాజు సాహు మహారాజ్ సహాయంతో, "మూక్ నాయక్" పక్ష పత్రికకు సంపాదకత్వం వహించారు. సాహూ మహరాజ్ సాయంతో 1920లో విదేశీ చదువులకు పయనమయ్యారు. 22 లో బారిస్టర్ ఎట్ లాకు ఆహ్వానం అందింది. 27మార్చి 20న మహద్ చెరువు నీరు స్వీకరించి పోరాటం జరిపారు. 27లో "బహిష్కృత భారతి"" మరాఠీ పక్ష పత్రిక ప్రారంభించారు. 27 డిసెంబర్ 25న "మనుస్మృతి"ని దహనం చేశారు. 1930లో నాగపూర్ ప్రసిద్ధ ఉపన్యాసం గావించారు. 30 నవంబర్ 12న మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. 2వ సమావేశంలో దళితులకు ప్రత్యేక నియోజకవర్గాల కేటాయింపు విషయంలో మహాత్మా గాంధీతో తీవ్రంగా విభేదించారు. 32 లో రాంసే మెక్ డొనాల్డ్" కమ్యునల్ అవార్డు" ప్రకటన ద్వారా ప్రత్యేక నియోకవర్గాల ప్రతిపాదన జరిగింది. పూనా ఒప్పందం ద్వారా కమ్యునల్ అవార్డు కన్నా ఎక్కువ స్థానాలు వుమ్మడి నియోజక వర్గాలలో ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. 35 మార్చి 24న రమాబాయ్ మరణించింది. 36లో " కుల నిర్మూలన" గ్రంథాన్ని రచించారు. 42 జూలై 18న షెడ్యూలు కులాల ఫెడరేషన్ ను స్థాపించారు. 42 నుండి 46 వరకు వైస్రాయి క్యాబినెట్ లో "కార్మిక మంత్రి"గా పని చేశారు. 47 ఆగస్టు 3న "న్యాయశాఖ మంత్రి"గా బాధ్యతలు స్వీకరించారు. ఆగస్టు 19న "రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్" గా నియమితులైనారు. 48 ఏప్రిల్ 15న తమ 55వ ఏట బ్రాహ్మణ కుటుంబానికి చెందిన శారదా కబీర్ ను ద్వితీయ వివాహ మాడారు. 50 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదం పొందింది. 51 లో న్యాయ శాఖ మంత్రి పదవికి



రాజీనామా చేశారు. 52 లో ముంబాయి శాసన సభ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 56 అక్టోబర్ 14న నాగపూర్ లో "బౌద్ధ మతం" స్వీకరించారు. డిసెంబర్ 6న ఢిల్లీలో పరమ పదించారు. అంబేద్కర్ మరాఠీ, హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ, పాళీ, సంస్కృతం, బెంగాలీ, పర్షియన్, ఫ్రెంచ్, జర్మన్ తదితర భాషలలో ప్రావీణ్యత సాధించడమే కాక పాళీ - ఇంగ్లీష్ నిఘంటువు కూడా రాశారు. ఆయనను ఒక వ్యక్తిగా కాక, శక్తిగా, మహోద్యమంగా, విద్యావేత్తగా, సాంఘిక సంస్కర్తగా, స్వతంత్ర ప్రతిభకు చిరునామాగా, సాహిత్య వ్యాప్తికి నిరంతర కృషి సల్పి, మానవత్వాన్ని, సకల జన సంక్షేమాన్ని కోరిన భారత రత్నంగా, ప్రతి భారతీయుడు పూర్తిగా స్ఫూర్తిని తీసుకోవాల్సి ఉంది...

## బాలల వికాసం కోసం జీవితాన్ని అంకితం చేసిన న్యాయపతి రాఘవరావు

బాల బాలికలు రారండోయ్... బాలల ప్రోగ్రాం విన రారండోయ్... అంటూ ప్రారంభమై, పాటతో మొదలై... 'పోదామా ఇక పోదామా ఇళ్లకు... మన ఇళ్లకు...అనే ముగింపుతో వినిపించే రేడియోలో ప్రసారమయ్యే బాలానందం కార్యక్రమం కోసం పిల్లలే కాదు... పెద్దలు సైతం ఉత్సాహం తో ఎదిరి చూసిన పాత జ్ఞాపకాలు అయిదు పదుల వయసు దాటిన వారికి చేటుగి పోనివి. రేడియో అన్నయ్యగా న్యాయ పతి రాఘవరావు, రేడియో అక్కయ్యగా ఆయన సతీమణి కామేశ్వరి కలిసి ఆకాశవాణి ద్వారా నిర్వహించిన పిల్లల కార్యక్రమాలు మరిచి పోలేనివి. న్యాయపతి రాఘవరావు పేరు నేటి తరానికి తెలియక పోవచ్చు. అయితే రేడియో ప్రధాన మనో రంజన సాధనంగా ఉన్న పాతకాలపు రోజుల్లో రేడియో అన్నయ్యగా ఆయన సుపరిచితులు. పిల్లలే సర్వస్వంగా ఎంచి, పిల్లల కోసం అయన ఒక్కరే కాక, సహధర్మచారిణి అయిన కామేశ్వరితో కలిసి ఎన్నో పిల్లల కార్యక్రమాలను నిర్వహించారు. బాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళా కోవిదుడు, రచయిత. నాటి రేడియో శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించు కున్నారు. న్యాయపతి రాఘవరావు (ఏప్రిల్ 13, 1905 - ఫిబ్రవరి 24, 1984) రేడియో అన్నయ్యగా ప్రసిద్ధుడు, ఆంధ్ర బాలానంద సంఘం సంస్థాపకుడు, బాలసాహిత్యవేత్త, బాలబాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళాకోవిదుడు, రచయిత. పిల్లల కోసం ఎవరూ, ఏ సంస్థా , ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు రాఘవ రావు. 1905వ సంవత్సరం ఏప్రిల్ 13 న ఒరిస్సాలోని బరంపురం లో అయన జన్మించారు.

తండ్రి న్యాయపతి రామానుజస్వామి ప్రముఖ న్యాయవాది. పాఠశాల చదువు అనంతరం విజయనగరం లోని మహారాజ కళాశాల లో డిగ్రీ పూర్తి చేసారు. 1934 లో కామేశ్వరితో పెళ్ళయింది. "రేడియో అక్కయ్య"గా పేరుగాంచిన న్యాయపతి కామేశ్వరి ఆమే. రాఘవరావుకు బాల్యం నుంచి పిల్లలంటే ప్రాణం. వారికి కథలు చెప్పటమన్నా, నటించి చూపటమన్నా మహా ఇష్టం. పాఠశాలలో వక్తృత్వ పోటీల్లో కథలు చెప్పే పోటీల్లో ప్రథమ బహుమతులన్నీ ఆయనకే సొంతం, సొత్తు అయ్యేవి.

డిగ్రీ అయ్యాక, మద్రాసు లో "ది హిందూ" పత్రికలో విలేఖరిగా జీవితం ప్రారంభించి, పది సంవత్సరాల తరువాత, దానికి రాజీనామా చేసి , ఆకాశవాణి లో కాంట్రాక్టు పద్ధతిపై చేరాడు. ఆ రోజుల్లో బీ.బీ.సీ లోని పిల్ల కార్యక్రామాల తరహాలో మన దేశంలో కూడ రేడియో చిన్న పిల్లల కొరకు రేడియో ప్రసారలను చేపట్టాలని అప్పటి ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఒక నిర్ణయం తీసుకుంది. మద్రాసు రేడియోలో పిల్లల కార్య క్రమాలను దుర్గాబాయి దేశముఖ్ నిర్వహించే వారు. 1933 లో రాఘవ రావు, కామేశ్వరి జంటకు ఆ అవకాశం వరించింది. అక్కడ చేరిన తరువాత చిన్నపిల్లల కార్యక్రమాలను ప్రతి వారం నిర్వహించే పద్ధతిని ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తూ క్రమంగా రాఘవరావు "రేడియో అన్నయ్య" గా పేరొందారు. ప్రతి ఆదివారం "ఆటవిడుపు" అనే కార్యక్రమం ప్రారంభించి, తెలుగు బాల బాలికలను... రారండోయ్ రారండోయ్........ పిల్లల్లారా రారండోయ్ అంటూ పిలుపు నిచ్చారు. ఆయనకు చేదోడు వాదోడుగా ఆయన శ్రీమతి న్యాయపతి కామేశ్వరి అండగా నిలిచి ఆ కార్యక్రమాలను విజయవంతం చేసి "రేడియో అక్కయ్య" గా పేరొందారు. రేడియోలో పనిని వారు ఉద్యోగంగా కాకుండా ఒక ఉద్యమంగా భావించారు. ఆటవిడుపు కార్యక్రమానికి శ్రోతల సంఖ్య విపరీతంగా పెరిగి పోయింది. దాంతోపాటే ఆ

కార్యక్రమంలో పాల్గొనే పిల్లల సంఖ్యకూడా ఎక్కువ కావటంతో పది సంవత్సరాల లోపు పిల్లలకు శనివారం బాలానందం అనీ, పది సంవత్సరాలు పైబడిన వారికి ఇతర కార్యక్రమం పెట్టి బాలబాలికల సృజనాత్మక శక్తిని పెంపొందించే ప్రయత్నంలో రేడియో అన్నయ్య ఎంతో కృషి చేశారు. వారిని ఒడిలో కూర్చో పెట్టుకుని లాలించి, ముద్దాడి, ముద్దు ముద్దు పాటలు పాడిస్తూ, వారి పాట కనుగుణంగా నోటితో రకరకాల ధ్వనులను చేస్తూ మధ్య మధ్యలో అగ్గిపెట్టితో చిత్రవిచిత్ర ధ్వనులు చేస్తూ ఆ కార్యక్రమం వింటున్న వారికి గిలిగింతలు పెట్టే వారు. వాస్తవానికి ఆ కార్యక్రమం కోసం పిల్లలకన్నా పెద్దలే ఆతృతగా వేచి చూసేవారన్నది వాస్తవం.

# కృష్ణా ట్రిబ్యునల్ విచారణ

- వరుసగా మూడు రోజుల పాటు కొనసాగనున్న విచారణ
- ఇప్పటికే రెండు సార్లు వాదనలు వినిపించిన తెలంగాణ అధికారులు

హైదరాబాద్: కృష్ణా నదీ జలాల వివాదం, నీటి కేటాయింపులపై జస్టిస్ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ (ట్రిబ్యూనల్ 2) మంగళవారం నుంచి విచారణ చేపట్టనున్నది. మరుసగా మూడు రోజుల పాటు 15, 16, 17 వ తేదీల్లో విచారణ కొనసాగనున్నది. ట్రిబ్యూనల్ ఎదుట ఇప్పటికే తెలంగాణ తరపున న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. మంగళవారం నుంచి జరిగే విచారణ సందర్భంగా తిరిగి తెలంగాణ ప్రభుత్వం తరపున న్యాయవాదులు బలమైన వాదనలు వినిపించేందుకు సన్నద్ధం అవుతున్నారు. కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో పట్టుదలతో ఉంది. ఒక్క చుక్కబొట్టును కూడా వదులుకోబోమని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. కృష్ణా నదీ జలాల విచారణ సందర్భంగా జస్టిస్ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యూనల్ ఎదుట తెలంగాణ ప్రభుత్వం తరపున ఎలాంటి అంశాలను లేవనెత్తాలనే విషయంపై న్యాయనిపుణులు, నీటిపారుదల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని కూడా నిర్వహించారు. అంతే కాకుండా సందర్భాన్ని బట్టి తాను స్వయంగా హాజరు అయ్యేందుకు ప్రయత్నిస్తానని కూడా మంత్రి వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఈసారి మూడు రోజుల పాటు జరిగే విచారణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తమ వాదనలు వినిపించనున్నది.

## ఎండల్లో షూటింగులు బిజీ బిజీ

ఈ ఎండల్లో మన తెలుగు హీరోలు షూటింగుల్లో బిజీగా గడుపుతున్నారు. ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' చిత్రం అజీజ్‌నగర్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. 'అఖండ 2' కోసం ఆర్ఎఫ్‌సీలో వేసిన సెట్‌లో షూటింగ్ చేస్తున్నారు భాను భోగవరపు సినిమా కోసం జాన్‌వాడలో షూటింగ్‌తో రవితేజ బిజీగా ఉన్నారు. సాయి ధరమ్ తేజ్ హీరోగా నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా షూటింగ్ తుక్కుగూడలో జరుగుతోంది. అలాగే తేజ సజ్జ హీరోగా రూపొందుతున్న 'మిరాయ్' మూవీ రామోజీ ఫిలిం సిటీలో షూటింగ్ జరుపుకుంటోంది. సిద్దు జొన్నలగడ్డ హీరోగా 'తెలుసు కదా' షూటింగ్ బాచుపల్లిలో జరుగుతోంది. నీరజా కోన ఈ చిత్రంతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. అఖిల్ హీరోగా మురళీ కిషోర్ తెరకెక్కిస్తున్న రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ శంకరపల్లిలో జరుగుతోంది. ఇలా పలు చిత్రాలు వివిధ ప్రాంతాలలో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నాయి.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆరె సంక్షేమ సంఘం నాయకులు..



పరకాల మార్చి 13 (ప్రుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా నడికూడ మండలం నడికూడ గ్రామం లో రైతు రక్షణ కమిటీ మండల అధ్యక్షులు వాంకే రాజు తాత వాంకే రాజేశ్వర్ రావు పరమపదించిన విషయం తెలుసుకున్న ఆరె సంక్షేమ సంఘం నాయకులు నడికూడ గ్రామం సందర్శించి రాజేశ్వర్ రావు చిత్రపటానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించడం వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగుర్ల శంకర్ రావు, వాంకే రాజన్న, రైతు రక్షణ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా నాయకులు కొల్లూరి కండెరావు, పేర్వాల లింగమూర్తి, నాగుర్ల రాజేశ్వర్ రావు, బెంబిర ఆనందరావు, నడికూడ గ్రామ అధ్యక్షులు హెండిగా వెంకటేష్, లోకటి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహాల్ రావు, దిలీప్ , తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో - బస్తీ చలో స్వచ్ఛభారత్.

## బిజెపి మండల అధ్యక్షుడు రాధారపు అశోక్.



ఖానాపురం ఏప్రిల్13ప్రుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట, ధర్మారావుపేట, మంగళవారిపేట రాగంపేట గ్రామంలోని ఆలయంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గావ్ చలో - బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆలయ పరిశిరాలను పరిశుభ్రం చేసి ఆయా గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించినట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా బిజెపి అధ్యక్షుడు గంటా రవికుమార్ ఆదేశాల మేరకు జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సలహా సూచన మేరకు గ్రామంలోని ఆలయంలో గావ్ చలో - బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలుపుతూ, గత 45 సంవత్సరాలుగా పార్టీ కోసం కార్యకర్తల త్యాగం శ్రమ సేవ భావంతో ప్రజల విశ్వాసాన్ని పార్టీ చురగొందని తెలుపుతూ, భారతదేశంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండే శక్తివంతమైన ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని పాలిస్తున్నాడని దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ప్రపంచ వేదికలపై దేశ ప్రతిష్టను ఇనుమడింప చేస్తున్నారని తెలుపుతూ, తెలంగాణ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఘనంగా కృషి చేస్తుందని తెలుపుతూ, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని ప్రారంభించి రాష్ట్ర రైతులకు ఎరువుల కొరత లేకుండా చేస్తు రాష్ట్ర రైతంగానికి అవసరమైన ఎరువులను, విత్తనాలను, యంత్రికరణ, మద్దతుధర, కిసాన్ సమ్మాన్ నిధి, పెట్టుబడి సహాయం, బీమా, రుణాలు, అందుబాటులోకి తీసుకువచ్చి వ్యవసాయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ఘనత దేశ ప్రధానిదే నాని తెలుపుతూ, గత 11 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ అభివృద్ధికి సంక్షేమానికి వెచ్చించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు, బీజేవైఎం అధ్యక్షుడు ఆకుల హేమంత్, నాయకులు లింగబతుల యాకసాయన్న, సామ మల్లారెడ్డి, నాల్లపురం పాపయ్య, బానోతు అనిల్ నాయక్, తేజవత్ లవన్ నాయక్, కలకోట సహదేవ్, అజ్మీరా రమేష్ నాయక్, నరగోని సాయి, గోంది కిరణ్, పల్నాటి రాజేష్, బెల్లం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటిష్ నియంతృత్వాన్ని మరిపిస్తున్న మోడీ పాలన

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



వరంగల్ ఏప్రిల్ 13 (ప్రుదయం ప్రతినిధి ) : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బ్రిటిషు పాలకుల పాలనను మైమరిపిస్తుందని జనరల్ దయ్యర్ తరహాలో నియంత్రత్వాన్ని ప్రదర్శిస్తుందని భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ఉద్యమాలతోనే కాపాడుకోగలమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సిసిసి) పిలుపులో భాగంగా ఎంసీపీఐ(యు) వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో జలియన్వాలాబాగ్ అమరవీరులను స్మరించుకుంటూ స్మారక స్తూప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13వ తేదీన రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ మరియు దేశ స్వాతంత్రోద్యమ కార్యకర్తలు సైఫుద్దీన్ స్విచ్లు , సత్యపాల్ అరెస్టును నిరసిస్తూ నాటి బ్రిటిష్ ఇండియా పంజాబ్ లోని అమృత్ సర్ లో జలియన్వాలాబాగ్ పార్కులో పంజాబు ప్రజల నూతన సంవత్సరం సందర్భంగా అంటే బైషాఖి ఉత్సవాల సందర్భంగా జలియన్ వాలా బాగ్ పార్క్ లో సమావేశమైన ప్రజలపై నాటి బ్రిగేడియర్ జనరల్ దయ్యర్ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీకి చెందిన గుర్కా మరియు సిక్కు పదాతి దళ రెజిమెంట్లతో ప్రజలను చుట్టుముట్టిన దయ్యర్ సైన్యం నిరాయుదులైన ప్రజలపై విచ్చలవిడిగా తమ దగ్గర ఉన్న మందు గుండు సామాగ్రి పూర్తి అయ్యేంతవరకు కాల్పులు జరిపించాడన్నారు. పార్క్ లో ఉన్న బావిలో ఆత్మరక్షణకు ప్రజలు దూకి మరియు కాల్పుల్లో వందలాది మంది ప్రజలు మరణించినట్టు దాదాపు 1200 మందికి పైగా గాయపడ్డారని వారి పోరాట స్ఫూర్తి ఎంతో చిరస్మరణీయమన్నారు. అలాంటి నియంతృత్వ పద్ధతులకు మద్దతుగా నేటి బిజెపి మోడీ పాలకులు అనుసరిస్తున్న ఫాసిస్టు పోకడలను వ్యతిరేకిస్తూ దేశభక్తియుత కార్పోరేట్ వ్యతిరేక నియంతృత్వ వ్యతిరేక ప్రజాస్వామ్య పరిరక్షణ భారత రాజ్యాంగ రక్షణకై స్వేచ్ఛ సమానత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

మత విశ్వాసాలు ఆచారాలు ప్రాంతాల పేరుతో రాజకీయాలు చేసి ప్రజల అవసరాలను విస్మరించే మోడీ ప్రభుత్వానికి తగిన విధమైన ప్రజా ఉద్యమాలతో బుద్ధి చెప్పాలని కోరారు. పాలకుల వినాశనకర విధానాల పట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర నాయకులు ఐతం నాగేష్ అప్పనపురి నర్సయ్య రాయినేని ఐలయ్య శ్రీనివాస్ నలివెల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక అధికారి సత్యనారాయణ

మంచిర్యాల జిల్లా ఏప్రిల్13ప్రుదయం ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐ బి చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరవుతారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక అధికారి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 3.30 గంటల వరకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన, గ్రామీణ కళాకారులతో చర్చ అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ %ం% కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ %ం% కామర్స్, లెజిస్లేటివ్ అఫైర్స్ శాఖామంత్రి డి. శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ & శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) లతో కలిసి హాజరవుతారని తెలిపారు.

# ఈ నెల 14న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటనకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ఏప్రిల్13ప్రుదయం ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క పర్యటనకు సంబంధించి పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఈ నెల 14న డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన, ఇతర కార్యక్రమాలలో రాష్ట్ర నీటిపారుదల,

పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ & కామర్స్, లెజిస్లేటివ్ అఫైర్స్ శాఖామంత్రి డి. శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ & శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) లతో పాల్గొనడంలో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాట్లను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శివాజీ, మండల తహసిల్దార్ రఫతుల్లా లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులోని మహా ప్రస్థానం పనులను పరిశీలించి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

## 2000-2001వ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు.



ఖానాపురం ఏప్రిల్ 13 ప్రుదయం ప్రతినిధి. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2000-2001వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించి 25 సంవత్సరాల క్రితం విద్యా బోధన చేసిన గురువులను విద్యార్థులు శాలువాలతో పూల బొకేతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఒకరినొకరు పరిచయం చేసుకొని గత విషయాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల గురువులు బోయినిపల్లి సోమయ్య లగలా ఉదయభాస్కర్,

జంగా రూపరాణి, తోట రవీందర్, ఎల్లంబాట్ల శేషయ్య, పెండెం భాస్కర్, వెంకట్రామనర్సయ్య, యాకుబ్, రంజాన్, మదర్ హుస్సేన్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఆరంభించిన బిజెపి...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13,(ప్రుదయం ప్రతినిధి),దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని ఏప్రిల్ 13 నుండి 25 తేదీ వరకు వివిధ కార్యక్రమాలను చేపడుతుందని అందులో భాగంగా బాచుపల్లి బిజెపి అధ్యక్షులు ప్రసాద్ రాజు, బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో డివిజన్ల వారిగా కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించి పాదయాత్రగా బయలుదేరి రాజీవ్ గాంధీ నగర్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహనికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. ప్రసాద్ రాజు మాట్లాడుతూ నిజమైన భారత రాజ్యాంగ పరిరక్షణ నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ద్వారానే సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగ రాజు, కార్యవర్గ సభ్యులు గజ్జెల్లి సంతోష్ కుమార్, పార్లమెంట్ మీడియా కన్వీనర్ సుమన్ రావు, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, సాయి కృష్ణారెడ్డి, మండల నాయకులు నారాయణ మూర్తి, అశోక్ నాయక్, శివప్రసాద్, దినేష్, బీజేవైఎం అధ్యక్షులు భూపాల్ రెడ్డి, ఉదయ్ కిరణ్, సురేష్ గోపతి, ప్రహ్లాద్, గణేష్ బైరం పవన్, కార్తీక్, ధన, గోపాల కృష్ణం రాజు, ప్రవీణ్, బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరి కోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన పరకాల శాసనసభ్యులు

## రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల ఏప్రిల్ 13 (ప్రుదయం ప్రతినిధి): నడికూడ మండలం వరికోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్" రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్నారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....లికాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అంచలవారిగా ప్రాధన్యత క్రమంలో అమలు చేస్తామని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని, త్వరలోనే తొమ్మిది రకాల నిత్య అవసర వస్తువులను పంపిణీ చేస్తామన్నారు. ఇప్పటికే ఇద్దరమ్మా ఆత్మీయ భరోసా,సన్ అవర్లకు 500 రూపాయల బోనస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, రైతు రుణమాఫీ, నిరుద్యోగ యువతకి ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం, తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని వృధా చేశారని,నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



జన్నారం, ఏప్రిల్ 13(ప్రుదయం విలేకరి) అగ్ని ప్రమాదాల విషయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా ఉండాలని జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, స్థానిక అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ సూచించారు. అగ్ని ప్రమాదాల వారోత్సవాల సందర్భంగా ఆదివారం స్థానిక అగ్నిమాపక కేంద్రం ఆవరణలో వారోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్ ఉన్నారు.


# వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను కలిసిన ఆంధ్ర పామాయిల్ రైతులు



దమ్మపేట, ఏప్రిల్13ప్రుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసిన ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఐదు జోన్ల పామాయిల్ రైతులు. ఐదు జోన్ల పామాయిల్ గెలలు అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో క్రషింగ్ కి అనుమతి ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేసిన ఆంధ్రా రైతులుఆంధ్ర పామాయిల్ ఫ్రూట్ ఫ్యాక్టరీలో క్రషింగ్ చేసి తెలంగాణ ఓఆర్ఆర్ తో సమానంగా ఉందని నిర్ధారించడంతో ఐదు జోన్ల రైతుల లాభం చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేసిన రైతులు

# చక్కని ఆరోగ్యం

## ఈ ఆహార పదార్థాలతో క్యాల్షియం లోపాన్ని భర్తీ చేయవచ్చు..!!




సాధారణంగా మనిషి లో క్యాల్షియం లోపం ఉన్నప్పుడు ఎముకలు పెళుసుగా మారిపోతాయి. ఎముకలు, దంతాలను దృఢంగా మార్చడమే కాదు రక్తం గడ్డ కట్టడం, గుండె లయను నియంత్రించడంతో పాటు ఆరోగ్యకరమైన నరాల పనితీరు కూడా పెంపొందించడానికి క్యాల్షియం చాలా బాగా పనిచేస్తుంది. శరీరంలో సరైన క్యాల్షియం లేకపోతే పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ అనారోగ్య సమస్యలకు గురి అవుతారు. శరీరంలో క్యాల్షియం లోపించినప్పుడు కొన్ని రకాల వ్యాధులు కూడా తలెత్తుతాయి. అయితే క్యాల్షియం లోపించినప్పుడు ఎలాంటి సమస్యలు తలెత్తుతాయి అనే విషయాలను తెలుసుకుందాం. క్యాల్షియం లోపించినప్పుడు ఎలాంటి సమస్యలు తలెత్తుతాయి అనే విషయానికి వస్తే అలసట, నీరసం, సరిగ్గా నిలబడలేక పోవడం , పూర్తిస్థాయిలో నీరసం శరీరాన్ని అలుముకుంటుంది. అంతేకాదు దంతాల సమస్యలు, పొడిచర్మం, నరాల పనితీరు దెబ్బతినడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. కండరాలు పట్టేసిన అప్పుడు కూడా మన శరీరంలో కాల్షియం లోపం ఉందని గుర్తించాలి. సాధారణంగా ఆడ వారిలో జుట్టు రాలిపోవడం, కీళ్ల నొప్పులు, థైరాయిడ్, హార్మోన్ల మార్పిడి తో ఇబ్బంది పడుతున్న వ్యక్తులు, జీవక్రియలో ఇబ్బందులు ఏర్పడినా వాళ్ళు , మోనోపాజ్ అనంతరం మహిళలు కూడా క్యాల్షియం లోపంతో బాధపడుతున్నారు. కొన్ని సమయాలలో విటమిన్-డి లోపించినప్పుడు కూడా క్యాల్షియం లోపం ఏర్పడుతుంది. పాస్పెట్ , మెగ్నీషియం అయాన్ లతో పాటు క్యాల్షియం పేగు సోషల్ విటమిన్ డి సులభతరం చేస్తుంది. క్యాల్షియం లోపం ఏర్పడినప్పుడు జీర్ణ వ్యవస్థలో మార్పులు జరిగే అవకాశం ఉంటుంది పైగా జీర్ణ సంబంధిత సమస్యలు మరింత కష్టతరం అవుతాయి. ఇక శరీరంలో క్యాల్షియం లోపం ఏర్పడినప్పుడు విటమిన్ డి కూడా ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. జుట్టు, గోర్లు, ఎముకలు, దంతాలు ఇలా అన్నీ కూడా కాల్షియం లోపం వల్ల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. క్యాల్షియం అధికంగా తీసుకుంటే శరీరంలో మార్పులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి విటమిన్ సరైన స్థాయిలో శరీరానికి అందేలా చూసుకోవాలి.

## ఊపిరితిత్తులు ఎప్పుడూ స్ట్రాంగ్ గా ఉండాలా?



ఊపిరితిత్తులు మానవ శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవం. ఊపిరితిత్తుల ఆరోగ్యం దెబ్బతింటే మనం బతకడానికి కావాల్సిన ఆక్సిజన్ సరిగా పీల్చుకోలేక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఊపిరితిత్తుల ఆరోగ్యం చాలా ముఖ్యం. ఇప్పటికే ధూమపానం చేస్తున్న చాలా మంది ఊపిరితిత్తుల పరిస్థితి విషమంగా ఉంది. అదనంగా, కరోనా ఇన్ఫెక్షన్లు గత రెండేళ్లలో అనేక సమస్యలను కలిగించాయి. ముఖ్యంగా ఈ ఇన్ఫెక్షన్ ఊపిరితిత్తులకు చాలా హాని చేస్తుందని మనందరికీ తెలుసు.

ప్రస్తుతం కరోనా ఇన్ఫెక్షన్ల సంఖ్య తగ్గుముఖం పట్టింది. కరోనా సీజనల్ వ్యాధి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. అయితే, ఊపిరితిత్తులను బలంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. కానీ నేడు మనకు తెలియకుండానే ఊపిరితిత్తులను బలహీనపరిచే ఆహారపదార్థాలు తీసుకుంటున్నాం. ఆ ఆహారాలను తినకుండా ఉండడం వల్ల ఊపిరితిత్తులు దృఢంగా ఉంటాయి.

ఊపిరితిత్తుల బలాన్ని దెబ్బతీసే ఆ ఆహారాలను ఇప్పుడు చూద్దాం.మద్యం: నేటి ఆధునిక ప్రపంచంలో మద్యం సేవించడం సర్వసాధారణమైపోయింది. కానీ మద్యం ఎక్కువగా తాగితే కాలేయం, ఊపిరితిత్తులు తీవ్రంగా దెబ్బతింటాయి. అది కూడా ఆల్కహాల్‌లో సల్ఫైడ్ కలిగి ఉంటే, అది ఆస్తమాకు కారణమవుతుంది. అలాగే ఊపిరితిత్తుల కణాలు దెబ్బతింటాయి. మీకు ఇప్పటికే ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలు ఉంటే, మద్యపానానికి దూరంగా ఉండండి.శీతలపానీయాలు: నేడు దుకాణాలలో అనేక రకాల శీతల పానీయాలు అమ్ముడవుతున్నాయి. మీరు ఈ డ్రింక్స్ ఎక్కువగా కొని తాగితే వెంటనే ఆపండి. ఎందుకంటే వాటిలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో, ఒక వ్యక్తి వారానికి 5 కంటే ఎక్కువ పానీయాలు తాగితే, అతను బ్రోన్కైటిస్ సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది. కాబట్టి జాగ్రత్తగా ఉండండి.అదనపు ఉప్పు: ఆహారం రుచిని పెంచడంలో ఉప్పు ముఖ్యపాత్ర పోషిస్తుంది. కానీ మీరు మీ ఆహారంలో ఉప్పు ఎక్కువగా చేర్చినట్లయితే, వెంటనే దానిని ఆపండి. ఎందుకంటే ఉప్పు సోడియం. అధిక సోడియం ఆస్తమా లక్షణాలను ప్రేరేపిస్తుంది. కాబట్టి మీ ఆహారంలో ఉప్పు తక్కువగా చేర్చుకోండి.క్యాబేజీ, బ్రోకలీ: క్యాబేజీ మరియు బ్రోకలీ రెండూ చాలా ఆరోగ్యకరమైన కూరగాయలు. అయితే మీరు ఇప్పటికే ఎసిడిటీ మరియు ఉబ్బరంతో బాధపడుతూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటే, ఈ కూరగాయలను తినకుండా ఉండండి. లేదంటే ఊపిరితిత్తులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.నూనెలో వేయించిన / వేయించిన ఆహారాలు: వేయించిన / వేయించిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని కలిగిస్తుంది. అదే సమయంలో ఇటువంటి ఆహారాలు ఊబకాయం కలిగిస్తాయి. ఊబకాయం పెరిగితే ఊపిరితిత్తులపై దుష్ప్రభావం చూపుతుంది. కాబట్టి మీ ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలని మీరు భావిస్తే, వెంటనే వేయించిన ఆహారాన్ని అతిగా తినడం మానుకోండి.

## స్పైసీ ఫుడ్ అధికంగా తింటే కలిగే సమస్యలు ఏంటో తెలుసా..?




సాధారణంగా ఎక్కువమంది స్పైసీ ఫుడ్ ను చాలా ఇష్టపడుతుంటారు.. ఎక్కువగా నూనె ఉండే వాటిని, మసాలా ఉండే వాటిని తినడానికి ఆసక్తి చూపుతున్నారు. అయితే స్పైసీ ఆహారం తిన్న తర్వాత కొంతమందికి మాత్రం కడుపులో తిప్పినట్టు అనిపిస్తూ ఉంటుంది..అందుకే నూనె వస్తువులను, కారం అధికంగా వుండే ఆహారాలను తినకోపోవడమే మంచిది అని ఆహార నిపుణులు అంటున్నారు.దాదాపుగా ఇలాంటి ఆహారాన్ని తినకపోవడమే మంచిది అని వైద్యులు కూడా సలహా ఇస్తున్నారు.

అయితే ఇలాంటి ఫుడ్ తిన్న తర్వాత కొన్ని చిట్కాలు పాటిస్తే ఎలాంటి నష్టం వాటిల్లదు.ఎటువంటి సమయంలో నైనా ఆయిల్ ఫుడ్ తిన్న తర్వాత గోరువెచ్చని నీటిని తాగడం మంచిది. ఇక అంతేకాకుండా కడుపు సమస్యలు, ఇతర సమస్యలతో భాద పడుతుంటే గోరు వెచ్చని నీటిని తాగడం మంచిదట. అలా వేడి నీటిని తాగి నడవడం ద్వారా ఇతర సమస్యలు కూడా దూరం అవుతాయి. నూనె ఆహారం కలిగిన వాటిని తిన్న తరువాత బరువుగా అనిపిస్తే .. నడవడం వల్ల జీర్ణ వ్యవస్థ పని తీరు మెరుగుపడుతుంది. వీటితో పాటు శరీరం లో వుండే ఇతర సమస్యలు కూడా దూరం అవుతాయి.


ఆహారం వండేటప్పుడు నల్ల మిరియాలు వేసి తినడం వల్ల సమస్యలు దరి చేరవు. అలాగే ఆకుకూరలతో కూడా ఇలాంటి సమస్యలను దూరం చేసుకోవచ్చు. ఎండుమిర్చి, వాము పొడిని బాగా మిక్స్ చేసి.. గోరు వెచ్చని నీటితో కలుపుకొని తాగితే..అజీర్తి, గ్యాస్, గుండెల్లో మంట అన్నీ దూరం అవుతాయి. అజ్వైన్, బ్లాక్ సాల్ట్ తీసుకోవడం వల్ల కడుపు సమస్యలను దూరం చేసుకోవచ్చు. ఆకుకూరల రసం లోకి కాస్త నల్లటి ఉప్పును జోడించి, మరిగించి, ఆ నీటిని తాగడం వల్ల శరీరంలో వుండే కొవ్వు పదార్థాలు తేలికగా జీర్ణం అవుతాయి. ఇక వీటితో పాటు మీరు తినే ఆహారం లో స్పైసీ నేస్ లేకుండా చూసుకోవాలి. అప్పుడే ఆరోగ్య సమస్యలు రాకుండా మంచి ప్రయోజనాలు కలుగుతాయి.

## కిడ్నీ ఫెయిల్యూర్ అని చెప్పడానికి ఈ ఒక్క లక్షణం చాలు ...



మూత్రపిండాలు రక్త ప్రసరణ, శరీర పరిమాణం మరియు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి, అలాగే రక్త కణాల ఉత్పత్తి మరియు మలినాలను తొలగించడంలో సహాయపడతాయి.మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే ఇవన్నీ జరగాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ కిడ్నీలపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. ఇన్సులిన్ ఉత్పత్తి : మధుమేహం రకాలు ప్యాంక్రియాస్ ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోతుంది, ఇది టైప్ 1 డయాబెటిస్ ఉన్నవారిలో 30 శాతం మందిని మరియు టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో 10 నుండి 40 శాతం మందికి తగినంత ఇన్సులిన్ స్రవించదు.మూత్రపిండాల వైఫల్యం యొక్క లక్షణాలు: మూత్రపిండాల వైఫల్యంతో బరువు పెరుగుట సంబంధం కలిగి ఉండవచ్చుబీ చీలమండ వాపు సంభవించవచ్చు. రాత్రిపూట తరచుగా మూత్రవిసర్జన. రక్తపోటు చాలా ఎక్కువగా పెరుగుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు కనీసం సంవత్సరానికి ఒకసారి రక్తం, మూత్రం మరియు రక్తపోటు పరీక్షలు చేయించుకోవాలి. తద్వారా వ్యాధిని ప్రాథమిక దశలోనే నియంత్రించవచ్చు.రక్తంలో చక్కెర నియంత్రణ: మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం వల్ల కిడ్నీ వ్యాధి ముదిరిపోకుండా కాపాడుకోవచ్చు. మధుమేహం ఉన్నవారి మూత్రంలో అల్బుమిన్ అధికంగా ఉండటం కిడ్నీ వ్యాధికి సంకేతం. మూత్రపిండ వ్యాధిని పరీక్షించడానికి వైద్యుడు నిర్ణయించడానికి చాలా రోజుల ముందు అదనపు మూత్రం విసర్జించబడుతుంది. కాబట్టి, మధుమేహం ఉన్నవారు ఈ పరీక్షను ఏటా చేయించుకోవాలి.ప్రమాద సంకేతం: మధుమేహం నియంత్రణలో ఉన్న వ్యక్తి తన రక్తంలో చక్కెర స్థాయి రోజురోజుకు అకస్మాత్తుగా పడిపోతున్నట్లు గుర్తిస్తే, అది కిడ్నీ డిజార్డర్‌కు సంకేతం కావచ్చు. మధుమేహం ఉన్నవారికి పునరావృతమయ్యే హైపోగ్లైసీమియా ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, మూత్రపిండాల పనితీరును నిర్ణీత వ్యవధిలో పరీక్షించాలి. ప్రారంభ దశ లక్షణాలు గమనించినట్లయితే, తగ్గుతున్న రక్తంలో చక్కెర స్థాయిని సరిగ్గా నిర్వహించవచ్చు. చక్కెర సరైన స్థాయికి చేరుకోవడానికి గ్లూకోజ్ మాత్రలు తీసుకోవడంతో సహా స్వల్పకాలిక పరిష్కారాలను మార్చవచ్చు. డయాబెటిక్ హైపోగ్లైసీమియా, చికిత్స చేయకుండా వదిలేస్తే, మతిమరుపుతో సహా మూర్ఛలకు దారితీయవచ్చు మరియు అత్యవసర చికిత్స అవసరమయ్యే ప్రమాదం ఉంది.

## రాత్రిపూట గ్యాస్ట్రిక్ సమస్యతో బాధపడుతున్నారా..?



సాధారణంగా తీసుకునే ఆహారం, సరిగా తినకపోవడం తదితర కారణంగా చాలామంది పలు ఉదర సంబంధిత సమస్యల బారిన పడుతున్నారు. వాటిలో ప్రధానంగా గ్యాస్ట్రిక్ సమస్య ఒకటి. చాలామంది రాత్రిపూట కడుపులో గ్యాస్ ఏర్పడటం, నొప్పి వంటి సమస్యలను కలిగి ఉంటారు. పొట్టలో గ్యాస్ కారణంగా నిద్రపోతున్నప్పుడు అశాంతి ఏర్పడుతుంది. కడుపు ఉబ్బరం, తేపులతో నిద్ర కూడా సరిగా పట్టదు. చాలా సార్లు ఈ సమస్య పెరిగినప్పుడు కడుపులో నొప్పి కూడా వస్తుంది. ఇంకా కొంతమందికి కడుపులో మంటగా కూడా అనిపించవచ్చు. ఇలాంటి పరిస్థితిలో రాత్రి వేళ మాత్రమే గ్యాస్ ఎందుకు వస్తుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దీని వెనుక కారణం ఏమిటి.. ఎలా నివారించాలి? అనే విషయాలను తెలుసుకుందాం..

రాత్రివేళ గ్యాస్ ఎందుకు ఏర్పడుతుందంటే..?

ఆహారం తిన్న తర్వాత.. దానిని జీర్ణం చేసే పని ప్రారంభమైనప్పుడు కడుపులో గ్యాస్ వేగంగా ఏర్పడుతుంది. జీర్ణక్రియ ప్రక్రియ సరిగా జరగపోయినా..భారీగా ఆహారాన్ని తిన్నా మరింత గ్యాస్ ఏర్పడుతుంది. గ్యాస్ ఏర్పడే పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది. దీంతోపాటు రాత్రిపూట ఎక్కువ ఆహారం తీసుకోకూడదు.

ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియా ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేయడానికి సుమారు 6 గంటలు పడుతుంది. మధ్యాహ్న భోజనంతో సహా గత 6 గంటల్లో మీరు ఏది తిన్నా కూడా మీ కడుపులో గ్యాస్ ఏర్పడవచ్చు. అలాంటప్పుడు రాత్రిపూట ఎంత తేలికైన ఆహారం తింటే అంత మంచిది. లేకపోతే రాత్రి నిద్రపోతున్నప్పుడు కడుపు ఉబ్బినట్లు అనిపిస్తుంది.

రాత్రిపూట గ్యాస్ ఏర్పడటానికి మరొక కారణం అధిక ఫైబర్ ఆహారం. అధిక ఫైబర్ ఆహారం జీర్ణం కావడానికి సమయం పడుతుంది. ఇది గ్యాస్‌ను కూడా ఉత్పత్తి చేస్తుంది. రాత్రి భోజనంలో బీన్స్, బఠానీలు, పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు తినవద్దు.

రాత్రిపూట గ్యాస్ రాకుండా ఉండాలంటే ఏం చేయాలి?

1- రాత్రి భోజనం తర్వాత, కనీసం 20 నిమిషాలు నడవండి. ఆహారం తిన్న వెంటనే నిద్రపోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. దీని వల్ల కడుపులో గ్యాస్ ఏర్పడుతుంది.

2- మీరు రోజంతా కనీసం 10-12 గ్లాసుల నీరు తాగాలి. ఆహారం బాగా జీర్ణం కావడానికి, పోషకాలను బాగా గ్రహించడానికి తగినంత నీరు తాగాలి. తక్కువ నీరు తాగడం వల్ల రాత్రిపూట గ్యాస్ సమస్య పెరుగుతుంది.

3- ఆహారం క్రమ పద్ధతి ప్రకారం తినకపోయినా.. అధికంగా గ్యాప్ ఉన్నా గ్యాస్ సమస్య మొదలవుతుంది. భోజనం మధ్య చాలా గ్యాప్ కారణంగా గ్యాస్ వేగంగా ఏర్పడటం ప్రారంభమవుతుంది. దీన్ని నివారించడానికి భోజనం భోజనానికి మధ్య ఆరోగ్యకరమైన పండ్లను తినడం మంచిది.

## ముక్తిదాయకం... పుష్కర స్నానం



ప్రతి నదికి ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి పన్నెండు రోజులపాటు పుష్కరాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. దేవగురువు బృహస్పతి మేషరాశిలో ఉన్నప్పుడు గంగానదికి, వృషభరాశిలో- నర్మదా నదికి, మిధునరాశిలో- సరస్వతీ నదికి, కర్కాటక రాశిలో యమునా నదికి, సింహ రాశిలో- గోదావరి నదికి, కన్యా రాశిలో- కృష్ణా నదికి, తులారాశిలో- కావేరి నదికి, వృశ్చిక రాశిలో- తామ్రపర్ణి నదికి, ధనూరాశిలో - బ్రహ్మపుత్రకు, మకరరాశిలో- తుంగభద్రా నదికి, కుంభరాశిలో- సింధు నదికి, మీనరాశిలో- ప్రణీతానదికి పుష్కర శోభ చేకూరుతుంది.శుభకృత్ నామ సంవత్సర చైత్రశుద్ధ ద్వాదశి బుధవారము 13.04.2022 నుండి 24.04.2022 వరకు ప్రణీత నదికి పుష్కర కాలము ఆచరించబడుతుంది. గోదావరి ఉపనదుల్లో ప్రాణహిత ప్రముఖమైనది. ఈ నది మహారాష్ట్రలోని విదర్భ, సత్పురాశ్రేణుల దక్షిణ వాలుల్లో ప్రవహిస్తోంది. వైన్ గంగ, పైన్ గంగా, వర్ధానది మూడు నదులు మహా రాష్ట్రలోని ఆస్తి అనే గ్రామం గుండా ప్రవహించి తెలంగాణలోని ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడి హట్టి గ్రామంలో ప్రాణహిత జన్మించింది. బెజ్జూర్ మండలం గూడెం, సోమిని, తలాయి, వేమనపల్లి మండలం రావులపల్లి, వేమనపల్లి, కలలపేట, ముల్కల్లపేట, రాచర్ల, వెంచపల్లి, కోటపల్లి మండలం జనగామ, నందరాంపల్లి, పుల్లగామ, సిర్సా, అన్నారం, అర్జునగుట్ట గ్రామాల మీదుగా ప్రవహిస్తోంది. మహారాష్ట్ర వైపు గడ్చిరోలి జిల్లాలోని చప్రాల నుంచి ప్రారంభమై అయిరిదారం, దేవల మర్రిచెట్టులో వెలిసిన వేంకటేశ్వరస్వామి పుణ్యక్షేత్రమైన తోగుల వెంకటాపూర్ మీదుగా రేగుంట, కొత్తూర్, తేకడా, గిలాస్పేట, రాయి పేట, రంగాయపల్లి మీదుగా భూపాలపల్లి జిల్లా పరమేశ్వరుని పుణ్యక్షేత్రమైన కాళే శ్వరం వద్ద గోదావరి నదిలో కలుస్తోంది. ఈ తీరంలో ప్రణీత మహర్షి తపస్సు చేయడం వల్ల ప్రణీత అనీ, తీరం వెంబడి అడవిలో ప్రాణు లు ఏ కొరతా లేకుండా మనుగడ సాగిస్తుండటంతో ప్రాణహిత అనీ పిలుస్తారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు.. గడ్చి రోలి, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫా బాద్ జిల్లాల్లో ఈ పుష్కరాలు జరగనున్నాయి.కాళేశ్వర క్షేత్రం గోదావరి, ప్రాణహిత, సరస్వతి (అంతర్వాహిని) నదులు కలిసే ప్రాంతమైనందున త్రివేణీ సంగమంగా ప్రసిద్ధి చెందింది. బహువిధ ప్రత్యేకతలకు నిలయం కాళేశ్వరంలో పుష్కర శోభ వెల్లివిరుస్తోంది. తెలుగు నేలపై ప్రముఖ త్రిలింగమనే పదం నుండి "తెలుగు" పదం రూపు దిద్దుకున్నదని చారిత్రక పరిశోధకుల భావన. గోదావరి తీరాన ఒకవైపు కాళేశ్వరం, మరోవైపు మహారాష్ట్ర ఉంది. అవిభక్త ఆంధ్రప్రదేలోని శైవక్షేత్రాలైన శ్రీశైలం మల్లికార్జు నుడు, ద్రాక్షారామంలోని భీమేశ్వరుడు, కాళేశ్వరంలోని కాళేశ్వర, ముక్తీశ్వరులు మహామాన్వితులు. దేశంలో సరస్వతీ ఆల యాలు మూడు మాత్రమే ఉండగా, ఆదిలాబాద్ జిల్లాలోని 'బాసరలో జ్ఞాన సరస్వతి, 'కాశ్మీర్‌సలో బాలసరస్వతితో పాటు 'కాళేశ్వరం'లో మహా సరస్వతి ఉన్నాయి. అలాగే సూర్య దేవాలయాలు మూడే ఉంటే వాటిల్లో ఒరిస్సాలో 'కోణార్క్', శ్రీకాకుళంలో 'అరిసెవెల్లి' కాళేశ్వ రం' ఒకటిగా ఉంది. కాళేశ్వరం బ్రహ్మతీర్థం, నరసింహ తీర్థం, హనుమత్ తీర్థం, జ్ఞాన తీర్థం, వాయు తీర్థం, సంగమ తీర్థాదులకు నెలవై ఉంది. కాళేశ్వర ప్రధానాలయంలో ఒకే పానవట్టం పైన కాళేశ్వర, ముక్తీశ్వరులు వెలసి ఉండగా, ముక్తీశ్వరునికి రెండు నాసి కా రంధ్రాలున్నాయి. ఈ రంధ్రాలలో ఎంత నీరు పోసినా, పైకి రాదు త్రివేణీ సంగమంలో కలుస్తుంది. కాళేశ్వరుని ముందు పూజించి, తర్వాత ముక్తీశ్వరుని పూజిస్తే, స్వర్గప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం.

## స్పూన్ చాలు కడుపులో నులిపురుగుల సమస్య శాశ్వతంగా పోతుంది



కడుపులో నులిపురుగుల సమస్య అనేది సాదరణంగా చిన్న పిల్లలలో ఎక్కువగా కనిపిస్తుంది. పెద్దవారిలో అరుదుగా కనిపిస్తుంది.అపరిశుభ్రత వలన కడుపులో నులిపురుగులు ఏర్పడతాయి. నులి పురుగుల సమస్య ఉన్నప్పుడు తరచుగా కడుపు నొప్పి రావటం,ఆకలి లేకపోవటం, నీరసం, రోగనిరోధక శక్తి తగ్గటం వంటి లక్షణాలు కనపడతాయి.కడుపులో నులిపురుగులు ఉన్నప్పుడు సాధ్యమైనంత త్వరగా తగ్గించుకోవటం చాలా ముఖ్యం. డాక్టర్ సూచనలను పాటిస్తూ ఇప్పుడు చెప్పే చిట్కా ఫాలో అయితే చాలా తొందరగా ఉపశమనం కలుగుతుంది. మూడు వెల్లుల్లి రెబ్బలను తొక్క తీసి మెత్తని పేస్ట్ గా చేయాలి. ఈ పేస్ట్ లో చిటికెడు లవంగాల పొడి వేసి బాగా కలపాలి.ఈ మిశ్రమాన్ని పిల్లలు అయితే అరస్పూన్ మోతాదులో,పెద్దవారు అయితే ఒక స్పూన్ మోతాదులో తీసుకోవాలి. మూడు రోజుల పాటు ఇలా తీసుకుంటే నులిపురుగుల సమస్య తగ్గుతుంది. వెల్లుల్లిలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, యాంటీ ఫంగల్ గుణాలు పొట్టలో ఉండే నులిపురుగులు, సూక్ష్మజీవులను నాశనం చేస్తాయి. లవంగాలలో ఉండే యాంటి మైక్రోబియల్ గుణాలు నులిపురుగులు ప్రేగుల్లో గుడ్లు పెట్టనివ్వకుండా చేస్తుంది. అలాగే నులిపురుగులు,సూక్ష్మజీవులను నాశనం చేయడానికి బాగా ఉపయోగపడుతుంది. ఈ చిట్కా చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది



# సినిమా



## త్రిషకు కోపం తెప్పించిన సోషల్ మీడియా




రెండు దశాబ్దాల కెరీర్ అయిపోయినా ఇంకా హీరోయిన్ గా చెలామణి అవుతున్న అతికొద్ది మందిలో త్రిష స్థానం మొదటిదని చెప్పాలి. సీనియర్ స్టార్లు ఇప్పటికీ తననే బెస్ట్ ఛాయస్ గా ఫీలవుతున్నారు. ముఖ్యంగా పొన్నియిన్ సెల్వన్, బీస్ట్ వచ్చాక త్రిష ఒక బెస్ట్ ఆప్షన్ గా మారిపోయింది. అయితే ఈ మధ్యకాలంలో ఈ అమ్మడి పాత్రలు అంతగా వర్కౌట్ కావడం లేదు. అజిత్ విడాముయార్చితో పాటు రీసెంట్ గుడ్ బ్యాడ్ అగ్లీలోనూ తన క్యారెక్టర్ల మీద కామెంట్స్ వచ్చాయి. పెద్దగా ప్రాధాన్యం లేకుండా హీరో భార్యగా నటించడం ఏమిటంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఇతర సున్నితమైన వ్యక్తిగత విషయాల మీద బురద జల్లారు. దీంతో కోపం వచ్చిన త్రిష ఇన్స్ టా స్టేటస్ లో సందేశం పెట్టింది. "విషపూరితమైన మనసు ఉన్నవాళ్లకు అసలు నిద్ర ఎలా పడుతుందో అర్థం కావడం లేదు.

వీళ్ళ జీవితం ఎలా గడుస్తుందో తెలియట్లేదు. సోషల్ మీడియాలో కూర్చుని ఇతరుల గురించి అర్థం పర్థం లేని స్టఫ్ ని పంచుకుంటే మీకు రోజు గడుస్తుందా. ఇలాంటి పిరికివాళ్ళు చుట్టూ ఉన్నందుకు జాలేస్తుంది. మీకు దేవుడి దీవెనలు సదా ఉండు గాక". చూశారుగా త్రిషకు గట్టిగానే ఆగ్రహం కలిగింది.

నిజానికి ఇవన్నీ ఆన్ లైన్లో మాములు వ్యవహారాలే అయినా కొందరు హద్దుమీరి వివాదాలు చేసేందుకు ప్రయత్నించడంతో త్రిష తీవ్రంగా స్పందించింది. దీని సంగతలా ఉంచితే 2025 త్రిషకు దివ్యంగా ఉంది. మూడు నెలలు గడవడం ఆలస్యం రెండు సినిమాలు రిలీజయ్యాయి.

## వీరమల్లు వస్తున్నాడు !

చెప్పిన డేటుకి వస్తుందా రాదా అనే ప్రశ్నతో సతమతమవుతున్న పవన్ కళ్యాణ్ అభిమానులకు ఊరట కలిగిస్తూ హరిహర వీరమల్లు మే 9 విడుదలవుతుందని నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించడంతో ఒక్కసారిగా ఫ్యాన్స్ రిలీఫ్ ఫీలవుతున్నారు. పోస్ట్ ప్రొడక్షన్, విఎఫ్ఎక్స్, డబ్బింగ్ వేగంగా జరుగుతున్నాయని, ఎలాంటి ఆలస్యం ఉండదని మెగా సూర్య ప్రొడక్షన్స్ చెప్పడం చూస్తే నమ్మేలానే ఉంది. అయితే చేతిలో ఉన్న ఇరవై ఎనిమిది రోజులు నిర్మాత ఏఎం రత్నం బృందం కాళ్లకు చక్రాలు కట్టుకుని పరిగెత్తాల్సిందే. ఎందుకంటే ఇంకా సరైన స్థాయిలో ప్రమోషన్లు జరగడం లేదు. పబ్లిసిటీ గేరు అర్జెంట్ గా మార్చేయాలి. ఇది మొదటి భాగమే కనక బ్లాక్ బస్టర్ కావడం చాలా కీలకం. అప్పుడే సీక్వెల్ కి హైప్ వస్తుంది. మూడేళ్ళకు పైగా నిర్మాణంలో ఉన్న ఈ విజువల్ గ్రాండియర్ కు ముందు దర్శకుడు క్రిష్ పనిచేయగా ఆ తర్వాత ఆ




బాధ్యతని జ్యోతికృష్ణ తీసుకున్నాడు. ఇద్దరికీ క్రెడిట్స్ ఇవ్వబోతున్నారు కాబట్టి ఇబ్బంది లేదు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చిన హరిహర వీరమల్లులో నిధి అగర్వాల్ హీరోయిన్ కాగా ఔరంజేబుగా బాబీ డియోల్ ఒక ముఖ్య భూమిక పోషించాడు. సత్యరాజ్, సునీల్, సుబ్బరాజ్ తదితరులతో పెద్ద క్యాస్టింగే ఉంది.

ఇప్పుడు అందరి కళ్ళు ట్రైలర్ మీదకు వెళ్తున్నాయి. నార్త్ బాలీవుడ్ సర్కిల్స్ లో వసూళ్లు రావాలంటే ఆ బరువంతా ట్రైలర్ మీదే ఉంటుంది. ఛావా ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవడం వల్లే ఓపెనింగ్స్ అదిరిపోయాయి. ఎన్నికల తర్వాత పవన్ కళ్యాణ్ ఇమేజ్ ఇతర రాష్ట్రాల్లోనూ పెరిగింది. సహజంగానే ప్రేక్షకులకు వీరమల్లు మీదకు దృష్టి వెళ్తుంది.

## ఆర్ఆర్ఆర్ విజువల్‌తో 'ఆస్కార్' కొత్త అవార్డు

సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల వేదిక ఆస్కార్ కొత్తగా స్టంట్ డిజైన్ విభాగాన్ని చేర్చు తున్నట్లు ప్రకటించింది. 2028 నుంచి ఈ విభాగంలో ఆస్కార్ పురస్కారాలు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. 2027లో విడుదలయ్యే సినిమాలు ఈ విభాగంలో పోటీపడొచ్చునని తెలిపింది. ఈ మేరకు అకాడమీ గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా పోస్ట్‌చేసింది. 'సినిమాలో స్టంట్స్ అనేవి కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఇప్పుడవి ఆస్కార్‌లోనూ భాగమయ్యాయి. స్టండ్ డిజైన్ విభాగంలో పురస్కారాలు ఇవ్వనున్నాం. 2028లో జరగబోయే 100వ ఆస్కార్ వేడుకలో వీటిని ప్రధానం చేయనున్నాం' అంటూ ప్రకటించింది. ఈ మేరకు స్టంట్ డిజైన్ ఆస్కార్ అంటూ ఓ పోస్టర్ విడుదల చేసింది. ఇందులో ఆర్ఆర్ఆర్ మూవీలోని ఫొటోను ఉపయోగించింది. ఇది చూసిన ఆ సినిమా దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సంతోషాన్ని వ్యక్తంచేశారు. '2027లో రిలీజయ్యే చిత్రాలకు స్టంట్ డిజైన్ కేటగిరీలో ఆస్కార్ ఇస్తారని ప్రకటించినందుకు డేవిడ్ లెయిచ్, క్రిస్ ఓ హర, అకాడమీ సిఇఒ బిల్ క్రామర్, అధ్యక్షుడు జానెట్ యాంగ్, స్టంట్ నిపుణులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆస్కార్ విడుదల చేసిన విజువల్ చూసి చాలా థ్రిల్లయ్యాను' అంటూ ట్వీట్‌చేశారు.




## మరో హిట్ అందుకున్నాడా?

ప్రదీప్ మాచిరాజు నటించిన తాజా సినిమా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఈ సినిమా ఏప్రిల్ 11, 2025న విడుదలైంది. ఇది ఒక రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్. ఈ మూవీని నితిన్ భరత్ దర్శకత్వంలో రూపొందింది. ఈ సినిమాలో దీపికా పిళ్లై హీరోయిన్‌గా నటించింది. సినిమా గురించి ప్రాథమిక సమీక్షలు, సోషల్ మీడియా స్పందనల ఆధారంగా ఇది ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే క్లీన్ ఎంటర్‌టైనర్‌గా ఉందని తెలుస్తోంది. ప్రదీప్ యాంకర్‌గా తన ఎనర్జీ, నటనను తెరపైనా చూపించాడని, కామెడీ టైమింగ్ బాగుందని కొందరు అభిప్రాయపడ్డారు. వెన్నెల కిషోర్, సత్య వంటి నటులు సినిమాకు అదనపు హైలైట్‌గా నిలిచారు. కథలో పెద్దగా కొత్తదనం లేకపోయినా, లైట్‌హార్టెడ్ ఫీల్‌తో ఒకసారి చూడదగిన చిత్రంగా ఉందని సమీక్షలు సూచిస్తున్నాయి. అయితే విమర్శకుల నుండి వచ్చే సమీక్షలు, బాక్సాఫీస్ పనితీరు ఆధారంగా మరింత స్పష్టత వస్తుంది. ముఖ్యంగా కామెడీ సన్నివేశాల్లో ప్రదీప్ బాగా కనిపించాడని చాలా మంది అభిప్రాయపడ్డారు. వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను వంటి నటులు సినిమాకు మరింత ఎంటర్‌టైన్‌మెంట్‌ను యాడ్ చేసినట్లు తెలుస్తోంది. కథలో పెద్దగా కొత్తదనం లేదని కొందరి వాదన. కానీ హాస్యం, రొమాన్స్‌తో కలిసి కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకోవచ్చు ఈ సినిమా. కథ గురించి చెప్పాలంటే.. ఒక సివిల్ ఇంజనీర్ (ప్రదీప్) గ్రామంలోకి పని నిమిత్తం వస్తాడు. అక్కడి అమ్మాయి (దీపికా)తో ప్రేమలో పడతాడు. ఆ తర్వాత కథ ఎలాంటి మలుపులు తీసుకుందనేది సినిమా ఆధారం. రధన్ సంగీతం, గ్రామీణ నేపథ్యం సినిమాకు అదనపు ఆకర్షణ. అయితే కొంతమంది సినిమా రొటీన్ కథనంతో సాగుతుందని, ఊహించిన మలుపులు ఉన్నాయని అన్నారు. మరీ ఈ సినిమా హిట్లో.. ఫట్టో తెలియాలంటే ఈరోజు ఆగాల్సిందే.



## సూర్య సినిమాలో 'అనఘా రవి'కి ఛాన్స్

కోలీవుడ్ నటుడు సూర్య కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'రెట్రో' మే ఒకటో తేదీన విడుదల కానుంది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పూజాహెగ్డే కథానాయిక. ఆ తర్వాత 45వ చిత్రంలో సూర్యకు జోడీగా త్రిషను ఎంపిక చేశారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్సార్ ప్రకాష్‌రాజ్, ఎస్సార్ ప్రభు నిర్మిస్తున్నారు. సాత్విక, యోగిబాబు, నట్టి ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి అభయంకర్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమాలో అనఘారవిని ఎంపిక చేశారు. ఆమె ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆమె మలయాళంలో నటించిన అళపుళ జింఖానా చిత్రం గురువారమే విడుదలయ్యింది. ఈమె సూర్య చిత్రం ద్వారా కోలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతున్నారు. మమ్ముట్టి, జ్యోతిక కలిసి నటించిన 'కాతల్' సినిమాలో అనఘారవి వారికి కూతురిగా నటించింది. ఇందులో ఆమె నటనకు భారీగా ప్రశంసలు వచ్చాయి.

# టమాటాలతో ఈ సైడ్ ఎఫెక్ట్స్ గురించి విన్నారా?



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): టమాట లేనిదే దాదాపు చాలా కూరలను పూర్తి చేయలేం. టమాట వేస్తేనే కూర, పప్పు, సాంబారు, చారులో రుచి వస్తుంది. దోర ఎర్రని టమాట అంటే ఇష్టం లేనివాళ్లు బహుశా అరుదు అని చెప్పాలి. మరి టమాట తిన్నా కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయన్న సంగతిని తెలుసుకోవాలి. అవేమిటో చూద్దాం...టమాటల శాస్త్రీయ నామ సోలానమ్ లైకోపెర్సికమ్. ఇది సోలనేసియా వృక్ష కుటుంబానికి చెందిన మొక్క. టమాటలు మధ్య, దక్షిణ అమెరికాలో పుట్టింది. మెక్సికోలో దీన్ని తొలుత ఉపయోగించారు. క్రమేణా ఇది ప్రపంచమంతటా వ్యాప్తి చెందింది. ఇవాళ టమాటను పచ్చిగా, ఉడకబెట్టి తినడమే కాదు.. వివిధ వంటకాల్లో, సాసులు, డ్రింకులు, సలాడ్లలో రూపంలో భాగం చేసుకుంటున్న సంగతి అందరికీ తెలిసిందే. మామూలుగా టమాట తినడం మంచిదే. కానీ కొందరిలో ఇవి సమస్యలను తెచ్చిపెట్టగలదు. అసిడిటీ, కండరాల నొప్పి, అస్థిరత్వం లాంటి సైడ్ ఎఫెక్ట్స్ దరిచేరే అవకాశం ఉంది. టమాట ఆకులు కూడా చాలా ప్రమాదకరం. పెద్ద మొత్తంలో టమాట తీసుకుంటే వాంతులు, విరేచనాలు, తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా టమాటలో ఉండే లైకోపీన్ అనే పదార్థం మూలాన సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే ప్రమాదముంది. అయితే ఆశ్చర్యంగా ఈ లైకోపీన్ వల్ల లాభాలూ ఉన్నాయి. చాలా సందర్భాల్లో లైకోపీన్ చాలా సురక్షితమైనది. కానీ గర్భవతులుగా ఉన్నవారికి లైకోపీన్ సప్లిమెంట్లు అస్సలు ఇవ్వకూడదు. లైకోపీన్ వల్ల ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదముంది. ఉదర అల్సర్లు లేదా ఉదర సమస్యలున్నవారికి లైకోపీన్‌తో సమస్య జటిలం కావచ్చు. అందుకే వీరు టమాటలను తగ్గించి తీసుకోవాలి. ఇక లైకోపీన్ బీపీ తగ్గిస్తుంది. లో బీపీ ఉన్న వారు టమాటలకు దూరంగా ఉండాలి. బ్లీడింగ్ డిజార్డర్లు ఉంటే దాన్ని మరింత ఎక్కువ చేస్తుంది. ఇక ఇతర సైడ్ ఎఫెక్ట్స్‌లో భాగంగా ఛాతీ నొప్పి, చర్మం కింద కొవ్వు పేరుకుపోవడం, అజీర్తి, ఎర్ర మచ్చలు ఏర్పడటం లాంటివి ఉంటాయి. క్యాన్సర్ చికిత్స తీసుకునేవారు టమాటలకు దూరంగా ఉండటమే మేలు. 1. యాసిడిటీ లేదా వేడిటమాటలు అధిక యాసిడిటీని కలిగి ఉంటాయి. దీని వల్ల వేడి కలగవచ్చు. టమాటల్లో మాలిక్, సిట్రిక్ యాసిడ్లు ఉండటం వల్ల అధిక మొత్తంలో గ్యాస్ట్రిక్ ఆమ్లం ఏర్పడవచ్చు. ఇది ఎక్కువ అయితే కడుపులో మంటలా అనిపిస్తుంటుంది. పచ్చి టమాటలు తిన్నవారికి ఇలా అవ్వడం చూడవచ్చు. ఇక టమాటలను ఉడకబెట్టినా పెద్దగా ఉపయోగం ఉండదు. టమాటలు ఉదర సంబంధ వ్యాధులను ప్రేరేపించగలవు అని రుజువైంది. మేరీల్యాండ్ మెడికల్ సెంటర్ అనే విశ్వవిద్యాలయం వారు టమాటలపై చేసిన పరిశోధనలో భాగంగా ఈ విషయం రుజువైంది. 2. అలర్జీలు, ఇన్ఫెక్షన్లుటమాటలతో అలర్జీ ఉన్న వ్యక్తులకు ఆ ప్రభావం వెంటనే కనిపిస్తుంది. వాటిలో స్కిన్ ర్యాషెస్, ఎక్‌జీమా, దగ్గు, ముక్కు దిబ్బడ, గొంతులో గరగర, మొహం ఉబ్బడం, నాలుక, నోరు వాచినట్టు అవ్వడం లాంటి సాధారణం. టమాటల్లో హిస్టమైన్ అనే పదార్థం ఉంటుంది. ఇదే అలర్జీలకు దారితీస్తుందని పోలాండ్‌లో జరిగిన ఓ పరిశోధనలో తేలింది. టమాటలు చర్మ సంబంధ అలర్జీలను కూడా కలిగిస్తుంది. పెదాలు కూడా తడారిపోయినట్టుగా అనిపిస్తుంది. కొందరికి కళ్ల చుట్టు ఎర్రటి వలయాలు ఏర్పడవచ్చు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్ వాళ్లు ప్రచురించిన నివేదిక ఆధారంగా టమాటలు తిన్నవారికి కిడ్నీ సమస్యలు వచ్చే ప్రమాదముందని తేల్చారు. టమాటల్లో అధిక మోతాదులో పొటాషియం ఉంటుంది. తీవ్రమైన కిడ్నీ సమస్యలున్నవారు టమాటలను తగ్గించి తీసుకోవడం మేలు. టమాటలను సాస్ రూపంలోనూ తీసుకోవడం తగ్గించాలని చెబుతారు. టమాట సాస్ లలో అధిక మొత్తంలో ఆక్సలేట్ అనే పదార్థం ఉంటుంది. ఇది కిడ్నీ సమస్యలను మరింత జటిలం చేయవచ్చు. 4. బొవెల్ సిండ్రోమ్‌టమాటలపైన ఉండే చర్మం, వాటి విత్తనాలంటే చిరాకుగా అనిపిస్తుంది. ఇవే చిరాకు తెప్పించే బొవెల్ సిండ్రోమ్‌కు కారణం కావచ్చు. పెద్ద పేగు, చిన్నపేగు సమస్యలకు కూడా టమాటలు కారణం కావచ్చు. 5. డయేరియాటమాటలంటే పడని వ్యక్తుల్లో డయారియా సమస్యలు ఏర్పడవచ్చు. లాంగ్‌వుడ్ విశ్వవిద్యాలయం వారు ప్రచురించిన నివేదికలో టమాటలు జిగుటుగా, ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయని తేల్చారు. డయేరియాతో బాధపడేవారు వీటిని తినకపోవడమే మంచిదని అంటారు. ఇక యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటావారు టమాటల్లో సాల్మొనెల్లా అనే సూక్ష్మక్రిములు పెరిగేందుకు అవకాశం ఎక్కువని ఇదే డయేరియాకు దారితీయవచ్చని తేల్చారు. 6. అధిక సోడియంతక్కువ మోతాదులో ఉన్న టమాట సాస్‌లను ఎంచుకోమని నిపుణులు సూచిస్తారు. సాధారణంగా టమాట సాస్‌లలో ఎక్కువ మొత్తంలో సోడియం కలుపుతారు. ఒక కప్పు టమాట సాస్‌లో 700 నుంచి 1260 మి.గ్రా. సోడియం ఉంటుంది. ఇక క్యాన్డ్ టమాటల్లో 220 మి.గ్రా. సోడియం ఉంటుంది. 7. లైకోపీనో డెర్మియాఅన్ని రకాల టమాటల్లో లైకోపీన్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. అధిక మొత్తంలో లైకోపీన్ తీసుకుంటే లైకోపీనో డెర్మియా సమస్య ఏర్పడవచ్చు. దీని వల్ల చర్మం డీప్ ఆరెంజ్ రంగులోకి మారుతుంది. ఇది పెద్ద ఆరోగ్య సమస్య కాదుగానీ చూసేందుకు మాత్రం బాగుండదు. అయితే ఈ సమస్య నుంచి సులువుగానే కోలుకోవచ్చు. టమాటలను తినడం తగ్గించాలంతే. 8. మూత్ర సమస్యలుఆమ్లాలు అధికంగా ఉండే టమాటలు తినడం వల్ల మూత్రనాళాల్లో చిరాకు కలిగి మూత్ర సమస్యలు ఏర్పడవచ్చు. కొన్ని సార్లు సిస్టైటిస్ అనే సమస్య ఏర్పడవచ్చు. ఇది మూత్రనాళంలో మంట పుట్టిస్తుంది. 9. ఒళ్లు నొప్పులుశరీరంలోని రోగనిరోధక వ్యవస్థ టమాటల్లోని ప్రోటీన్లతో రియాక్టయితే హిస్టమైన్ అనే కంపౌండ్ విడుదలవుతుంది. ఇది బాడీలో స్వెల్లింగ్, జాయింట్ పెయిన్స్ తీసుకురాగలదు. టమాటల్లో సోలనైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది క్యాల్షియంను పెంచి అవయవాల్లో ఇన్‌ఫ్లమేషన్ కలిగిస్తుంది. టమాటలను తింటే యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరుగుతాయి. కొందరిలో ఆర్థరైటిస్ సమస్యలను కూడా తెచ్చిపెట్టగలదు. టమాటలంటే పడనివారు అవి తీసుకుంటే శ్వాస సమస్యలను ఎదుర్కొనవచ్చు. అమెరికాలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ వారు టమాటలను తిన్న కొందరికి అలర్జీలు, శ్వాస సమస్యలు వచ్చినట్టు గుర్తించారు. 11. మైగ్రేన్‌టమాటలు మైగ్రేన్ తలనొప్పిని తీసుకురాగవు అని తేల్చారు. నిపుణుల ప్రకారం డైట్ లో కొన్ని మార్పులు చేసుకుంటే చాలు 40శాతం మేర మైగ్రేన్ నుంచి తప్పించుకోవచ్చంటారు. ఇరాన్‌లో జరిగిన పరిశోధన ప్రకారం టమాటలు మైగ్రేన్ తలనొప్పి మరింత పెంచే అవకాశం ఉందని తేల్చారు. 12. తీవ్రమైన ఉదర సమస్యలుటమాటల్లో అధిక మొత్తంలో ఆమ్లాలు ఉన్న కారణంగా అవి తింటే కడుపు అప్‌సెట్ అవొచ్చు. వేడి కలగవచ్చు. దీని వల్ల తీవ్రమైన ఉదర సమస్యలు ఏర్పడవచ్చు. పైన పేర్కొన్న వివిధ అంశాల ద్వారా టమాటలను అధిక మోతాదులో తీసుకోకుండా జాగ్రత్త పడాలి. అంతేకాదు టమాటలంటే అలర్జీ ఉన్నవారు మిగతావారి కంటే మరింత అప్రమత్తంగా ఉండాలి. గర్భవతులు, పాలిచ్చే తల్లులు జాగ్రత్త...మూమూలుగా అయితే టమాటలు గర్భవతులకు, పాలిచ్చే తల్లులకు మంచిదే. అయితే ఎక్కువ మోతాదులో తింటే కష్టమే అంటారు డాక్టర్లు. లైకోపీన్‌ను సప్లిమెంట్ల రూపంలో తీసుకోకపోవడమే మంచిది. ఇక టమాట సాస్‌ను వీలైనంత మేరకు దూరంగా పెట్టడమే మంచిది. ముఖ్యంగా పాలిచ్చే తల్లులు సాస్ అధికంగా సేవిస్తే బిడ్డలకు అసౌకర్యంగా ఉంటుంది.

## భోజనం చేసాక సోంపు ఎందుకు తినాలంటే..



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): భోజనం చేసాక ఒక టీస్పూన్ మోతాదులో సోంపును తింటే ఎన్నో లాభాలు కలుగుతాయి. సోంపు తినడం వల్ల జీర్ణ సమస్యలు పోయి గ్యాస్, అసిడిటీ, అజీర్ణం ఉండవు. సోంపుతో అధిక బరువు సమస్య తొలగిపోతుంది. నోటిలో ఉండే బాక్టీరియా, ఇతర క్రిములు నశించి నోరు తాజాగా మారుతుంది. సోంపులో ఉండే ఐరన్, కాల్షియం, పొటాషియం, సెలీనియం, మెగ్నిషయంలు యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటాయి. సోంపు గింజలు బీపీని నియంత్రిస్తాయి. గుండె సంబంధిత సమస్యలు రాకుండా చూస్తాయి.

## షుగర్ ఉన్నవారు మామిడి పండ్లు తినవచ్చు

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): వేసవి సీజన్‌లో మామిడి పండు తినడం చాలా మంచిది. వాటి ద్వారా ఎన్నో పోషకాలు అంది శరీరానికి శక్తి లభిస్తుంది. అయితే డయాబెటిస్ ఉన్న వారు మామిడి పండ్లను తినవచ్చా, తినరాదా? మధుమేహం ఉన్నవారు మామిడి పండ్లను తినవచ్చు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి భోజనం చేసిన వెంటనే కాకుండా ఆయా విరామాల నడుమ మామిడి పండ్లను తినవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి.

మధుమేహం ఉన్న వారు నిర్భయంగా మామిడి పండ్లను తినవచ్చు.

## రోజూ బ్రేక్ ఫాస్ట్ తీసుకుంటే రెండు లాభాలేమిటో తెలుసా?

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తీసుకునే వారు స్లిమ్‌గా ఉండటంతో పాటు మున్ముందు బరువు పెరగకుండా ఉంటారని తాజా అధ్యయనం వెల్లడించింది. కేలరీలను తగ్గించుకునేందుకు, నాజూకుగా ఉండేందుకు పలువురు అల్పాహారం తీసుకోవడాన్ని విస్మరిస్తుంటారని, ఇది సరైంది కాదని మయో క్లినిక్ నిర్వహించిన అధ్యయనం పేర్కొంది. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ తీసుకునే 350 మందిని పరిశీలించగా వారి నడుము భాగం సాధారణంగా ఉన్నట్టు గుర్తించామని, పదేళ్ల తర్వాత బ్రేక్‌ఫాస్ట్ తీసుకోనివారు ఎనిమిది పౌండ్లు పెరిగారని తెలిపింది.



## చింతకాయ చికెన్ తయారీ...



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): కావలసినవి: చికెన్– అరకిలో, టొమాటో– ఒకటి,ఉల్లిపాయ– ఒకటి, పచ్చిమిర్చి –ఎనిమిది, పచ్చిచింతకాయ గుజ్జు– ఐదు టేబుల్‌స్పూన్లు, అల్లంవెల్లుల్లి పేస్టు– రెండు టేబుల్‌స్పూన్లు, పసుపు, లవంగాల పొడి– ఒక్కొక్కటి పావు టీస్పూను చొప్పున, కారం– అరటేబుల్‌స్పూను, ఉప్పు–తగినంత, నూనె–తగినంత, కొత్తిమీర– సరిపడా.తయారీవిధానం: పాన్‌లో నూనె వేడిచేయాలి. అందులో పచ్చిమిర్చి, ఉల్లిపాయముక్కలు వేసి బంగారు రంగు వచ్చేవరకూ వేగించాలి. తర్వాత అందులో అల్లంవెల్లుల్లి పేస్టు వేసి పచ్చివాసన పోయే వరకూ వేగించాలి. సన్నగా తరిగిన టొమాటో ముక్కలు, పచ్చిచింతకాయ గుజ్జు ఈ మిశ్రమంలో వేసి ఒక కప్పు నీళ్లు కూడా పోయాలి. తర్వాత చికెన్ ముక్కలు వేసి బాగా కలిపి, కూరలోని నీళ్లు ఆవిరయ్యేంతవరకూ సన్నని మంటపై ఉడికించాలి. కూర రంగు మారేవరకు స్టవ్ మీద ఉంచాలి. తర్వాత సన్నగా తరిగిన కొత్తిమీరను చల్లాలి. వేడి వేడి అన్నంతో ఈ కూరను తింటే ఎంతో బాగుంటుంది.

## కలబంద వేర్లను పొడి చేసుకుని తీసుకుంటే శృంగారంలో తేలిపోవొచ్చు



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): కలబంద ద్వారా లైంగిక సామర్థ్యాన్ని పెంచుకోవొచ్చు. మగవారు ఎక్కువ సేపు సెక్స్ లో పాల్గొనేందుకు ఇది చాలా ఉపయోగపడుతుంది. చాలామంది కొన్ని క్షణాల్లోనే సెక్స్ లో ఔటైపోతుంటారు. చాలామంది కొన్ని క్షణాల్లోనే సెక్స్ లో ఔటైపోతుంటారు. అలాంటి వారికి కలబంద జ్యూస్ బాగా ఉపయోగపడుతుంది. ఇక కలబంద గతంలో అస్సలు ఎవరూ పట్టించుకునే వారు. కొందరు దాన్ని ఒక పిచ్చి మొక్కలాగా చూసేవారు. మరికొందరు దాన్ని విషతుల్యమైన మొక్కగా భావించేవారు. రానురాను దాని వల్ల వచ్చే ప్రయోజనాలు తెలుసుకున్న జనాలు కలబందను ఉపయోగించడం ప్రారంభించారు.. అయితే అందరూ తాగుతున్నారని మనం కూడా ఆ జ్యూస్ తాగుతుంటాం. కానీ దాని ద్వారా ఎలాంటి లాభాలు వస్తాయనే విషయం ఎవ్వరికీ తెలియదు. కలబందలో అనేక ఔషధగుణాలున్నాయి. కలబందలో 99.3 శాతం నీరుతో పాటు ఏ, బీ, విటమిన్లు, ఎంజైములు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతుందికలబందలోని ఎంజైమ్స్ ఒళ్లు నొప్పులను తగ్గించడానికి బాగా ఉపయోగపడతాయి. కలబందను జ్యూస్ జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. గుండె, హెపటైటీస్, కిడ్నీ సమస్యలను నివారిస్తుంది. లైంగిక పటుత్వాన్ని, రోగ నిరోధక శక్తిని పెంచి మధుమేహాన్ని నివారిస్తుంది. కలబంద జ్యూస్ ద్వారా కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది. ఇలా ఎన్నో రకాల ఔషధ గుణాలున్న కలబంద గురించి మరింత తెలుసుకుందాం. మలినాలను తొలగించుకోవచ్చుకలబంద రసాన్ని తాగడం వల్ల శరీరంలోని మలినాలను కూడా తొలగించుకోవచ్చు. శరీరంలో ఉండే విష పదార్థాలు మొత్తం అలోవెరా జ్యూస్ తాగితే బయటికి వెళ్లిపోతాయి. అలాగే అలోవెరా జెల్‌ను రోజూ తీసుకుంటే బరువు తగ్గుతారు. యంగ్ గా కనిపిస్తారువయస్సు పెరిగినా కూడా నిత్య యవ్వనంగా కనిపించాలంటే అలోవెరా జ్యూస్ ను తాగాలి. దీనివల్ల ఎప్పుడూ యంగ్ గానే కనిపిస్తారు. అలోవెరాను తీసుకోవడం ద్వారా చర్మం మృదువుగా, కాంతివంతంగా తయారవుతుంది. జీర్ణాశయ సమస్యలు కలిగి ఉన్న వారు కలబంద రసం తీసుకోవటం వలన ప్రోటీన్ గ్రహించే ప్రక్రియ అధికమై పేగు కదలికలు మెరుగుపడతాయి. జీర్ణ వ్యవస్థలో ఉన్న వివిధ రకాల బ్యాక్టీరియా, హానికర కారకాలను కలబంద బయటకి పంపి వేస్తుంది. జీర్ణ సమస్యలను తగ్గించటమే కాకుండా గుండెమంటలను కూడా తగ్గించేస్తుంది. ఫ్రీ–రాడికల్స్ ను తరిమికొట్టవచ్చుకలబంద రసంలో యాంటీ–ఆక్సిడెంట్ లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో చేరే హానికర కారకాలకు వ్యతిరేకంగా పని చేస్తాయి. ఫ్రీ–రాడికల్స్ అస్థిరమైనవి కావున జీవక్రియలో దుష్ప్రభావాలను చూపటం, వయసు మీరిన వారిలా కనపడేలా చేయడం చేస్తాయి. క్రమంగా కలబంద రసం తాగితే ఫ్రీ–రాడికల్స్ ను తరిమికొట్టి శరీర రోగనిరోధక వ్యవస్థను పెంచుకోవొచ్చు. ఎర్ర రక్త కణాల సామర్థ్యం అధికంకలబంద రసంలో రక్త పీడనాన్ని నియంత్రించే కారకాలు ఉండటం వలన, రక్త ప్రసరణ, ఆక్సిజన్ సరఫరా చేసే సామర్థ్యం పెరుగుతుంది. శరీరంలో కొవ్వు పదార్థాల స్థాయిలను కూడా తగ్గించుకోవొచ్చు. అలాగే ఎర్ర రక్త కణాల విస్తరణ సామర్థ్యం కూడా అధికం అవుతుంది. నోటి సమస్యలను కూడా తగ్గిస్తుందికలబంద రసం చిగుళ్లు, నోటిలో కలిగే సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఈ రసంలో యాంటీ–మైక్రోబియల్, యాంటీ–బ్యాక్టీరియల్ గుణాలుంటాయి.

అలాగే విటమిన్స్, మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి. నోటి అల్సర్, చిగుళ్లు నుంచి రక్తస్రావం జరిగినపుడు శుభ్రమైన కలబంద రసం వాడితే చాలు. పోషకాలను పొందవచ్చుమన శరీరంలో ప్రోటీన్ల నిర్మాణానికి 20 రకాల అమైనో ఆసిడ్స్ అవసరం. అయితే శరీరానికి కావాల్సని 8 రకాల అమెనో ఆసిడ్స్ మన శరీరంలో ఉత్పత్తి కావు. ఇలాంటి అమైనో ఆసిడ్స్ కలబంద రసం నుంచి మనం పొందవచ్చు. అలాగే శరీరానికి కావాల్సిన అన్ని రకాల పోషకాలను కలబంద రసం నుంచి మనం పొందవచ్చు.

## ప్రెగ్నన్సీలో స్కిన్ డార్కెనింగ్ సమస్య సాధారణమేనా?

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ప్రెగ్నన్సీ అనేది కచ్చితంగా కేక్ వాక్ మాత్రం కానే కాదు. ఇది ఒక రోలర్ కోస్టార్ రైడ్ వంటిది. ఈ సమయంలో ఎమోషనల్ అప్స్ అండ్ డౌన్స్ ఎన్నో ఎదురవుతాయి. ప్రెగ్నన్సీ వలన హార్మోన్ల మార్పులు ఏర్పడతాయి. ఇవి మీ శరీరంలో అనేక మార్పులను తీసుకువస్తాయి. కొన్ని మార్పులు మీకు తెలిసినవై ఉంటే మరి కొన్ని మీకు కనీసం ఊహకు అందనివి. కొన్ని ప్రెగ్నన్సీ లక్షణాలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టకపోవచ్చు. అయితే, కొన్ని లక్షణాలు బయటికి కనిపిస్తాయి కాబట్టి మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేయవచ్చు. పొట్ట పెరగడం వంటి లక్షణాలు యిట్టే అందరికీ తెలుస్తాయి. కొందరిలో స్కిన్ డార్కెనింగ్ సమస్య కూడా ఎదురవుతుంది. బ్లాచెస్, ప్యాచెస్ అలాగే లైన్స్ ఏర్పడటం వంటివి ప్రెగ్నన్సీ వలన చర్మంపై కనబడే కొన్ని లక్షణాలు.? ముఖంపై కనిపించే డార్క్ ప్యాచెస్ ని 'క్లొస్మా' అనంటారు. వీటిని కొన్ని సార్లు 'మాస్క్ ఆఫ్ ప్రెగ్నెన్సీ' అని పిలుస్తారు. ఇవి డెలివరీ అయిన రెండు మూడు నెలల తరువాత వాటంతటవే తగ్గిపోతాయి.? నిపుల్స్ ఇంతకు ముందు కంటే డార్క్ గా మారతాయి. అలాగే, సెన్సిటివ్ గా కూడా మారతాయి. నిజానికి, నిపుల్స్ సెన్సిటివిటీ అనేది ప్రెగ్నెన్సీని గుర్తించేందుకు ముఖ్య లక్షణంగా వ్యవహరిస్తుంది. హోమ్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కంటే ముందే ఈ లక్షణాన్ని గుర్తించడం ద్వారా ప్రెగ్నెన్సీ ని గుర్తించవచ్చు.? వెజినల్ ప్రాంతం చుట్టూ డార్క్ ప్యాచెస్ అనేవి కనిపించడం సహజం. అప్పర్ లెగ్స్ తో పాటు అండర్ ఆర్మ్స్ కూడా రంగు కోల్పోతాయి.? అరచేతులు, అరికాళ్ళు రెడ్డిష్ గా మారతాయి.? ఫ్రెకిల్స్ తో పాటు పుట్టుమచ్చలు, ప్రత్యేకించి ముఖంపై నుండేవి ఇంతకు ముందు సరిగ్గా కనపడనివి ఇప్పుడు మరింత డార్క్ గా మారి స్పష్టంగా కనిపిస్తాయి? మీ బెల్లీని బాగా గమనిస్తే ప్రెగ్నెన్సీ నెలలు నిండే కొద్దీ బెల్లీకి మధ్యలో ఒక నల్లటి లైన్ ని గమనించవచ్చు. దానిని 'లీనియా నిగ్రా' అనంటారు. ఇది డెలివరీ తరువాత మూడు లేదా నాలుగు నెలలకు ఫేడ్ అయిపోతుంది.? డార్కర్ స్కిన్ టోన్ కలిగిన వారు ఫెయిర్ స్కిన్ కలిగిన వారి కంటే చర్మంలో కలిగిన మార్పులను సులభంగా గుర్తించగలుగుతారు. ఈ కింద చెప్పిన కొన్ని చిట్కాలను పాటిస్తే ప్రెగ్నన్సీ సమయంలో తలెత్తే పిగ్మెంటేషన్ సమస్యలను సులభంగా డీల్ చేయవచ్చు.? ఎండలో బయటికి వెళ్ళేటప్పుడు టోపీని ధరించండి. అలాగే, ఎక్కువ ఎస్ పీ ఎఫ్ కంటెంట్ కలిగిన నాణ్యత కలిగిన సన్ స్క్రీన్ ను అప్లై చేసుకోవడం మరచిపోకండి.? ఫుల్ స్లీవ్స్ కల్గిన దుస్తులను ధరించండి. ఎండనుంచి చర్మాన్ని రక్షించుకుంటే స్కిన్ డిస్కలరేషన్ సమస్య చాలామటుకు తగ్గుతుంది.? సూర్యుని హానికర కిరణాలూ శరీరంపై పడకుండా జాగ్రత్తపడండి.

ముఖ్యంగా మధ్యాహ్నం మరింత జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ, ఎండలో బయటికి వెళ్లాల్సి వస్తే మీ స్కిన్ ను వస్త్రంతో పూర్తిగా కవర్ అయ్యేలా కప్పుకోవడం మంచిది.? ప్రెగ్నన్సీ సమయంలో మీరు క్లొస్మా బారిన పడ్డారని మీ వైద్యులు నిర్ధారించినప్పుడు మీరు కచ్చితంగా సన్ స్క్రీన్ ను రోజూ ఉపయోగించవలసి రావచ్చు. ఎండలో బయటికి వెళ్లినా లేదా వెళ్లకపోయినా మీరు సన్ స్క్రీన్ ను రోజూ ఉపయోగించాలి. కిటికీలు అలాగే తలుపుల ద్వారా సన్ రేస్ ఇంట్లోకి చొరబడే అవకాశం ఉంది కాబట్టి మీ చర్మాన్ని రక్షించుకోవాలి.? కొంతమంది మహిళలు ఈ సమస్యను ఎదుర్కోవడానికి హెర్బల్ సొల్యూషన్స్ ను వాడమని టో ఇస్తారు. అందులో భాగంగా కొన్ని ఆయిల్స్ ను ఉపయోగించవచ్చు. అలాగే, వీటిని ప్రెగ్నెన్సీ పన్నెండవ వారం లోకి ప్రవేశించడాని కంటే ముందు ఆపేయడం మంచిది. ఈ ఆయిల్స్ ను లేదా క్రీమ్స్ ను వాడే ముందు వైద్యుల సూచనలు పొందటం మంచిది. తద్వారా, గర్భంలోని శిశువుకు ఏ విధమైన హానీ కలగకుండా కాపాడుకోవచ్చు.? కొంతమంది వైద్యులు ఫోలిక్

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.